బహిర్గతం కాని రంగులు
రూ॥140/-
పేజీలు:140



నవచేతన పబ్లిషింగ్ హౌస్
నవచేతన పబ్లిషింగ్ హౌస్
గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ (నాగోల్), హైదరాబాద్-68. ఫోన్: 040-29884453/54
E-mail: navachethanaph@gmail.com
నవచేతన బుక్ హౌస్
బ్యాంక్ స్ట్రీట్(అబిడ్స్),హిమాయత్‌నగర్, కొండాపూర్, బండ్లగూడ(నాగోల్)- హైదరాబాద్ హన్మకొండ.



www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★

సంపుటి 07, సంచిక: 230 | ఆదివారం | 21-07-2024 | మహబూబ్‌నగర్ Published from: Mahabubnagar, Hyderabad, Khammam, Karimnagar | పేజీలు: 8+8 | వెల రూ. 5.00


### నేడు హస్తినకు సిఎం రేవంత్

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి రెండు రోజుల ఢిల్లీ పర్యటనకు ఆదివారం వెళుతున్నారు. ఆది, సోమవారాల్లో ఆయన హస్తినలో ఉండనున్నారు. ఆదివారం మధ్యాహ్నం హైదరాబాద్ నుంచి రేవంత్ రెడ్డి ఢిల్లీ చేరుకుంటారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, అధ్యక్షులు మల్లిఖార్జున్ ఖర్గేలను సిఎం రేవంత్‌రెడ్డి కలవనున్నారు. ముఖ్యంగా మంత్రివర్గ విస్తరణతో పాటు కొత్త పిసిసి అధ్యక్షుడి ఎంపిక, మిగిలిన పదవులు ఎవరెవరికివ్వాలి, పదవులు దక్కని సీనియర్లను ఎలా గౌరవించాలనే విషయంపై కూడా పార్టీ అధిష్టానంతో సిఎం రేవంత్ చర్చించనున్నారు.

## 23న కేంద్ర బడ్జెట్



**న్యూఢిల్లీ :** సోమవారం నుంచి ప్రారంభం కానున్న పార్లమెంటు వర్షాకాల సమావేశాలు వాడివేడిగా సాగనున్నాయి. కొత్త లోక్‌సభ తొలి సమావేశంలోనే అటు అధికార ఎన్‌డిఎ, ఇటు ప్రతిపక్ష ఇండియా కూటమిల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో వర్షాకాల సమావేశాలలో నీట్ పేపర్ లీకేజీ, రైల్వే భద్రతపై నిలదీసేందుకు ఇండియా కూటమి సమాయత్తమవుతోంది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ జూలై 23న పూర్తిస్థాయి కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ఈసారి వర్షాకాల సమావేశాలు జూలై 22 నుండి ఆగస్టు 12వ తేదీ వరకు 19 సార్లు భేటీ కానుంది. ఈ సమావేశాలలో 90 ఏళ్ళ క్రితం నాటి ఎయిర్‌క్రాఫ్ట్ అక్ట్ స్థానంలో కొత్త చట్టం తీసుకువచ్చే బిల్లుతో పాటు ఆరు బిల్లులను ప్రవేశపెట్టనున్నారు. అలాగే జమ్మూకశ్మీర్ బడ్జెట్‌కు కూడా పార్లమెంటు ఆమోదం **తరువాయి 8లో**

## 25న రాష్ట్ర పద్దు



ప్రజాపక్షం / హైదరాబాద్

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2024–25) బడ్జెట్‌ను తెలంగాణ ప్రభుత్వం ఈనెల 25న శాసనసభలో ప్రవేశపెట్టనుంది. వాస్తవిక అంచనాలతో బడ్జెట్ రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఆర్థిక శాఖకు సూచించింది. 25న ఉదయం 9గంటలకు అసెంబ్లీ కమిటీ హాలులో రాష్ట్ర మంత్రివర్గం సమావేశమై ప్రతిపాదనలపై చర్చించి బడ్జెట్‌కు ఆమోదం తెలపనుంది. ఆదాయ, వ్యయాలపై భారీ అంచనాలతో కాకుండా... ఎంతమేరకు ఆదాయం వస్తుందనేది పక్కాగా లెక్కలు వేసి అంతమేరకే కేటాయింపులతో రూపొందించాలని ప్రభుత్వం నిర్దేశించింది. రాష్ట్రం ఏర్పడిన తర్వాత పదేళ్లలో ఒక్కసారి కూడా బడ్జెట్ అంచనాల ప్రకారం వంద శాతం వ్యయం చేయలేదని, **తరువాయి 2లో**




‘రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం‘తో సివిల్స్ ఆశావహులకు చేయూత

సింగరేణి సహకారంతో వినూత్న పథకాన్ని ప్రారంభించిన

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క

సివిల్స్ మెయిన్స్ రాసే అర్హులందరికీ లక్ష రూపాయల చొప్పున ప్రోత్సాహకం ఈ ఏడాది నుండే అమలు

## జాతీయస్థాయి పోటీ పరీక్షల్లో
# సత్తా చాటాలి

“ఎక్కువ మంది విజయం సాధించాలన్న ఉద్దేశంతో సింగరేణి సంస్థ సహకారంతో ‘రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం’ పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించాం. ప్రిలిమినరీ పరీక్షలో విజయం సాధించిన వారు మెయిన్స్ కోచింగ్ కోసం అవసరమైన స్టడీ మెటీరియల్ కోసం, హాస్టల్ ఖర్చులు, మెరుగైన శిక్షణ కోసం ఉపయోగపడేలా లక్ష రూపాయల ఆర్థిక సాయాన్ని అందిస్తున్నాం. ఈ పథకం ద్వారా రానున్న రోజుల్లో తెలంగాణ నుంచి సివిల్స్ లో ఎక్కువ మందికి ప్రాతినిధ్యం దక్కుతుందని ఆశిస్తున్నాం.”

– సిఎం రేవంత్‌రెడ్డి

ప్రజాపక్షం / హైదరాబాద్

తెలంగాణ యువతలో ప్రతిభకు కొదవ లేదని, సివిల్స్‌లో తెలంగాణ జెండా ఎగరేయాలని, జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లోనూ తెలంగాణ సత్తాను చాటాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. సింగరేణి సామాజిక బాధ్యత కార్యక్రమంలో భాగంగా సివిల్స్ ప్రిలిమినరీ పరీక్షలో ఉత్తీర్ణులైన ఎస్‌సి, ఎస్‌టి, బిసి, ఈడబ్ల్యుఎస్ అభ్యర్థుల్లో అర్హులకు లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించే ‘రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం’ పథకాన్ని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క శనివారం ప్రగతిభవన్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హాజరైన తెలంగాణకు చెందిన 2023 సివిల్స్ విజేతలు, 2024లో మెయిన్స్ రాసే అభ్యర్థులను ఉద్దేశించి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ సివిల్స్ లోనూ ఎక్కువ మంది విజయం సాధించాలన్న ఉద్దేశంతో సింగరేణి సంస్థ సహకారంతో రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం **తరువాయి 2లో**



## కాళేశ్వరంపై కెసిఆర్, కెటిఆర్‌ల
# ఉచిత సలహాలు అక్కర్లేదు

ప్రచారం కోసమే బ్యారేజీని వారు వాడుకున్నారు

ఢిల్లీలో మీడియా సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

ప్రజాపక్షం / హైదరాబాద్

ఎన్నికల ప్రచారం కోసమే కాళేశ్వరాన్ని బిఆర్‌ఎస్ అధినేత కెసిఆర్, కెటిఆర్‌లు వాడుకున్నారని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. కాళేశ్వరంపై కెసిఆర్, కెటిఆర్‌ల ఉచిత సలహాలు తమకు అక్కర్లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం ఢిల్లీలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సలహాదారు ఆదిత్య నాథ్ దాస్, రాహుల్ బొజ్జా, ప్రశాంత్ పాటిల్, ఈఎన్‌సి నాగేందర్ రావు, కాళేశ్వరం సిఈ సుధాకర్ రెడ్డి, నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ చైర్మన్ అనిల్ జైన్, ఇతర ఎన్‌డిఎస్‌ఎ నిపుణులతో సమావేశమయ్యారు. ఎన్‌డిఎస్‌ఎ కార్యాలయంలో కమిటీ సభ్యులు మేడిగడ్డ, అన్నారం సుందిళ్ల బ్యారేజీలకు ఎన్‌డిఎస్‌ఎ సూచించిన చర్యల పురోగతిపై చర్చించారు. ఈ సమావేశం అనంతరం తెలంగాణ భవన్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విలేకరుల సమావేశం మాట్లాడుతూ కాళేశ్వరంతో కొత్త ఆయకట్టు లక్ష ఎకరాలు కూడా రాలేదని.. కానీ మొత్తం తెలంగాణకు నీళ్లు అందించమంటూ కెసిఆర్, కెటిఆర్ తప్పుడు ప్రచారం చేశారని మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కెటిఆర్ చేసిన వ్యాఖ్యలపై కెటిఆర్‌కి మంత్రి ఉత్తమ్ కౌంటర్ ఇచ్చారు. ఏ టెస్టులు చేయకుండానే బ్యారేజీలు **తరువాయి 2లో**



## ఆరు రోజులు... 73 టిఎంసిలు
# సముద్రం పాలు

మేడిగడ్డకు భారీగా వరద ప్రవాహం

ప్రజాపక్షం/హైదరాబాద్

కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజీకి వరద ప్రవాహం భారీగా వచ్చి చేరుతోంది. తెలంగాణతో పాటు మహారాష్ట్రలో విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఎగువ ప్రాంతం నుంచి భారీగా వరద వస్తోంది. మేడిగడ్డ బ్యారేజీలో ఏడో బ్లాక్ లోని పియర్లు గత ఏడాది అక్టోబర్‌లో కుంగిపోయిన విషయం తెలిసిందే. దీంతో ఈ ప్రాజెక్టుకు ముప్పు ఉందని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్‌డిఎస్‌ఎ ) హెచ్చరించింది. మేడిగడ్డ బ్యారేజీ వద్ద నీటిని నిల్వ చేయ వద్దని ఎన్‌డిఎస్‌ఎ రాష్ట్ర ప్రభుత్వాన్ని అప్రమత్తం చేసింది. ఈ క్రమంలో బ్యారేజీలో నీటి నిల్వ చేయవద్దని ఎన్‌డిఎస్‌ఎ చేసిన సూచనల మేరకు మేడిగడ్డ బ్యారేజీలో 85 గేట్లు ఎత్తి ఉంచారు. దీంతో వచ్చిన వరద నీరు వచ్చినట్టుగా మేడిగడ్డకు దిగువకు తరలిపోతోంది. ప్రస్తుతానికి ఇక్కడ ఒక్క బొట్టు నీటిని కూడా నిల్వ చేసే పరిస్థితులు లేకపోవడం పరిస్థితి తీవ్రతను తెలయజేస్తోంది. మేడిగడ్డ బ్యారేజీ దెబ్బతిని ఇప్పటికే దాదాపు తొమ్మిది నెలలైంది. ఈ మధ్య వ్యవధిలో గోదావరిలో చెప్పుకోదగ్గ నీటి ప్రవాహం రాలేదు. గత ఐదు రోజులుగా భారీ వర్షాల కారణంగా గోదావరికి వరద పోటెత్తింది. శుక్రవారం సాయంత్రానికి మేడిగడ్డ వద్ద ప్రవాహ ఉద్ధృతి 3,10,080 క్యూసెక్కులకు చేరుకోగా, శనివారం ఉదయం 3,84,400 క్యూసెక్కులుగా నమోదైంది. కాగా శనివారం సాయంత్రానికి వరద కొంత మేరకు తగ్గుముఖం పట్టింది. మేడిగడ్డకు **తరువాయి 2లో**

## ఆగని వాన...
# పోటెత్తిన వరద



రాష్ట్ర వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు

ములుగు జిల్లాలో అత్యధికంగా 109 మి.మీ. వర్షపాతం నమోదు



ప్రజాపక్షం/హైదరాబాద్ / వరంగల్ / ఖమ్మం

రాష్ట్ర వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. గడిచిన 24గంటల్లో కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, ఖమ్మం, నల్లగొండ, మహబూబ్ నగర్, వనపర్తి, గద్వాల జోగులాంబ జిల్లాల్లో భారీ వర్షాలు కురిశాయి. తెలంగాణ డెవలప్‌మెంట్ ప్లానింగ్ సొసైటీ నివేదిక ప్రకారం, ములుగు జిల్లాలోని వెంకటాపురంలో అత్యధికంగా 109 మి.మీ. వర్షపాతం నమోదైంది. ఆ తర్వాత భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని చర్లలో 96.8 మి.మీ. వర్షపాతం నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. ఖమ్మం, మహబూబ్‌నగర్, మహబూబాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, కరీంనగర్, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో 40 నుంచి 80 మి.మీ. వర్షపాతం నమోదైంది. వరుస వర్షాలతో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. ప్రాజెక్టులు నిండు కుండలా మారాయి. శుక్రవారం రాత్రి నుంచి వర్షం కురుస్తోనే ఉంది. అయితే ఈ వారాంతంలో తెలంగాణ రికార్డు వర్షపాతాన్ని నమోదు చేసింది. భారీ వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది. పలు ప్రాంతాల్లో రోడ్లపై వరద నీరు ప్రవహిస్తుండటంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. విద్యుత్ సరఫరా కూడా నిలిచిపోయింది. దీంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**ఉమ్మడి వరంగల్ సాధారణం కంటే మించి వర్షపాతం**

గత నాలుగు రోజులుగా ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. పలు జిల్లాలలో సాధారణం కంటే మించి వర్షపాతం నమోదవుతున్నది. హన్మకొండ జిల్లాలో సరాసరి 23.5 మిల్లీమీటర్లు, వరంగల్ జిల్లాలో సరాసరి 21 మిల్లీమీటర్లు నమోదైంది. వరంగల్ జిల్లా వ్యాప్తంగా చెరువులు జలకళను సంతరించకోగా మొత్తం 816 చెరువులు, కుంటలలో ఇటీవల కురుస్తున్న వర్షాలకు అత్యధిక చెరువులలో 75 శాతం నుండి 100 శాతం వరకు నీరు నిండినట్లు నీటిపారుదల శాఖ అధికారులు తెలిపారు. ఇక ఏజెన్సీ జిల్లా అయిన ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఆ రెండు జిల్లాలలో అధికారులు **తరువాయి 2లో**

ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసిన వాతావరణ కేంద్రం

## మరో రెండు రోజులు..
# భారీ నుంచి అతి భారీ వర్షాలు

ప్రజాపక్షం/హైదరాబాద్

బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో రాష్ట్రంలో శనివారం అక్కడక్కడ భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. ఆదివారం కూడా కొన్ని జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయన్నారు. శనివారం, ఆదివారం భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్ తీరం వద్ద ఉన్న వాయువ్య, పశ్చిమ మధ్య బంగాళాఖాతం ప్రాంతంలో కేంద్రీకృతమైన వాయుగుండం శనివారం ఒడిశా తీరంలో ఉన్న చిలుకా సరస్సు వద్ద కేంద్రీకృతమై ఉందని వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. రుతుపవన ద్రోణి ఇవాళ జైసల్మర్, అజ్మీర్, మాండ్ల, రాయిపూర్‌తో పాటు ఒడిశా తీరం వద్ద కేంద్రీకృతమైన వాయుగుండం గుండా వెళుతూ, తూర్పు మధ్య బంగాళాఖాతం వరకు కొనసాగుతుందన్నారు. చిలికా సరస్సు సమీపంలో ఒడిశా తీరంలోని అల్పపీడనం కొనసాగుతుందని, పూరికి 40 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉందన్నారు. వాయువ్య దిశగా **తరువాయి 2లో**

## యుపిఎస్‌సి చైర్మన్ మనోజ్ సోనీ రాజీనామా



**న్యూఢిల్లీ :** యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యుపిఎస్‌సి) చైర్మన్ మనోజ్ సోనీ రాజీనామా చేశారు. మే 2029 వరకు ఆయన పదవీ కాలం ఉన్నప్పటికీ వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేసినట్లు పేర్కొనట్లు అధికార వర్గాలు తెలిపాయి. ట్రైనీ ఐఎఎస్ అధికారి పూజా ఖేడ్కర్ అంశం తెరపైకి వచ్చిన తర్వాత యుపిఎస్‌సి చుట్టూ ఉన్న వివాదాలు, ఆరోపణలకు ఆయన రాజీనామాతో సంబంధం లేదని వర్గాలు చెబుతున్నాయి. సోనీ 15 రోజుల క్రితమే వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేశారని, ఆయన రాజీనామా ఇంకా ఆమోదం పొందలేదన్నారు. ప్రముఖ విద్యావేత్త అయిన సోనీ (59) జూన్ 28, 2017లో యుపిఎస్‌సి కమిషన్‌లో సభ్యుడిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ క్రమంలోనే మే 16, 2023న యుపిఎస్‌సి చైర్మన్‌గా నియమితులయ్యారు. ఆయన పదవీ కాలం మే 15, 2029 లోన ముగియనుంది. సోనీ యుపిఎస్‌సి **తరువాయి 8లో**



## నగదురహిత వైద్య సేవలను
# కొనసాగిస్తాం

తెలంగాణ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల అసోసియేషన్

ప్రజాపక్షం/హైదరాబాద్

రాష్ట్ర వ్యాప్తంగా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులలో ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ ద్వారా ఆరోగ్యశ్రీ,ఇహెచ్‌ఎస్,ఆరోగ్యభద్రత కార్డులపైన నగదు రహిత సేవలను కొనసాగిస్తామని తెలంగాణ స్పెషాలిటీ ఆసుపత్రుల అసోసియేషన్ వెల్లడించింది. ఆరోగ్యశ్రీ, ఇహెచ్‌ఎస్, ఆరోగ్యభద్రత **తరువాయి 8లో**

## ఫోన్ ట్యాపింగ్ కేసులో
# రెడ్ కార్నర్ నోటీసులు...

ప్రజాపక్షం/హైదరాబాద్

రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులోకీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఈ కేసులో పరారీలో ఉన్న ప్రధాన నిందితుడు మాజీ ఎస్‌ఐబి చీఫ్ ఐపిఎస్ అధికారి ప్రభాకర్‌రావు తో పాటు ఒక ఛానల్ ఎండి శ్రావణ్‌లపై దర్యాప్తు అధికారులు రెడ్ కార్నర్ నోటీసు జారీ చేశారు. ఇప్పటికే ఈ కేసులో ఎస్‌ఐబి డిఎస్‌పి ప్రణీత్ రావు టాస్క్ ఫోర్స్ మాజీ డిసిపి రాధా కిషన్ అదనపు ఎస్‌పిలు భుజంగరావు తిరుపతన్నలను అరెస్టు చేసిన విషయం తెలిసిందే ప్రస్తుతం వీరంతా చంచల్‌గూడ జైలులో ఉన్నారు. ఎస్‌ఐబిడి ఎస్‌పి ప్రణీతరావుతో మొదలుపెట్టిన ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ ప్రభాకర్ రావు వద్దకు వచ్చి ఆగిపోయింది. ప్రభాకర్ రావుని విచారిస్తే గాని ఫోన్ టాపింగ్ వ్యవహారంలో



ప్రధాన సూత్రధారులు ఎవరు అనేది బయటపడుతుంది. అయితే ప్రభాకర్ రావు తన ఆరోగ్య కారణాల నిమిత్తం అమెరికాకు వెళ్లినట్లు చెబుతున్నాడు. ఫిబ్రవరిలో మొదలైన ఈ కేసు విచారణ నలుగురి అరెస్టుతో నిలిచిపోయింది. ప్రభాకర్ రావు గత నెల 26న ఇండియాకు వస్తున్నట్లుగా హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. కానీ తన ఆరోగ్యం ఇంకా కుదుటపడలేదని **తరువాయి 8లో**

## ప్రభుత్వ ఉన్నత పాఠశాల
# పనివేళల్లో మార్పులు

ప్రజాపక్షం/హైదరాబాద్



రాష్ట్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల పని వేళలలో ప్రభుత్వం మార్పులు చేసింది. రాష్ట్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4.15 గంటల వరకు పని చేయనున్నాయి. ఈ మేరకు విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బి.వెంకటేశం ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటి వరకు ఉన్నత పాఠశాల ఉదయం 9.30 నుంచి సాయంత్రం 4.45 గంటల వరకు పని చేస్తున్న సంగతి తెలిసిందే. పనివేళలో మార్పులు తీసుకొచ్చారు. ప్రైమరీ, అప్పర్ ప్రైమరీ స్కూల్స్ యథావిధిగా ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4.15 గంటల వరకు కొనసాగనున్నాయి. ఇక హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాల్లో కూడా యథావిధిగా ఉదయం 8.45 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పాఠశాలల నిర్వహణ కొనసాగనున్నట్లు స్పష్టం చేసింది.

సిరియా పార్లమెంటు ఎన్నికల్లో

# అధికార బాత్‌పార్టీదే మళ్ళీ గెలుపు

**డమాస్కస్ :** సిరియా పార్లమెంటుకు జరిగిన ఎన్నికల్లో అధికారపార్టీయే తిరిగి విజయం సాధించింది. సిరియాలో అంతర్యుద్ధం చెలరేగాక 2011 తర్వాత ఇప్పటి వరకూ నాలుగుసార్లు పార్లమెంటుకు ఎన్నికలు జరిగాయి. పోలింగ్‌లో 38 శాతం పైగా ప్రజలు మాత్రమే ఓట్లు వేశారు. దేశంలో కోటీ 90 లక్షలమంది అర్హులైన ఓటర్లుఉండగాకేవలం 70లక్షలమంది ఓటర్లు మాత్రమే ఈ ఎన్నికల్లో ఓటుహక్కు ఉపయోగించుకున్నారు. అంతర్యుద్ధం వల్ల లక్షలాదిమంది సిరియన్లు విదేశాల్లోనే నివసిస్తున్నారు. వారంతా ఓట్లు వేయలేదు. ప్రస్తుతం ప్రవాసంలో ఉన్న ప్రతిపక్ష నాయకులు ఈ ఎన్నికలు అక్రమమనీ, చట్టవిరుద్ధమనీ నిశితంగా విమర్శించారు. బాత్‌పార్టీ నాయకుడు బషర్ అల్ అసద్ (65) 1963 నుండి సిరియాలో అధికారంలో కొనసాగుతున్నారు. పార్లమెంటులో మొత్తం 250 స్థానాలకుగాను బాత్‌పార్టీ, ఆయన కూటమిలోని లెఫ్ట్‌వింగ్ మిత్రపక్షాలు కలిసి 185 స్థానాలు గెలుచుకున్నాయి. ఒక్క బాత్‌పార్టీయే 169 స్థానాలు గెలుచుకుంది. మిగిలిన స్థానాలనుఎక్కువగా ఇండిపెండెంట్ అభ్యర్థులే గెలుచుకున్నారు. వారుకూడా బాత్‌పార్టీకి అనుకూలురే. సిరియా సుప్రీం జ్యుడీషియల్ ఎలక్షన్ కమిటీ అధిపతి జిహద్ మురద్ పత్రికాగోష్టిలో ఎన్నికల ఫలితాలు వివరించారు. 2020లో జరిగిన ఎన్నికల్లో కేవలం 33 శాతం మంది మాత్రమే ఓటు హక్కు ఉపయోగించుకున్నారు. కానీ ఈసారి 38.16 శాతం మంది ఓటు వేశారు. 2011లో ప్రభుత్వ వ్యతిరేక నిరసనలతో సిరియాలో అంతర్యుద్ధం, అణచివేత జరిగాయి. ఈ అంతర్యుద్ధంలో ఐదు లక్షలమంది మరణించగా అనేక లక్షలమంది ప్రజలు నిరాశ్రయులయ్యారు. ఐక్యరాజ్యసమితి అధ్వర్యంలో అనేకసార్లు జరిగిన రాజకీయ పరిష్కార చర్యలు విఫలం కాగా, 2019 నుండి రాజ్యాంగ పునరుద్ధరణకు పలు దఫాలుగా జరుగుతున్న సంభాషణలు కూడా స్తంభించిపోయాయి.



# బంగ్లాదేశ్ అంతటా కర్ఫ్యూ

## షేహ హసీనా ప్రభుత్వానికి గడ్డుకాలం



**ఢాకా :** రిజర్వేషన్లకు వ్యతిరేకంగా వారం రోజులుగా అల్లర్లతో, హిం సాకాండతో అట్టుడికిపోయిన బం గ్లాదేశ్‌లో శనివారం ప్రభుత్వం కర్ఫ్యూ విధించింది. రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారాయి. భద్రతాబలగాలు పహారా కాస్తున్నాయి. ప్రధాన మంత్రి షేక్ హసీనా ప్రభుత్వానికి రిజర్వేషన్ల ఉద్యమం సవాలుగా మారింది. ప్రభుత్వ మనుగడకు సమస్యగా మారింది. గతంలో ఎన్నడూలేని విధంగా అధికారపార్టీ గడ్డుకాలాన్ని ఎదుర్కొంటున్నది. ఏ విధంగానైనా సరే తక్షణంఅల్లర్లనుఅణచివేయాలని భద్రతాబలగాలకు ఆదేశాలు జారీ అయ్యాయి. గడచిన వారం రోజులుగా జరిగిన నిరసనలు, పోలీసువిద్యార్థులమధ్య ఘర్షణల్లో 105మంది మరణించారు. హింసకు పా ల్పడుతున్న విద్యార్థులను అడ్డుకునేందుకు, తరిమికొట్టేందుకు దేశవ్యాప్తంగా కర్ఫ్యూ విధించారు. గురువారం నుండీ దేశంలో ఇంటర్నెట్ సదుపాయాన్ని, టెక్ట్స్‌మెసేజ్ సర్వీసులను రద్దుచేయగా శనివారం మరిన్ని చర్యలు తీసుకున్నారు. ప్రజలు ఎక్కడా గుమిగూడకూడదని, నినాదాలు చేయకూడదని ఆదేశాలు జారీచేసింది. శుక్రవారం దేశంలో అనూహ్యంగా చెలరేగిన హింసలో 65మంది మరణించారు.ఢాకామెడికల్ కాలేజీ ఆసుపత్రికి శుక్రవారం సాయ ంత్రం రెండు గంటల వ్యవధిలో 27 మృతదేహాలను తరలించారు. వీరంతా అల్లర్లలో మరణించినవారే. రిజర్వేషన్లు రద్దుచేయాలని, సమాన అవకాశాలివ్వాలని విద్యార్థులునిరసనఉద్యమం ప్రారంభించగా అదికాస్తా హింసాత్మకంగా మారింది.

# పాలస్తీనాలో భూభాగ ఆక్రమణ చట్టవిరుద్ధం

## అంతర్జాతీయ కోర్టులో ఇజ్రాయిల్‌కు ఎదురుదెబ్బ

**హేగ్ :** దశాబ్దాలుగా పాలస్తినా భూభాగాన్ని ఇజ్రాయిల్ ఆక్రమించి అక్కడే తిష్టవేసిందనీ, ఇది చట్టవిరుద్ధమనీ అంతర్జాతీయ న్యాయస్థానం స్పష్టం చేసింది. వీలైనంత త్వరగా ఆ ఆక్రమణకు అంతం పలకాలనీ, తొందరగా ఆ ప్రాంతాలను ఇజ్రాయిల్ ఖాళీ చేయాలని ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఆక్రమణ సమస్యపై కేసులో 15 మంది న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనం చెప్పిన తీర్పును అంతర్జాతీయ న్యాయస్థానం అధ్యక్షుడు నవాఫ్ సలామ్ కోర్టు హాలులో పైకి చదివి వినిపించారు. దీంతో అంతర్జాతీయ న్యాయస్థానం (ఐసిజె)లో ఇజ్రాయిల్‌కు పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. ఈ తీర్పుతో హమాస్ తక్షణం స్పదించింది. కేవలం ఉత్తర్వులే కాకుండా తక్షణం ఇజ్రాయిల్‌పై ఆచరణాత్మకమైన చర్యలు తీసుకోవాలని హామాస్ నాయకత్వం ఐసిజెను, ప్రపంచ దేశాలను కోరింది. పాలస్తినాలో ఆక్రమణ తర్వాత వేలాదిమంది స్థానిక ప్రజలు తమ ఆవాసాలు కోల్పోయారు. నిష్కారణంగా ప్రాణాలు కోల్పోతున్నారు. ఐతే ఈ తీర్పు రావడానికి ముందుగానే ఇజ్రాయిల్ ఆర్థిక మంత్రి బెజలెల్ స్మోట్రిక్ ఒక ప్రకటన చేస్తూ, ఒకవేళ అంతర్జాతీయ కోర్టు గనుక ఇజ్రాయిల్‌కు వ్యతిరేకంగా తీర్పు చెబితే వెంటనే ఆ ప్రాంతాన్ని ఇజ్రాయిల్ స్వాధీనం చేసుకుంటున్నట్లు ప్రకటించాలని ప్రధానమంత్రి నేతన్యాహూను కోరారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న భవంతులన్నింటినీ కూల్చివేస్తామని, ఈ కూల్చివేతలు కొనసాగుతాయని మరోవైపు ఇజ్రాయిల్ ప్రభుత్వం ప్రకటించింది. ఐక్యరాజ్యసమితి గణాంకాల ప్రకారం, 2009 నుండి ఇప్పటివరకూ ఇజ్రాయిల్ ఆక్రమిత ప్రాంతంలో 11,085 భవంతులను కూల్చివేసింది. ఇదిలా ఉండగా గాజాలో ఎడతెగని దాడులకు పాల్పడుతున్న ఇజ్రాయిల్ శనివారం తాజాగా జరిపిన దాడుల్లో మరో 25 మంది పాలస్తినా ప్రజలు మరణించారు. జబాలియాలో ఒక జర్నలిస్టు సహా అతడి కుటుంబం హతమైంది.

మలేసియా దేశ రాజుగా

# సంపన్నుడు ఇస్కందర్‌కు పట్టాభిషేకం

**కౌలాలంపూర్ :** మలేసియా 17వ రాజుగా ఆరు నెలలక్రితం ప్రమాణస్వీకారం చేసిన సుల్తాన్ ఇబ్రహీం ఇస్కందర్‌కు శనివారంనాడు దేశ రాజధానికౌలాలంపూర్‌లోని రాజప్రాసాదంలో ఘనంగా పట్టాభిషేకం జరిగింది. ఈ సందర్భంగా ఆయన అధికార లాంఛనాలమధ్య కటారిని అందుకున్నారు. దేశంలోని అత్యంత సంపన్న రాజకుటుంబాలలో ఒకరు ఇస్కందర్. మలేసియా రాణి రాజా జరియత్ సోఫియా సమక్షంలో ఈ పట్టాభిషేక మెత్సవం జరిగింది. అనంతరం శనివారం సాయంత్రం జరిగిన విందు కార్యక్రమంలో పలు దేశాలకు చెందిన రాజకుటుంబీకులు 700 మంది ప్రముఖులు పాల్గొన్నారు. సుల్తాన్ ఇబ్రహీం ఇస్కందర్ రియల్ ఎస్టేట్, టెలికమ్యూనికేసన్ రంగాలలో వ్యాపార దిగ్గజం. అవినీతికి, జాతి వివక్షకు వ్యతిరేకంగా ఆయన ఎక్కువగా ప్రసంగాలు చేస్తూ అందరినీ ఆకర్షిస్తారు. ప్రధానమంత్రి అన్వర్ ఇబ్రహీంతో ఆయనకు మంచి సంబంధాలున్నాయి. మలేసియాలో వంతులవారీ పద్ధతిలో ఇస్కందర్ ఐదు సంవత్సరాలపాటు దేశానికి రాజుగా కొనసాగుతారు. మలేసియాలో రాజరికం అంటే చాలా భిన్నమైన పద్ధతిలో మాలే సంస్కృతి, సంప్రదాయాలకు అనుగుణంగా ఐదేళ్ళకు ఒకసారి ఒక రాజు పట్టాభిషేకంద్వారా అధికారం చేపడతారు. ఇందులో భాగంగా ఇస్కందర్ రాబోయే ఐదు సంవత్సరాలు రాజుగా అధికారం చెలాయిస్తారు. ప్రపంచంలోఎక్కడాలేనివిధంగామలేసియాలో తొమ్మిది జాతులకు చెందినవారు రొటేషన్ పద్ధతిలో మలేసియా దేశ రాజుగా ఐదేళ్ళకు ఒకసారి పట్టాభిషిక్తుడు అవుతారు. 1957లో బ్రిటన్ నుండి మలేసియా స్వాతంత్ర్యం పొందినప్పటినుండీ ఈ సంప్రదాయం కొనసాగుతున్నది. మలేసియాలో 13 రాష్ట్రాలు ఉన్నప్పటికీ కూడా తొమ్మిది రాజకుటుంబాలు మాత్రమే ఉన్నాయి. ఈ రాజకుటుంబాలకు వందల సంవత్సరాల రాచరికమూలాల చరిత్ర ఉంది. బ్రిటన్ అధికారం చేపట్టనంత వరకూ మలేసియాలో ఈ రాజ కుటుంబాలు స్వతంత్రంగా తమ ప్రాంతాలను పరిపాలించేవి. అంగ్లేయులు మలేసియాను ఏకం చేసి ఒకటిగా మార్చి ఒకేదేశంగా అధికారం చెలాయించారు.



# జర్నలిస్టు గెర్ష్‌కోవిచ్‌కు 16 ఏళ్ళ శిక్ష ఖరారు



**ఎకటరింబర్గ్ :** అమెరికాకు ప్రయోజనం కలిగించేవిధంగా గూఢచర్యానికి పాల్పడ్డాడన్న ఆరోపణలు సు విచారణ ఎదుర్కొంటున్న వాల్‌స్ట్రీట్ జర్నల్ పాత్రికేయుడు ఎవాన్ గెర్ష్‌కోవిచ్ (32)కు రష్యా న్యాయస్థానం శనివారం నాడు 16 సంవత్సరాలు జైలుశిక్ష విధించింది. ఆయనపై నేరారోపణలు రుజువు అయ్యాయని న్యాయస్థానం ధృవీకరించింది. శుక్రవారం రాత్రి పొద్దుపోయాక న్యాయస్థానం ఈ మేరకు తీర్పు చెప్పింది. గడచిన రెండు రోజులుగా జరుగుతున్న విచారణలో గెర్ష్‌కోవిచ్‌కు 18 సంవత్సరాలు శిక్ష విధించాలని రష్యా ప్రాసిక్యూషన్ న్యాయవాదులు న్యాయస్థానాన్ని కోరారు. మాస్కోకు తూర్పుగా 1,600 కి.మీ దూరంలో ఉన్న ఉరల్ మౌంటెన్స్‌లో ఉన్న ఎటకరెంబర్గ్ నగరంలో పర్యటించిన గెర్ష్‌కోవిచ్‌ను గూఢచర్యం చేస్తున్నాడన్న ఆరోపణలపై 2023 మార్చి 29న అరెస్టు చేశారు. అమెరికా గూఢచారి సంస్థ సెంట్రల్ ఇంటిలిజెన్స్ ఏజన్సీ (సిఐఎ) తరపున గెర్ష్‌కోవిచ్ పని చేస్తున్నాడని రష్యా ప్రాసిక్యూషన్ అభియోగం చేసింది. ఈ ఆరోపణలు సిగ్గుచేటు అంటూ అమెరికా ఖండించింది.

# అతి భారీ వర్షాలు

(మొదటి పేజీ తరువాయి)

ఒడిశా, ఛత్తీస్‌గఢ్ మీదుగా కదులుతూ 12గంటల్లో క్రమంగా బలహీనపడి అల్పపీడనంగా మారే అవకాశం ఉందన్నారు. దీని ప్రభావంతో రాష్ట్రంలో శనివారం భారీ నుంచి అతి భారీ వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని ప్రకటించారు. ఆదివారం కొన్ని జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయన్నారు. రాష్ట్రంలో ఈ 2 రోజులు ఉరుములు మెరుపులతో పాటు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయన్నారు.

**ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసిన జిల్లాలు..**

శనివారం నుంచి ఆదివారం ఉదయం వరకు ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల,భూపాలపల్లి, కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్‌ను జారీ చేశామన్నారు. ఆదివారం నుంచి సోమవారంఉదయంవరకుఆదిలాబాద్,ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబాబాద్, నారా యణపేట జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. దాంతో ఎల్లో అలెర్ట్‌ను జారీ చేశామన్నారు.

**పెద్దవాగుపై ఆరా తీసిన సిఎం..**

కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ప్రభుత్వం అప్రమత్తమైంది. లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసింది. అధికారులు ఎక్కడికక్కడ రంగంలోకి దిగి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పరిస్థితులను ఎప్పటికప్పుడు చక్కదిద్దుతున్నారు. భద్రాద్రి జిల్లాలోని పెద్ద వాగు పరిస్థితిపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరా తీశారు. పెద్దవాగు ప్రాజెక్టు స్థితిగతులు, నష్టపోయిన రైతుల గురించి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వివరించారు. అశ్వారావుపేట మండలంలో పెద్దవాగు వరద బీభత్సం వల్ల నష్టపోయిన రైతాంగం వివరాలు సేకరించాలని సిఎం రేవంత్ సూచించారు. మంత్రి జిల్లా కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేశారు. పోటెత్తిన భారీ వరదల ప్రభావంతో నష్టపోయిన రైతులకు ప్రత్యామ్నాయ పంటల సాగు కోసం పెట్టుబడి రాయితీ అంశంపై ప్రభుత్వం పరిశీలిస్తుందని మంత్రి తుమ్మల తెలిపారు.

# ఆగని వాన... (మొదటి పేజీ తరువాయి)

రెడ్ అలర్ట్ జారీచేశారు. జనగామ, మహబూబాబాద్ జిల్లాలో తక్కువ వర్షపాతం నమోదు అయింది. ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు గోదావరి వరద పోటెత్తింది. సమ్మక్క బ్యారేజీకి 4 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో రాగా అంతే స్థాయిలో దిగువకు నీరు విడుదల చేస్తున్నారు. దీంతో ములుగు జిల్లాలోని మంగపేట, ఏటూరునాగారం వద్ద నీటి మట్టం పెరుగుతున్నది. భారీ వర్షాల కారణంగా బొగత జలపాతం పరవళ్లు తొక్కుతున్నది. అలాగే భూపాలపల్లి జిల్లాలో సింగరేణి ఓపెన్ కాస్ట్ గనులలో నీరు నిలిచి బొగ్గు ఉత్పత్తికి ఆటంకం ఏర్పడింది. జిల్లా వ్యాప్తంగా 600 పైగా ఏకరాలలో పత్తి పంటకు నష్టం కలిగినట్లు అంచనా వేశారు. జిల్లాలో గత నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో కాళేశ్వరం ప్రాజెక్టులో ప్రధానమైన మేడిగడ్డ బ్యారేజ్‌కి వరద కొనసాగుతుంది. ఎగువన కురుస్తున్న వర్షాల వల్ల భారీ స్థాయిలో వరద నీరు వచ్చి చేరుతోంది. ప్రస్తుతం బ్యారేజీకి 3,84,400 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా 85 గేట్లు ఎత్తి వచ్చిన నీటిని వచ్చినట్లు దిగువకు పంపిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

**తగ్గని తాలిపేరు వరద**

మూడు రోజులుగా ఉమ్మడి ఖమ్మంజిల్లాలో ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుంది. శనివారం పొద్దస్తమానం ఆగకుండా వర్షం పడుతూనే ఉంది. గోదావరి నీటి మట్టం సాయంత్రానికి 37 అడుగులకు చేరుకుంది. ఇది మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. తాలిపేరుకు అదే రీతిలో వరద కొనసాగుతుంది. బొగ్గు ఉత్పత్తికి మూడవ రోజు కూడా ఆటంకం ఏర్పడింది. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల కలెక్టర్లు ప్రత్యేక సమీక్ష నిర్వహిస్తున్నారు. మధ్యతరహా ప్రాజెక్టులైనా తాలిపేరు, వైరా, పాలేరు లోకి కొత్త నీరు చేరుతుంది. నాట్లు వేసేందుకు రైతాంగం నారుమళ్లను సిద్ధం చేస్తుంది. ఎడతెగని వర్షం కారణంగా పత్తి, ఇతర మెట్ట పంటలు దెబ్బతింటున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. వర్షం ఆగకపోవడంతో జనం ఇండ్లకే పరిమితమయ్యారు.

# సత్తా చాటాలి

(మొదటి పేజీ తరువాయి)

పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించామని తెలిపారు. ప్రిలిమినరీ పరీక్షలో విజయం సాధించిన వారు మెయిన్స్ కోచింగ్ కోసం అవసరమైన స్టడీ మెటీరియల్ కోసం, హాస్టల్ ఖర్చులు, మెరుగైన శిక్షణ కోసం ఉపయోగపడేలా లక్ష రూపాయల ఆర్థిక సాయాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా రానున్న రోజుల్లో తెలంగాణ నుంచి సివిల్స్ లో ఎక్కువ మందికి ప్రాతినిధ్యం దక్కుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. 2023లో సివిల్స్‌లో విజేతలుగా నిలిచిన వారిని స్ఫూర్తిగా తీసుకుని మిగిలిన వారు పరీక్షలకు సన్నద్ధం కావాలని సూచించారు. ఉప ముఖ్యమంత్రి, ఇంధనశాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ సివిల్స్ లాంటి పోటీ పరీక్షలకు సన్నద్ధం కావడం అభ్యర్థులకు వ్యయప్రయాసలతోకూడిన అంశమని, అలాంటి వారికి ఆర్థిక తోడ్పాటును అందించడం ద్వారా వారి ఇబ్బందులను కొంత మేరకు దూరం చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి చొరవతో సింగరేణి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. ఈ ఏడాది సివిల్స్‌లో జాతీయ స్థాయిలో ప్రతిభ చాటిన 40 మంది అభ్యర్థులు, ప్రస్తుతం సివిల్స్‌కు సన్నద్ధం అవుతున్న వారు కూడా కార్యక్రమంలో పాల్గొనడం మంచి పరిణామమన్నారు. తెలంగాణలో ప్రతిభావంతులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఎప్పుడూ ముందు ఉంటుందనడానికి ఈ కార్యక్రమం గొప్ప నిదర్శనమన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మాట్లాడుతూ తాను సివిల్స్‌లో చేరిన తొలినాళ్లలో సిఎంను కలవడానికి రెండేళ్ల సమయం పట్టిందని గుర్తుచేసుకున్నారు. నేడు సివిల్స్‌లో విజేతలుగా నిలిచిన తెలంగాణ బిడ్డలను అభినందించేందుకు, అలాగే సివిల్స్ రాస్తున్న యువతకు ఆర్థిక చేయూత ఇచ్చి ఆశీర్వదించేందుకు సిఎం, డిప్యూటి సిఎం, ఇతర మంత్రులంతా రావడం గొప్ప విషయమన్నారు. సివిల్స్ విజేతలు తమ నడవడికతో పేదలకు ఎప్పుడూ సేవకులుగా ఉండాలని కోరారు. సింగరేణి సిఎండి ఎన్.బలరామ్ స్వాగతోపన్యాసం చేస్తూ తాను సివిల్స్‌కు ప్రిపేర్ అయ్యే సమయంలో కోచింగ్ కోసం రూ.2 వేలు లభించక ఇబ్బంది పడ్డానని, అలాగే రూ.50 విలువ చేసే పుస్తకం కొనుగోలుకు వారం రోజులు వేచి చూడాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. ఇలాంటి ఇబ్బందులను దూరం చేసి తెలంగాణ నుంచి వీలైనంత ఎక్కువ మందిని సివిల్స్‌కు విజయం సాధించేలా ప్రోత్సహించే ప్రభుత్వ లక్ష్యంలో సింగరేణి తరపున భాగస్వామిగా ఉండటం హర్షణీయమన్నారు. అనంతరం 2023లో తెలంగాణ రాష్ట్రం నుండి సివిల్స్‌కు ఎంపికైన 35 అభ్యర్థులను, ఐఎఫ్‌ఎస్‌కు ఎంపికైన ఆరుగురిని సిఎం, డిప్యూటీ సిఎం, ఇతర మంత్రులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు అభ్యర్థులు మాట్లాడుతూ ఈ పథకం ద్వారా చాలా మంది సివిల్స్ ఆశావహుల్లో కొంత ఆర్థిక భరోసా నిస్తుందని, తమ సివిల్స్ లక్ష్యంపైదృష్టిసారించేందుకు దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, ధనసరి అనుసూయ సీతక్క, జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ సలహాదారులువేం నరేందర్‌రెడ్డి, హర్కర వేణుగోపాల్‌రావు, ఎంపిలు రామసహాయం రఘురామ్‌రెడ్డి, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, సింగరేణి ప్రాంత ఎంఎల్‌ఎలు కోరెం కనకయ్య, జి.వివేక్‌వెంకటస్వామి,పాయం వెంకటేశ్వర్లు, కె.ప్రేమ సాగర్ రావు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, మట్టా రాగమయి, కనీస వేతనాల కమిషన్ ఛైర్మన్ జనక్ ప్రసాద్, ఇంధన శాఖ కార్యదర్శిరోనాల్డ్‌రోస్‌తదితరులు పాల్గొన్నారు.

# సముద్రం పాలు

(మొదటి పేజీ తరువాయి)

ఎగువన ఉన్న అన్నారం బ్యారేజీ వద్ద కూడా ప్రవాహం పెరిగింది. 12,500 క్యూసెక్కుల ఇన్ ఫ్లో ఉంటే.. అక్కడ కూడా నీటిని నిల్వ చేయవద్దని ఎన్‌డిఎస్‌ఏ హెచ్చరించింది. అందుకే ఈ బ్యారేజీలోనే 66 గేట్లు ఎత్తి ఉంచారు. దీంతో వరద నీరు వచ్చింది వచ్చినట్లే కిందికి తరలివెళుతోంది.

**వచ్చిన నీరు వచ్చినట్లే దిగువకు ...**

కాగా మేడిగడ్డకు వచ్చిన నీరు వచ్చినట్లే గత ఐదు రోజులుగా (జులై 15 నుంచి 20 వరకు ) దిగువకు తరలి వెళ్లోంది. దీంతో తెలంగాణకు ఉపయోగం లేకుండా పోతోంది. ఇందుకు కారణం ..పిల్లర్ల మధ్యలో పగుళ్ల విస్తరిస్తున్నందుకే నీటిని దిగువకు వదులుతున్నారా? లేక 20వ పిల్లర్ దాదాపు 5 ఫీట్లకు కుంగినందుకేనా ? అన్న సందేహాలు సర్వత్రా వినిపిస్తున్నాయి. కాగా ఇటీవల వీటిపై అధ్యయనం చేసేందుకు మేడిగడ్డ అన్నారం, సుందిళ్లకు ఇరిగేషన్ పరిశీలకులు, మేధావుల టీమ్ వెళ్లి వచ్చి ప్రభుత్వానికి తన నివేదికను అందజేసింది. గత ప్రభుత్వం హయాంలో నిర్మించిన ఈ ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి రేవంత్ కూడా మాట్లాడుతూ లోప భూయిష్టమైన డిజైన్, నిర్మాణంలో నాణ్యతా లోపాలున్నాయని అన్నారు. కోట్లు ఖర్చు చేసి నిర్మించిన ప్రాజెక్టును పనికి రాకుండా చేశారని, మిగిలిన బ్యారేజీలు కూడా ప్రమాదంలో ఉన్నాయని ముఖ్యమంత్రి, మంత్రులు ఆందోళన వ్యక్తం చేయడం గమనార్హం.

**మేడిగడ్డ బ్యారేజీ ఔట్ ఫ్లోస్ ( దిగువకు నీరు తరలివెళ్తున్న తీరు)**

15 జులై 41,200 క్యూసెక్కులు
16 జులై 41,200 క్యూసెక్కులు
17 జులై 49,500 క్యూసెక్కులు
18 జులై 53,400 క్యూసెక్కులు
19 జులై 3,41,000 క్యూసెక్కులు
20 జులై 2,80,000 క్యూసెక్కులు

# 25న రాష్ట్ర పద్దు (మొదటి పేజీ తరువాయి)



ఈ ఏడాది ఆ లక్ష్యాన్ని సాధించేలా వాస్తవిక దృక్పథంతో పద్దు ఉండాలని సూచించినట్లు తెలుస్తోంది. గత పదేళ్లలో 2019–20లో మాత్రమే బడ్జెట్ అంచనాల్లో 97.5% వ్యయమైందని శ్వేతపత్రంలో రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. ఈ ఏడాది రాష్ట్ర ఆదాయం, రుణాల సేకరణ పెరుగుతున్నందున బడ్జెట్ రూ.2.50 లక్షల కోట్ల వరకు చేరే అవకాశాలున్నాయి. కేంద్ర ప్రభుత్వం ఈనెల 23న పార్లమెంటులో బడ్జెట్ ప్రవేశపెడుతున్నందున వెంటనే రాష్ట్ర బడ్జెట్‌కు నిధుల కేటాయింపుపై తుదిరూపు ఇవ్వనున్నారు. కేంద్రం నుంచి వచ్చే గ్రాంట్లు, బహిరంగ మార్కెట్ నుంచి సేకరించే రుణాలు కలిపి రూ.60 వేల కోట్లకు పైగానే ఉండవచ్చని ప్రాథమిక అంచనా.

**అసెంబ్లీకి సిద్ధం కండి : అధికారులకు సిఎస్ శాంతికుమారి ఆదేశం**

ఈ నెల 23 నుంచి ప్రారంభం కానున్న శాసన సభ బడ్జెట్ సమావేశాలకు సంబంధించి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించారు. గౌరవ శాసన సభ్యులు లేవనెత్తిన అన్ని ప్రశ్నలకు త్వరితగతిన పూర్తి సమాచారంతో సమాధానాలు పంపాలని ఆమె అధికారులను ఆదేశించారు. అసెంబ్లీ బడ్జెట్ సెషన్‌లో సమన్వయ లోపం గ్యాప్ లేకుండా చూసేందుకు సీనియర్ అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని ఆమె అన్నారు. రాష్ట్ర వార్షిక బడ్జెట్‌ను ప్రభుత్వం ఈ నెల 25న ప్రవేశపెట్టనున్నట్లు ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు తెలిపారు. తదుపరి రోజుల్లో వివిధ శాఖల డిమాండ్లపై చర్చ జరగనుంది. నోట్ ఆన్ డిమాండు రూపొందించి బడ్జెట్‌ను సిద్ధంగా ఉంచాలని, తద్వారా గౌరవ సభ్యులు దానిని పరిశీలించడానికి , చర్చకు సంబంధించిన విషయాలను లేవనెత్తడానికీ తగిన సమయం ఉంటుందని ఆయన అధికారులను కోరారు. ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, ముఖ్య కార్యదర్శులు సందీప్‌కుమార్ సుల్తానియా, నవీన్ మిట్టల్, శైలజా రామయ్యర్, కార్యదర్శులు రఘునందన్‌రావు, బుద్ధ ప్రకాష్ జ్యోతి, వి కరుణ, లోకేష్ కుమార్, సిఐపిఆర్ హనుమంతరావు, ఇతర అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

# సలాం కాళేశ్వరం!

**ప్రజాపక్షం/హైదరాబాద్:**ఉధృతంగా ప్రవహిస్తున్న గోదావరిలోకాంగ్రెస్ కుట్రలే కొట్టుకుపోయాయని బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి.రామారావు అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు మాత్రం సగర్వంగా తలెత్తుకుని సలాం చేస్తున్నదని తన ఎక్స్‌లో కెటిఆర్ పోస్ట్ చేశారు. పోటెత్తిన వరదకు దుష్టశక్తుల పన్నాగాలే పటాపంచలయ్యాయని పేర్కొన్నారు. లక్షల క్యూసెక్కుల గంగా ప్రవాహంలో లక్షకోట్లు వృధా చేశారనే విమర్శలే గల్లంతయ్యాయని చెప్పారు.

# ఉచిత సలహాలు అక్కర్లేదు

(మొదటి పేజీ తరువాయి)

ఎలా కట్టారని ప్రశ్నించారు. ఏ బ్యారేజీలో కూడా 3 4 టిఎంసిల కంటే ఎక్కువ స్టోరేజి పెట్టారని ప్రశ్నించారు.తుమ్మిడిహట్టి దగ్గర తమ ప్రభుత్వం ప్రాజెక్టు కట్టి తీరుతుందని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఉన్న కాళేశ్వరం అలాగే ఉంటుందని గ్రావిటీతో నీళ్ల తీసుకొచ్చేలా ప్రాజెక్టు రూపొందిస్తామని తెలిపారు. నిర్మాణ పనులు చేసిన కాంట్రాక్టర్లతోనే రిపేర్ పనులు చేయిస్తున్నామని, ప్రభుత్వం ఖర్చు పెట్టలేదని తేల్చిచెప్పారు. గేట్లు పాడవడానికి కారణం ఎవరో కెటిఆర్ సమాధానం చెప్పాలని నిలదీశారు. కాళేశ్వరంపై కెటిఆర్ అబద్ధాలు చెప్పడానికి బుద్ధి ఉండాలని విమర్శించారు.అన్నారం,సుందిళ్లప్రాజెక్టుల్లో లోపాలు ఉన్నాయని డ్యామ్ సేఫ్టీ అథారిటీ సూచించిందని తెలిపారు. ఐదేళ్లలో సుమారు 65 టిఎంసిల నీటిని విడుదల చేశారని చెప్పారు. సంవత్సరానికి 13 టిఎంసిలు మాత్రమే వినియోగించుకోవాలని అన్నారు. కాగా ప్రచారం కోసం ఎన్నికల ప్రచారాన్ని కెసిఆర్ వాడుకున్నారని పునరుద్ఘాటించారు. తుమ్మడి హెట్టి దగ్గర ప్రాజెక్టు కట్టి ఉంటే విద్యుత్ ఖర్చు చాలావరకు తగ్గేదని చెప్పుకొచ్చారు. ఇప్పుడు ఏడాదికి రూ.10 వేల కోట్లు విద్యుత్ ఛార్జీలకే పోతుందని వివరించారు. వడ్డీలు రూ.10 వేల కోట్లు, విద్యుత్ ఖర్చు మరో రూ.10 వేల కోట్లు ఖర్చు అవుతుందని చెప్పారు. కెసిఆర్ హయాంలో కట్టిన ప్రాజెక్టు, వాళ్ల హయంలోనేకూలిందనివిమర్శించారు. ఈ ప్రాజెక్టుపై కెసిఆర్ 40 రోజులు మౌనంగా ఎందుకు ఉన్నారనిప్రశ్నించారు.అమూల్యమైన ప్రజాధనం వృథా చేశారని ధ్వజమెత్తారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ సూచనల మేరకు నడుచుకుంటామని అన్నారు. ఇప్పటివరకు జరిగిన టెస్టులు, పనులు, భవిష్యత్‌లో తీసుకోవాల్సిన చర్యలలపై డ్యామ్ సేఫ్టీ అధికారులతో చర్చలు జరిపామని అన్నారు. డ్యామ్ సేఫ్టీ సూచనలను చాలా వరకు అమలు చేశామని మంత్రి ఉత్తమ్ వెల్లడించారు. మరోసారి సోమవారం భేటీ అవుతున్నామని చెప్పారు. మూడు బ్యారేజీల్లోని గేట్లని ఎత్తి నీళ్ల కిందకు వదిలేయాలని లిఖితపూర్వకంగా డ్యామ్ సేఫ్టీ అథారిటీ సూచించిందని ఆ పనులు జరుగుతున్నాయని వివరించారు. ఇదిలా ఉంటే అబద్దాలు చెప్పడానికి కెటిఆర్‌కు కూడా ఒక హద్దు ఉండాలని విమర్శించారు. బిఆర్‌ఎస్ దోపిడీ విధానాలతోనే లోపాలు జరిగాయని తెలిపారు. మెడిగడ్డ కాళేశ్వరం ప్రాజెక్టు గుండెకాయ అన్నారని, వారి హయాంలోనే కూలిందని చెప్పారు. డ్యామ్ సేఫ్టీ అధికారులకు కెటిఆర్ కంటే ఎక్కువ పరిజ్ఞానం ఉందని భావిస్తున్నామని తెలిపారు. నాశనం చేసిన వారే సలహాలు ఇస్తుంటే తెలంగాణ ప్రజలు నవ్వుకుంటున్నారని అన్నారు. ఈ క్రమంలోనే కెసిఆర్,కెటిఆర్‌ల ఉచిత సలహాలు అవసరం లేదని స్పష్టం చేస్తున్నామన్నారు. సాంకేతిక కమిటీ నిపుణుల సలహాల మేరకే ముందుకు వెళ్తామని, తుమ్మిడి హట్టి వద్ద కొత్త ప్రాజెక్టు నిర్మాణం చేపడతామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

# పదోన్నతులు కల్పించాకే సాధారణ బదిలీలు చేపట్టాలి

**ప్రజాపక్షం / హైదరాబాద్ :** దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ టిజిఎస్‌పిడిసిఎల్ పరిధిలో ఉద్యోగుల బదిలీలపై ప్రస్తుతం చర్చ జరుగుతోంది. ఈ క్రమంలో ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాకే సాధారణ బదిలీలు చేపట్టాలనితెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ (టిఈఈ జేఏసి) నేతలు శనివారం టిజి ఎస్‌పిడిసిఎల్ సిఎండి ముషారఫ్ ఫారూఖీని కలిసివినతిపత్రం అందజేశారు.2017నుండి ఉద్యోగుల పదోన్నతులు నిలుపుదల చేశారని, అటు రిటైర్డ్ అవుతున్న వారి స్థానాలను భర్తీ చేయడం లేదని, వారికి పూర్తి స్థాయి ఎలిజిబులిటీ ఉన్నప్పటికీపట్టించుకోనేలేదని సిఎండి దృష్టికి తెచ్చారు. రోజులుగడుస్తున్నా, సీనియారిటీ ప్రాతిపదిక ఉన్నా తమ ఉద్యోగులకు పదోన్నతులు కల్పించక పోవడం పట్ల ఆందోళన వ్యక్తం అవుతోంది.టిఈఈజెఏసి కన్వీనర్ ఎన్.శివాజీ,కోకన్వీనర్ ఎం.శ్రీనివాస్, జాన్సన్, ఛైర్మన్ కె. ప్రకాశ్, కో ఛైర్మన్ పి. అంజయ్య, ఎంఎ. నాసర్ షరీఫ్, ట్రెజరర్ బి.తిరుపతయ్య,మీడియాకోఆర్డినేటర్ కె. వినోద్ కుమార్ ఉన్నారు.

## భారత్‌–వియత్నాం స్నేహాన్ని బలోపేతం చేసిన గుయేన్ ఫూ

### వియత్నాం కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి మృతి పట్ల సిపిఐ సంతాప సందేశం

**న్యూఢిల్లీ :** దీర్ఘకాలిక అస్వస్థతతో వియత్నాం కమ్యూనిస్టు పార్టీ (సిపివి) ప్రధాన కార్యదర్శి గుయేన్ ఫూ ట్రోంగ్ మరణించడం పట్ల భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ సమితి సంతాపాన్ని ప్రకటించింది. ఇలాంటి తీవ్ర నష్టం నుండి సిపివి, వియత్నాం ప్రజలు త్వరలోనే కోలుకుంటారని, ఆయన ఆశయాలను మరింత శక్తివంతంగా ముందుకు తీసుకెళ్తారని విశ్వాసం వ్యక్తం చేసింది. సిపివి, వియత్నం ప్రజలకు భారత కమ్యూనిస్టు పార్టీ తరుపున ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసింది. ఈ మేరకు సిపిఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా శనివారం సంతాప సందేశాన్ని పంపించారు. గుయేన్ ఫూ ట్రోంగ్ సిపివి ప్రధాన కార్యదర్శి, అధ్యక్షుడుగా మూడుసార్లు పని చేశారని ఆయన తెలిపారు. 2021లో జరిగిన సిపివి 13వ మహాసభలో మూడవసారి ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారని పేర్కొన్నారు. స్థిరమైన మార్క్సిస్ట్–లెనినిస్ట్, అచంచలమైన మేధావి, అద్భుతమైన నాయకుడు గుయేన్ అని కొనియాడారు. జాతీయ పార్లమెంటు స్పీకర్‌గా, దేశ అధ్యక్షుడిగా, చివరలో పార్టీ ప్రధాన కార్యదర్శిగా ముఖ్య పాత్ర పోషించారని ప్రశంసించారు. గత 13 ఏళ్ళుగా ప్రధానకార్యదర్శిగా వేగవంతమైన ఆర్థిక్క వృద్ధిని కొనసాగిస్తూ, డాయి–మాయి విధానాలను మరింత లోతుగా విస్తరించడంతో పాటు, అవినీతి వ్యతిరేక చర్యలు, ఆచరణాత్మక విదేశాంగ విధానాన్ని అవలంభించారని తెలిపారు. భారత్ – వియత్నాం దేశాల మధ్య స్నేహపూర్వక సంబంధాల బలోపేతానికి ఆయన గొప్పగా పని చేశారని రాజా అన్నారు.



## ప్రభుత్వ సలహాదారుడిగా బాధ్యతలు స్వీకరించిన కెకె

**ప్రజాపక్షం / హైదరాబాద్ :** రాష్ట్ర ప్రభుత్వ పబ్లిక్ అఫైర్స్ సలహాదారుడిగా మాజీ పార్లమెంటు సభ్యులు కె. కేశవరావు పదవీ భాధ్యతలను స్వీకరించారు. ఈ మేరకు శనివారం ఉదయం డా.బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో సంప్రదాయ బద్ధంగా పూజలు నిర్వహించి భాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వ రావుతో పాటు, హైదరాబాద్ మేయర్ గద్వాల్ విజయ లక్ష్మి పలువురు ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు కె. కేశవరావును కలిసి పుష్పగుచ్ఛాలు ఇచ్చి శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు.

## చేనేత శాఖలో క్లస్టర్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్స్ ఉద్యోగాలు

**ప్రజాపక్షం / హైదరాబాద్ :** చేనేత, జౌళి శాఖలో క్లస్టర్ డెవలప్మెంట్ ఎగ్జిక్యుటివ్స్, టెక్స్‌టైల్ డిజైనర్ ఉద్యోగాలకు అర్హులైన అభ్యర్థుల నుండి దరకాస్తులు ఆహ్వానిస్తున్నట్లు చేనేత జౌళి శాఖ కమీషనర్ శైలజా రామయ్యర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. క్లస్టర్ డెవలప్మెంట్ ఎగ్జిక్యుటివ్స్ ఎనిమిది, అలాగే టెక్స్‌టైల్ డిజైనర్ మరో ఎనిమిదితో పాటు మొత్తం 30 పోస్టులకు గాను ఐఐహెచ్‌టి నుండి చేనేత టెక్నాలజీ లో డిప్లొమా చేసిన వారు తమ దరఖాస్తు, బయోడేటాతో సహా సంబంధిత ధృవపత్రాలతో దరకాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ పోస్టులు తాత్కాలిక పద్ధతిన మూడేళ్ళ పాటు ఉంటాయని తెలిపారు. మరిన్ని వివరాలకు tsht. telangana. gov.in అనే వెబ్ సైట్‌ను చూడాలని ఒక ప్రకటనలో తెలిపారు.

## జిసాట్8 నుండి 16కు టిసాట్ సిగ్నల్స్

### ఇస్రో అనుబంధ సంస్థ ఎన్ఎస్ఐఎల్‌తో టి-సాట్ ఒప్పందం

**ప్రజాపక్షం / హైదరాబాద్:** ఇస్రో అనుబంద సంస్థ ఎన్ఎస్ఐఎల్‌తో టిసాట్ నెట్‌వర్క్ శాటిలైట్ ప్రసారాలకు సంబంధించి జిసాట్8 నుండి జిసాట్16కు మారుతూ ఒప్పందం కదుర్చుకుంది. బెంగుళూరులో ఎన్ఎస్ఐఎల్ డైరెక్టర్ అరుణాచలం, టిసాట్ సిఈఓ బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి ఒప్పంద పత్రాలపై సంతకా లు చేశారు. టిసాట్ నెట్‌వర్క్ ఛానళ్లు మార్చి 2012 నుండి 2024 జూలై 18 వరకు జిసాట్8 కెయు బ్యాండ్‌పై ప్రసారాలు కొనసాగాయని, జూలై 19, 2024 నుండి కెయు బ్యాండ్ జిసాట్16లో ప్రసారాలకు మారుతూ ఒప్పందం కుదుర్చుకున్నామని వేణుగోపాల్ రెడ్డి ఒక ప్రనకటనలో వివరించారు.



ఒప్పందం ప్రకా రం ఆరు మెగా హెడ్జ్ కెయు బ్యాండ్ విడ్త్ ద్వారా టిసాట్ నెట్‌వర్క్ ఛానళ్లు విద్య, నిపుణ ప్రసారాలు తెలంగాణ రాష్ట్ర విద్యార్థులకు మరింత మెరుగ్గా అందనున్నాయని జిఈఓ స్పష్టం చేశారు. ఫలితంగా భారతదేశంలో టెలి ఎడ్యుకేషన్ ఛానల్ నిర్వహించే రాష్ట్రాల్లో జిశాట్16కు మారుతూ ఎన్ఎస్ఐఎల్‌తో ఒప్పందం కుదుర్చుకున్న మొట్టమొదటి ఏకైక రాష్ట్రం తెలంగాణ అని వెల్లడించారు. 2000 సంవత్సరంలో మన టీవి తొలి ఒప్పందంతో ప్రారంభమైన నెట్‌వర్క్ గత 23 ఏళ్లలో అరుదైన ఒప్పందం చేసుకున్న ఘనత ప్రస్తు త తెలంగాణ ప్రభుత్వానికి దక్కిందన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని ఇస్రో అనుబంధ సంస్థ ఎన్ఎస్ఐఎల్‌తో ఒప్పందం కుదుర్చుకునే విధంగా చొరవ చూపిన సిఎం రేవంత్‌రెడ్డి, ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు కృజ్ఞతలు తెలిపారు. ఒప్పంద కార్యక్రమంలో తెలంగాణ ఐటి శాఖ డిప్యూటీ సెక్రటరీ భవేశ్ మిశ్రా, ఎన్ఎస్ఐఎల్ ఛీఫ్ మేనేజర్ నిలంజన్ రౌత్ పాల్గొన్నారు.

# జాతీయ స్థాయిలో తెలుగువారిని ప్రోత్సహించాలి

### కమ్మ గ్లోబల్ సమ్మిట్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి





**ప్రజాపక్షం/హైదరాబాద్:**జాతీయ స్థాయిలో తెలుగువారు లేని లోటు కనిపిస్తోందని, కుల, మతాలకు అతీతంగా జాతీయ స్థాయిలో రాణించే తెలుగువారిని ప్రోత్సహించాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అన్నారు. మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టిఆర్ దేశంలో ప్రవేశపెట్టిన సంకీర్ణ రాజకీయాల వల్లే నేడు చాలా మందికి రాజకీయ అవకాశాలు వచ్చాయన్నారు. వివాదంలో ఉన్న 5ఎకరాల కమ్మ సంఘం భూసమస్యను పరిష్కరించడంతో పాటు సంఘం భవన నిర్మాణానికి నిధులు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. హైదరాబాద్‌లోని నోవా హోటల్‌లో శనివారం జరిగిన కమ్మ గ్లోబల్ సమ్మిట్‌లో ముఖ్యఅతిధిగా సిఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వానికి భేషజాలు లేవని, కులాన్ని అభిమానిస్తామని, ఇతర కులాలను గౌరవిస్తామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎవరిపై వివక్ష ఉండదని, అది తమ ప్రభుత్వ విధానం కూడా కాదని ఆయన స్పష్టం చేశారు. నైపుణ్యాలను ప్రోత్సహించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని, హైదరాబాద్ నగరాన్ని విశ్వనగరంగా మార్చడంలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు. నాయకత్వానికి ఎన్‌టిఆర్ ఒక బ్రాండ్ క్రియేట్ చేశారని, ఎన్‌టిఆర్ రాజకీయంగా ఎంతో మందికి అవకాశాలు ఇచ్చారని చెప్పారు. ఎన్‌టిఆర్ లైబ్రరీలో తాము చదువుకున్న చదువు మమ్మలను ఉన్నతస్థానంలో నిలబెట్టిందన్నారు.

**నిరసన తెలియజేయడం ప్రాథమిక హక్కు**

'నిరసన తెలియజేయడం ప్రాథమిక హక్కు. ప్రజాస్వామ్యంలో నిరసన ఒక పద్ధతి. కానీ ఆంధ్రప్రదేశ్‌లో అక్రమ అరెస్టులపై తెలంగాణలో నిరసనలు తెలపాలనుకుంటే అడ్డుకున్నారు. ఇదే వారి (బిఆర్ఎస్ ప్రభుత్వం) పతనానికి దారితీసింది. నిరసన తెలియజేస్తే నిర్బంధిస్తామంటే.. దాని ఫలితం 2023 డిసెంబర్ 3న వెలువడిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలలో చూశా ం' అని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అన్నారు.

హైదరాబాద్‌లోని నోవా హోటల్‌లో జరుగుతున్న కమ్మ గ్లోబల్ సమ్మిట్‌లో శనివారం సిఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన గత ఏడాది ఏపిలో అప్పటి మాజీ సిఎం చంద్రబాబును అరెస్ట్ చేసిన సమయంలో హైదరాబాద్‌లో నిరసనలు చేయవద్దని అప్ప టి మంత్రి కెటిఆర్ చేసిన వ్యాఖ్యలపై రేవంత్‌రెడ్డి స్పందించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అమెరికాలోని వైట్ హౌస్ వద్ద నిరసనలు తెలుపవచ్చునని...కానీ ఏపిలోని అక్ర మ అరెస్ట్‌పై హైదరాబాద్‌లో మాత్రం నిరసన తెలపనీయలేదని నాటి బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఉద్దేశించి రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. పన్ను లు కట్టే ప్రాంతంలో ప్రజలకు నిరసన తెలిపే హక్కు ఉంటుందని, నిరసనలను అణచివేస్తే ఫలితాలు ఎలా ఉంటా యో 2023 డిసెంబర్ 3న చూశామని అన్నారు.

## రాష్ట్ర వ్యాప్తంగా తహసీల్దార్ల బదిలీలు

### ఉత్తర్వులు జారీ

**ప్రజాపక్షం/హైదరాబాద్:**రాష్ట్రవ్యాప్తంగా తహసిల్దార్లను ప్రభుత్వం బదిలీ చేసింది. సాధారణ బదిలీల నేపథ్యంలో తహసిల్దార్లను బదిలీలు జరిగాయి. మల్టీజోన్ 1,2 పరిధిలోని తహసిల్దార్లను బదిలీ చేస్తూ సిసిఎల్ఎ నవీన్ మిట్టల్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు.

కనీసం రెండేళ్లు ఒకే స్థానంలో పనిచేస్తున్న వారితో పాటు నాలుగేళ్లుగా ఒకే స్థానంలో పనిచేస్తున్న తహసిల్దార్లను బదిలీ చేశారు. కాగా మెడికల్ గ్రౌండ్, స్పౌస్ గ్రౌండ్ ఆధారంగా కూడా కొందరిని బదిలీ చేశారు.

**బదిలీల నిషేధ మినహాయింపు కాల పరిమితి ఈనెల 31 వరకు పొడిగింపు**

ప్రభుత్వ ఉద్యోగుల సాధారణ బదిలీల నిషేధం మినహాయింపు కాలపరిమితిని మరో పదిరోజులు పొడిగించారు. శనివారంతో గడువు ముగియడంతో ఈ నెల 31 వరకు పొడిగిస్తూ ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు.

## బిఆర్ఎస్ ఎంఎల్‌ఎలు, ఎంఎల్‌సిలను భయపెట్టి కాంగ్రెస్‌లో చేర్చుకుంటున్నారు

### గవర్నర్‌ను కలిసి వినతిపత్రం అందజేసిన బిఆర్ఎస్ ఎంఎల్‌ఎ, ఎంఎల్‌సిల బృందం



**ప్రజాపక్షం/హైదరాబాద్:** తమ పార్టీకి చెందిన ఎంఎల్‌ఎలు,ఎంఎల్‌సిలను భయపెట్టి కాంగ్రెస్ పార్టీలో చేర్చుకుంటున్నారని, దీనిపై న్యాయపోరాటం చేస్తున్నామని గవర్నర్ దృష్టికి తీసుకెళ్లినట్టు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి.రామరావు తెలిపారు. పార్టీ ఫిరాయింపులు, నిరుద్యోగులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీతో పాటు ఎంఎల్‌ఎల ప్రొటోకాల్ ఉల్లంఘన తదితర అంశాల పై గవర్నర్ రాధకృష్ణన్‌ను రాజ్‌భవన్ లో శనివారం కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం కెటిఆర్ మీడియా తో మాట్లాడుతూ రాష్ట్రంలో రాజ్యాంగం పై జరుగుతున్న దాడి, ఇతర అంశాల ను గవర్నర్ రాధాకృష్ణన్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. హామీలు అమలు చేయాలన్న విద్యార్థులపైన నిర్బంధం, అణిచివేత, అరెస్టులు, అక్రమ కేసులతో భయానక వాతావారణం పునరావృతం చేస్తున్నారన్నారు. సిటీ సెంట్రల్ లైబ్రరీ లో లాఠీ ఛార్జ్, ఒయు విద్యార్థులపై దాడిచేస్తూ ఉద్యమ నాటి అణిచివేత వైఖరిని కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ ప్రయో గిస్తుందని ఆరోపించారు. గ్రూప్ 1,2,3కి సంబంధించి పోస్టులు పెంచుతామన్న హామీని రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోలేదని ఆరోపించారు. తాము ప్రస్తావించిన అంశాలపై గవర్నర్ చాలా సీరియస్ స్పందించారని, హోంశాఖ కార్యదర్శిని పిలిచి వివరాలు అడుగుతానని చెప్పినట్టు కెటిఆర్ వివరించారు. తమ పార్టీ నిరుద్యోగు ల అంశంలో గవర్నర్ చాలా సీరియస్‌గా స్పందించారన్నారు.

ఎంఎల్‌ఎల హక్కులకు భంగం కలుగొద్దని గవర్నర్ దృష్టికి తీసుకెళ్లగా దీని పై ఆయన స్పందిస్తూ ప్రభుత్వాన్ని వివరణ ఇవ్వాలని లేఖ రాస్తానని చెప్పినట్టు కెటిఆర్ తెలిపారు. భవిష్యత్ లో విపక్షాలుగా ఎటువంటి ఇబ్బంది వచ్చి న తనను కలువాలని, తన పరిధిలో ఉన్న అంశాల్లో తప్పకుండా న్యాయం చేస్తానని గవర్నర్ చెప్పినట్టు వివరించా రు. కాంగ్రెస్ చేస్తున్న రాజ్యాంగ విరుద్ధమైన పనులకు సంబంధించిన రాష్ట్రపతిని కలిసి కూడా ఫిర్యాదు చేస్తామన్నా రు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు బిఆర్ఎస్ పార్టీగా అండగా ఉంటుంద ని, వారికి కాంగ్రెస్ ఇచ్చిన అన్ని హామీ లు నెరవేర్చే వరకు పోరాటం చేస్తామని కెటిఆర్ తెలిపారు. ఇక మేడిగడ్డ కొట్టుకుపోయిందని, కాళేశ్వరంలో లక్ష కో ట్లు గంగపాలైందంటూ చిల్లర ప్రచారం చేసిన కాంగ్రెస్, ఇప్పుడు సిగ్గు తో తలదించుకోవాలని ఎద్దేవా చేశారు. త్వరలోనే మేడిగడ్డ ను సందర్శించి, ప్రజలకు వాస్తవాలను వివరిస్తామన్నారు. పరీక్షలు వాయిదా వేస్తే కోచింగ్ సెంటర్లకు వందల కోట్ల రూపాయాలు లాభం వస్తుందని చెప్పిన సిఎం, ఇప్పుడు నాలుగు నెలల పాటు పరీక్షను వాయి దా వేశారని, రూ.4 వందల కోట్లు వస్తున్నాయా?, ఇందులో సిఎం వాటా ఎంత అని ఎద్దేవా చేశారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ఎంఎల్‌ఎలు తన్నీరు హరీశ్‌రావు, జి.జగదీష్‌రెడ్డి, సబితాఇంద్రారెడ్డి, మల్లారెడ్డి, వేముల ప్రశాంత్ రెడ్డి,తలసాని శ్రీనివాస్‌యాదవ్, కొత్త ప్రభాకర్ రెడ్డి, వివేకానంద, ముఠాగోపాల్, కాలేరు వెంకటేష్, ఎంఎల్‌సిలు మధుసూదనచారి, ఎల్.రమణ పాల్గొన్నారు.

## గవర్నర్‌ను అవమానించిన చరిత్ర మీదే

### బిఆర్ఎస్ నేతలపై పరిగి ఎంఎల్ఎ రామ్మోహన్ రెడ్డి విమర్శ



**ప్రజాపక్షం / హైదరాబాద్ :** బిఆర్ఎస్ నేతలు గవర్నర్‌ను కలువడానికి సిగ్గుపడాలని పరిగి కాంగ్రెస్ శాసన సభ్యులు టి.రామ్మోహన్ రెడ్డి విమర్శించారు. అసలు గవర్నర్ వ్యవస్థపై బిఆర్ఎస్ పార్టీకి నమ్మకం ఉందా..? అని నిలదీశారు. అధికారంలో ఉన్నప్పుడు గవర్నర్‌ను అనేక విధాలుగా కెసిఆర్ అవమానించారన్నారు. ముఖ్యమంత్రి హోదాలో ఉండి రాజ్‌భవన్ గేటు కూడా తొక్కకుండా గవర్నర్ వ్యవస్థను అనేక సార్లు అగౌరవ పర్చారన్నారు. అలాంటిది అధికారం పోగానే ఇప్పుడు వంద ఎలుకలు తిన్న పిల్లి తీర్థ యాత్ర పోయినట్లు బిఆర్ఎస్ ఎంఎల్‌ఏలు, ఎంఎల్‌సీలు రాజ్‌భవన్ గడప తొక్కి ప్రస్తుత గవర్నర్‌ను కలిసి వినతి పత్రాలు ఇచ్చి రాజకీయం చేస్తున్నారన్నారు. శనివారం సెక్రటేరియట్ మీడియా పాయింట్‌లో ఎంఎల్‌ఏ టి రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్‌ను తూర్పారబట్టారు. గవర్నర్ ను అవమానించిన చరిత్ర మీదేనన్నారు. తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుపై గెలిచిన తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను, మరి కొందరినీ పార్టీ మార్పించుకుని వారిని మంత్రిని చేయలేదా? మీరు చేస్తే సంసారం, ఇంకొకరు చేస్తే మరోటా? అని ఎంఎల్‌ఏ టి రామ్మోహన్ రెడ్డి వ్యంగ్యాస్త్రాలు సంధించారు. కాంగ్రెస్ పార్టీలోకి బిఆర్ఎస్ ఎంఎల్‌ఏలు స్వచ్ఛందంగా వస్తున్నారన్నారు. పదేళ్ల తర్వాత తమ కాంగ్రెస్ హయాంలో జరుగుతున్నరాష్ట్ర అభివృద్ధిని చూసి ఎంఎల్‌ఏలు బిఆర్ఎస్ పార్టీని వీడి వస్తున్నారన్నారు. వాళ్ల నియోజకవర్గాల అభివృద్ధి చేసుకోవడానికి కాంగ్రెస్ పార్టీలోకి మీ ఎమ్మెల్యేలు చేరుతున్నరన్నది అక్షర సత్యం అన్నారు. గత పదేళ్లలో 'కల్వకుంట్ల రాజ్యాంగాన్ని' మీరు అమలు చేశారని, మీ నిరంకుశ నిర్ణయాల వల్లే ఇప్పుడు మీ ఎంఎల్‌ఏలు పార్టీ మారుతున్నారని తెలుసుకోవడం లేదన్నారు. ఈనెల 28 న వికారాబాద్ జిల్లా పరిగి లో 2500 నుండి 3000 కోట్ల రూపాయలతో ముఖ్యమంత్రి నేవీ రాడార్ స్టేషన్ ప్రారంభం చేయబోతున్నారు. దేశానికి పనికి వచ్చే ప్రాజెక్టును 6, 7 ఏళ్ళు నుంచి మీరే ఆపారని బిఆర్ఎస్‌పై మండిపడ్డారు. దేశ సైన్యానికి పనికొచ్చే ప్రాజెక్టుని రాజకీయం చేసి ఆపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ రుణమాఫీ దేశ చరిత్రలోనే మొదటిసారి అని, దేశానికి తెలంగాణ రోల్ మోడల్ గా నిలిచిందని అన్నారు. రైతు ఆత్మహత్యలు ఉండకూడదనే రైతు సుభిక్షంగా ఉండాలని 31 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేస్తునామన్నారు. బిఆర్ఎస్ పార్టీకి దీనిపై కళ్ళు మంట అని, ఇందుకే రాజ్‌భవన్‌కు వెళ్లి పార్టీ మారిన మీ ఎంఎల్‌ఏల గురించి మాట్లాడుతున్నారని విమర్శించారు. మీరు చేసిన అప్పుకు మా కాంగ్రెస్ ప్రభు త్వం 50వేల కోట్లు వడ్డీలు చెల్లించాల్సి వచ్చిందన్నారు. రేవంత్ సర్కార్ ప్రజా సంక్షేమ పాలన చూసి ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లోకి వస్తున్నరు.

రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక 200 యూనిట్ వరకు ప్రతి ఇంటికి ఉచిత కరెంటు ఇచ్చారని, మహిళలకు ఫ్రీ బస్, 500కే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నామన్నారు. ఆరు గ్యారెంటీలోని కార్యక్రమాలు అద్భుతంగా అమలు చేస్తున్నామన్నారు. 2022 లో రైతన్నకి వరంగల్ డిక్లరేషన్‌లో రాహుల్ ప్రకటించినట్లుగా 2 లక్షల రూపాయల రుణమాఫీ చేస్తున్నామన్నారు. రెండు రోజుల కింద లక్ష మాఫీ చేశామని, ఈనెలఖరి కల్లా లక్షన్నర , ఆగస్టు 15న పూర్తిగా రెండు లక్షలు మాఫీ చేస్తున్నామన్నారు.

# ఇఎస్ఐ మెడికోలకు డ్రగ్స్‌పై అవగాహన

### డ్రగ్స్‌కు దూరంగా ఉండాలిః ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ అనిల్ కుమార్



**ప్రజాపక్షం / హైదరాబాద్ :** డ్రగ్స్‌ను ఒకసారి వినియోగిస్తే దానికి బానిసలుగా మారుతారని, డ్రగ్స్‌కు బానిసగా మారితే యువత జీవితాలు దుర్భరమవుతాయని తద్వారా శరీరం, మెదడు, కుటుంబ పరువు, సమాజంలో గుర్తింపు లేకుం డా పోతుందని ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ అనిల్ కుమార్ అన్నారు. శుక్రవారం సనత్‌నగర్‌లోని ప్రభుత్వ ఈఎస్ఐ ఆస్పత్రిలో ఉన్న మెడికల్ కళాశాలలో చదువుతున్న విద్యార్థిని , విద్యార్థులకు డ్రగ్స్ తీసుకుంటే ఏ మేరకు ప్రమాదం ఉంటుందని అవగహన కల్పించారు. యువత గంజాయి, ఇతర డ్రగ్స్‌కు అలవాటు పడి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, తాము నిర్వహిస్తున్న దాడుల్లో ఎక్కువగా ఇంజనీరింగ్, మేడికల్, విశ్వవిద్యాలయ విద్యార్థులు కనిపించారని ఎసి అనిల్ కుమార్ మెడికల్ చదవుతున్న విద్యార్థులకు వివరించారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం తీసుకవచ్చిన కొత్త చట్టాల వల్ల డ్రగ్స్ అమ్మకందార్లు, రవాణదార్లు , నిల్వ చేసిన వారు, వినియోగించేవారు శిక్షార్హులుగా మారుతారని తెలిపారు. నార్కోటిక్ కిందకు వచ్చిన డ్రగ్స్‌ను వినియోగిస్తే పోలీసులకు, ఎక్సైజ్ పోలీసులు ఎన్‌డిపిఎస్ సెక్షన్ కింద 37 కేసు పెడితే అది నాన్ బెయిలబుల్ కేసుగా నమోదు అవుతుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం డ్రగ్స్ కంట్రోల్ చేయడానికి టిజి నాబ్ నే ఏర్పాటు చేశారని అన్నారు. సెక్షన్ 42 ప్రకారం ఎక్కడైన డ్రగ్స్ కోసం తనిఖీ లు చేసే అధికారం ఉంటుందని, డ్రగ్స్ తీసుకున్న, కలిగి ఉన్న సంవత్సరం శిక్షతో పాటు రూ. 20 వేల జరిమాన వేస్తారని అన్నా రు. సెక్షన్ 28 ప్రకారం డ్రగ్స్ కలిగి ఉన్న ప్రాంత యజమాని కూడ నేరస్థుడుగా పరిగణించబడతారని, ఇలా చాల కఠిన తరంగా ఉంటుదన్నారు. డ్రగ్స్ నియంత్రణ కోసం ఆగస్టు 31 నాటికి నిత్యం తనిఖీలు నిర్వహిస్తున్నామని ఏ మాత్రం డ్రగ్స్‌తో దొరికినా జీవితం నాశనం అవుతుందన్నారు. మీరు కాని మీ స్నేహితులు కాని డ్రగ్స్ వినియోగించినా దాచి పెట్టినా రవాణ చేసినా ఎక్సైజ్‌శాఖకు సమాచారం ఇవ్వాలని అన్నారు. ఈ అవగహన సదస్సులో మెడికల్ కళాశాల డీన్ కుమార్ చౌహాన్, సుధీర్ శర్మ, ఈఎస్ సౌజన్య, ఎస్ఐ పటేల్ బానోత్‌లు పాల్గొన్నారు.

## నిర్లక్ష్యం, అలసత్వం వల్లే పెద్దవాగుకు గండి: హరీశ్‌రావు

**ప్రజాపక్షం/హైదరాబాద్:** ప్రభుత్వ నిర్లక్ష్యం, అధికారుల అలసత్వం వల్లే పెద్దవాగు ప్రాజెక్టుకు గండి పడిందని బిఆర్ఎస్ మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు మండిపడ్డారు. రైతులు హెచ్చరించినప్పుడే జిల్లా కలెక్టర్, ఇరిగేషన్ అధికారులు అప్రమత్తమై గేట్లు తెరిచి ఉంటే వంద కోట్ల రూపాయల నష్టం జరిగేది కాదని శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కట్టమీద నుంచి నాలుగైదు గంటల పాటు నీళ్లు పొంగిపొర్లుతుంటే గేట్లు ఎత్తకుండా అధికారులు ఎందుకు ఆలస్యం చేశారని ప్రశ్నించారు. ఇసుకమేట వేసిన ప్రతి ఎకరాకు రూ.25 వేలు చెల్లించి రైతులను ఆదుకోవాలని, పంట నష్టపోయిన రైతులకు తక్షణమే పరిహారం కింద ఎకరాకు రూ.10 వేల నష్టపరిహారం ఇవ్వాలని, ప్రత్యామ్నాయ పంటల సాగుకు ఉచితంగా విత్తనాలు, ఎరువులను ప్రభుత్వం సరఫరా చెయ్యాలని డిమాండ్ చేశారు. పశువులు కోల్పోయిన రైతులకు ప్రకృతి వైపరిత్య నిధి నుండి ప్రభుత్వం వెంటనే సహాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై కారణాలు గుర్తించేందుకు, భవిష్యత్తులో పునరావృతం కాకుండా చర్యలు తీసుకునేలా ఉన్నత స్థాయి విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

## పాలస్తీనాకు భారత్ అండగా ఉండాలి : కోదండరామ్




**ప్రజాపక్షం/హైదరాబాద్:** ప్రపంచంలో తన మాతృభూమి కోసం ఏండ్ల తరబడి పోరాడుతున్న పాలస్తీనాకు సంఘీ భావంగా భారత దేశం అండగా నిలబడాలని టిజెఎస్ అధ్యక్షుడు ప్రొఫెసర్ ఎం.కోదండరామ్ అన్నారు. టిజెఎస్,సివిల్ సొసైటీ ఆర్గనైజేషన్స్ ఆధ్వర్యంలో 'సీజ్ ఫైర్ ఫ్రీ పాలస్తీన్' అనే అంశం పైన హైదరాబాద్‌లోని టిజెఎస్ కార్యాలయంలో శనివారం మేధావుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి టిజెఎస్ నాయకులు మహమ్మద్ అఫ్జల్, సలీం పాషలు సమన్వయ కర్తలుగా వ్యవహించగా కోదండరామ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. 'మూడవ ప్రపంచ దేశాల హక్కుల కోసం ఉద్యమించాల్సిన అవసరం ఉన్నదన్నారు. 1948 నుండి ఇజ్రాయిల్ పాలస్తీనా భూభాగాన్ని ఆక్రమించడానికి ప్రయత్నిస్తుందని, తమ మాతృభూమిని కాపాడుకునేందుకు పాలస్తీనియులు పోరాడుతున్నారని తెలిపారు. నెహ్రూ కాలం నుండి ఇందిరా గాంధీ కాలం వరకు మన దేశం పాలస్తీనాకు పూర్తి సంఘీభావంగా నిలిచిందని గుర్తు చేశారు. ప్రస్తుతం ఆ పరిస్థితి లేదని, రాజ్యాంగంలోని ఆర్టికల్ 51 ప్రకారం కేంద్ర పాలకులు ప్రపంచ శాంతి కోసం కూడా కృషి చేయాల్సి ఉంటుందని ప్రస్తుత పాలకులు గమనించాలని సూచించారు. మానవత్వ కోణంలో ఆలోచించి పాలస్తీనాపైన ఇజ్రాయిల్ చేస్తున్న దురాక్రమణకు మన దేశం వ్యతిరేక వైఖరిని తీసుకోవాలన్నారు. ప్రపంచ శాంతికి మన వంతు పాత్ర నిర్వహించాలని కోదండరామ్ తెలిపారు.

మూవ్‌మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ అధ్యక్షుడు అజీజ్ మాట్లాడుతూ గత పది నెలలుగా పాలస్తీనాపైన ఇజ్రాయిల్ దాడులు చేస్తుందని, ఇది యుద్ధం కాదని, మన కళ్ల ముందు జరుగుతున్న మారణహోమం అని అన్నారు. నిజాం కాలేజీ లెక్చరర్ డాక్టర్ జానకి రెడ్డి మాట్లాడుతూ ఇది రెండు దేశాల మధ్య జరుగుతున్న యుద్ధం కాదని,పాలస్తీన ప్రజలు తమ మాతృభూమి కోసం చేస్తున్న సంఘర్షణ అని అన్నారు. గత పది నెలలుగా అంతర్జాతీయ న్యా య సూత్రాలను తుంగ లో తొక్కి ఇజ్రాయిల్ దాడులు చేస్తుంద ని మండిపడ్డారు.ఇజ్రాయెల్ కు మారణాయుధాలను అమెరికానే సరఫరా చేస్తుందని ఆరోపించారు. ఐక్య రాజ్య సమితిని కూడా అమెరికా తన గుత్తాధిపత్యంలో ఉంచుకున్నదని, ప్రస్తుతం యుఎన్ఒ అమెరికా చేతిలో ఒక ఆటబొమ్మగా మారిందన్నారు. ప్రొఫెసర్ అన్వర్ ఖాన్ మాట్లాడుతూ 'ఇజ్రాయిల్ చేస్తున్నది జంగ్ కాదని, ఒక జెనోసైడ్ అని అన్నారు. యుఎన్‌ఒలో ఇప్పటి వరకు ఇజ్రాయిల్‌కు వ్యతిరేకంగా 300 తీర్మానాలు వచ్చాయని, అయినా ఇజ్రాయిల్ ఉన్మాదంగా వ్యవహరిస్తుందని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త సారా మాథ్యూస్, ఇస్లాముద్దీన్ అస్గర్, సనా ఉల్లా ఖాన్, మౌలానా సూఫీ ఖైరుద్దీన్, మౌలానా సుత్తారి అడ్వకేట్ షకీల్, టిజెఎస్ నాయకులు ముజాహిద్ తదితరులు పాల్గొన్నారు.

## విధుల్లోనే అందుబాటులో ఉండండి

### ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశం



**ప్రజాపక్షం / హైదరాబాద్ :** రాష్ట్రంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ క్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట ట్యాంక్‌కు భారీ నుంచి అతి భారీ వర్షపాతం నమోదయ్యే సూచన ఉందని, దీని దృష్ట్యా రాష్ట్రంలో అన్ని ప్రాంతాలలోని ఇరిగేషన్ శాఖ సిఈలు, ఉన్నతాధికారులు వారి.. వారి ప్రధాన కార్యాలయంలో నిరంతరం అందుబాటులో ఉండాలని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల జిల్లా కలెక్టర్లు, ఎస్‌పిల సహాయంతో దిగువ ఆవాసాలకు ముందస్తు హెచ్చరిక జారీ చేసిన తరువాతే నీటిని విడుదల చేయాలన్నారు. అంతే కాకుండా ఇరిగేషన్ శాఖ సెక్రటరీ యొక్క ముందస్తు అనుమతి లేకుండా జిల్లా హెడ్ క్వార్టర్స్‌ను వదిలి వెళ్ళవద్దని సూచించారు. అదే విధంగా మీడియం ఇరిగేషన్ ట్యాంకులు, ప్రధాన, మధ్య తరహా నీటి పారుదల ప్రాజెక్టులలోకి గంట గంటకు వచ్చే వర్షపు నీటి ప్రవాహాలను పర్యవేక్షించాలని, నీటి పారుదల శాఖ మార్గదర్శకాల ప్రకారం ప్రాజెక్టుల, బ్యారేజీల గేట్లు గురించి సరైన ఆపరేషన్‌ను నిర్ధారించండి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు. సురక్షితమైన ఆపరేటింగ్ విధానం (SOP ) ప్రకారం వరద నీటిని విడుదల చేయండని ఆదేశించారు. భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో మనిషుల ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చూసుకోండని ఆదేశించారు. అక్కడక్కడ కాలువలకు తెగిన విషయంపై మంత్రి ఉత్తమ్ స్పందిస్తూ తాత్కాలిక పునరుద్ధరణ పనులు వెంటనే జరుగుతాయన్నారు. ఇరిగేషన్ శాఖ ఫీల్డ్ ఇంజనీర్లందరూ ఎస్ఈ, ఈఈలు, డిఈఈ, ఏఈఈలు, ఏఈలు విధిగా అందుబాటులో ఉంటారని, ప్రజలు టెన్షన్ పడాల్సిన అవసరం లేదని అన్నారు. ఏదైనా అత్యవసర పరిస్థితి ఉద్భవిస్తే ఇంజనీర్ ఇన్ చీఫ్ (ఈఎన్‌సి)కి గానీ లేదా సెక్రటరీకి గానీ వాట్సప్ లేదా ఫోన్ కాల్ ద్వారా సమాచారాన్ని నివేదించాలని కోరా రు.ఇంకా ఏదైనా అత్యవసర పరిస్థితి వస్తే దానిని తగ్గించడానికి సివిల్ అడ్మినిస్ట్రేషన్ , పోలీసు డిపార్ట్‌మెంట్‌తో నిరంతరం టచ్‌లో ఉండాలని ఇరిగేషన్ శాఖ అధికారులకు మంత్రిఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించా రు.

**జనజీవనానికి ఆటంకాలు లేకుండా తక్షణ చర్యలు తీసుకోండి : పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

భారీ వర్షాలతో జనజీవనానికి ఆటంకాలు లేకుండా తక్షణమే చర్యలు చేపట్టాలని రెవెన్యూ, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. రెవెన్యూ విభాగంలో అధికారులు, సిబ్బంది సెలవులు రద్దు చేయాలన్నారు.గోదావరి ఉధృతి క్రమక్రమంగా పెరుగుతుండడంతో గోదావరి పరీవాహక ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని ఆయా జిల్లా కలెక్టర్లకు సూచించారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో గోదావరి ఉధృతి,వరద పరిస్థితులపై ఆయా జిల్లా కలెక్టర్లతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శనివారం టెలిఫోన్‌లో మాట్లాడి, అక్క డి పరిస్థితులను సమీక్షించారు. తెలంగాణ రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు మరో రెండు రోజుల పాటు కొనసాగుతాయని వాతావరణ శాఖ హెచ్చరిక నేపథ్యంలో రెవెన్యూ యంత్రాంగం పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. వరద ముప్పు ప్రాంతాలలో సహాయక చర్యలు మరింత ముమ్మరం చేయాలని,భారీ వర్షాల నేపథ్యంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో పరిస్థితిపై మంత్రి ఆరా తీశారు. అధిక వర్షాలు కురుస్తున్న ఖమ్మం, కొత్తగూడెం, ములుగు, భూపాలపల్లి తదితర జిల్లాలపై ఎక్కువ దృష్టి సారించాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాలు, వరద ముప్పు ప్రాంతాలలో చేపట్టాల్సిన రక్షణ సంబంధిత చర్యలపై ఆదేశాలు జారీ చేశారు. విద్యుత్, పంచాయతీ రాజ్,ఆర్అండ్ బి తదితర విభాగాలతో రెవెన్యూ యంత్రాంగం సమన్వయం చేసుకోవాలని మంత్రి పొంగులేటి సూచించారు. ప్రజలతో నేరుగా సంబంధం ఉండే రెవెన్యూ విభాగం నిరంతరం పనిచేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.






అంగారక గ్రహంపై విస్తృత పరిశోధనలు చేస్తున్న క్యూరియాసిటీ రోవర్ తాజాగా అక్కడి పర్వత శ్రేణుల్లో గంధక శిలలను గుర్తించింది. కుజుడుగా పిలిచే ఈ గ్రహంపై మౌంటైన్ షార్ప్‌ను రోవర్ అధిరోహిస్తూ, నమూనాలను సేకరిస్తున్నది. ఆ క్రమంలోనే సల్ఫర్ క్రిస్టల్స్ ను కనుగొంది. వాటి చిత్రాలను నాసా విడుదల చేసింది.

## వియత్నాంలో జీవన వ్యయం తక్కువ!



ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాలతో పోలిస్తే, వియత్నాంలో జీవన వ్యయం తక్కువగా ఉంది. విదేశీ యాత్రికులు మిగతా దేశాలతో పోలిస్తే వియత్నాంలో, తక్కువ ఖర్చుతో బయటపడవచ్చు. 'ఇంటర్నేషన్స్' తాజా గ్లోబల్ అధ్యయనంలో పొందుపరచిన వివరాల ప్రకారం, తక్కువ బడ్జెట్ తో జీవించడానికి ఉత్తమమైన ప్రదేశం వియత్నాం. ఏటా విడుదలవుతున్న ఈ జాబితాలో వియత్నాం నెంబర్‌వన్‌గా నిలవడం వరుసగా ఇది నాలుగో సారి. తక్కువ ఖర్చుతో విదేశీయానం చేసిరావలనుకునే వారు వెంటనే వియత్నాంను ఎంపిక చేసుకోవచ్చు. మొత్తం 174 దేశాలు, 12,000 కంటే ఎక్కువ ప్రాంతాలను 'ఇంటర్నేషన్స్' తన అధ్యయనంలో చేర్చింది. జీవన వ్యయాలు, ఆర్థిక స్థితిగతులు, ఖర్చులు వంటి అనేక కోణాల్లో ఈ అధ్యయనాన్ని కొనసాగించింది. అనంతరం జాబితాను 53 దేశాలకు కుదించి, అధ్యయనాన్ని కొనసాగించింది. నాణ్యమైన జీవన విధానాలు, ఖర్చులు, ఇంటి సౌకర్యం, భాష, ఉద్యోగావకాశాలు, జీతం, ఉద్యోగ భద్రత తదితర విషయాల్లోనూ వియత్నాం మిగతా దేశాల కంటే మెరుగైన స్థితిలో ఉందని తేల్చింది. కొలంబియా, ఇండోనేషియా వరుసగా రెండు, మూడు స్థానాలను ఆక్రమిస్తాయి. అంటే, కేవలం విదేశీయాత్రికులకు మాత్రమేగాక, అక్కడి పౌరులకు కూడా ఈ దేశాలు తక్కువ ఖర్చుతో మెరుగైన జీవితాన్ని అందిస్తున్నాయి. థాయిలాండ్, ఫిలిప్పీన్స్ వంటి దేశాల్లో ఇళ్ల అందుబాటు బాగానే ఉన్నప్పటికీ, వియత్నాం, కొలంబియా, ఇండోనేషియాతో పోలిస్తే ఇతర ఖర్చులు అధికం. ఏదిఏమైనా, చిన్నదేశమైన వియత్నాంలో ప్రజలు అభివృద్ధి చెందిన దేశాలకంటే మెరుగైన లేదా నాణ్యమైన జీవితాన్ని తక్కువ ఖర్చుతో పొందడం అభినందనీయం.

## అధ్యయన సామర్థ్యాన్ని నియంత్రించే 'గ్లియల్'



మెదడులో నక్షత్ర ఆకారంలోని గ్లియల్ కణాలు మనిషి అధ్యయన సామర్థ్యాన్ని, జ్ఞాపక శక్తిని నియంత్రిస్తాయని బాన్ యూనివర్సిటీ, యూనివర్శిటీ హాస్పిటల్ బాన్ (యుకెబి) పరిశోధకులు గుర్తించా రు. ఆస్ట్రోసైట్స్ అని కూడి పిలిచే ఈ కణా లు ఏ విధంగా నాడీ కణాలతో సంకర్షణ చెందుతాయనే విషయంపై బయోఫిజికల్ నమూనాను ఉపయోగించారు. వారి ఫలితాలు సత్ఫలితాలనిచ్చాయి. కమ్యూనికేషన్స్ బయాలజీలో ప్రచురితమైన ఫలితాలను అనుసరించి, గ్లియల్ కణాలు అభ్యాస ప్రక్రియలో చురుగ్గా పాల్గొంటాయి. మెదడులో ఇ సినాప్టిక్ ప్లాస్టసిటీ కాలక్రమేణ న్యూరానల్ కనెక్షన్లను మార్చగల సామర్థ్యాన్ని అభివృద్ధి చేసుకుంటుంది. అదే సమయంలో, జ్ఞాపకశక్తిలో పెంచడంలో కీలక పాత్ర పోషిస్తుంది. నాడీ కణాలు, వాటి పనితీరుపై ఇప్పటి వరకూ దృష్టిపెట్టిన అధ్యయనాలు, ఇకపై గ్లియల్ కణాల తీఉతెన్నులను పరీక్షిస్తాయనడంలో అనుమానం లేదు. ఆస్ట్రోసైట్స్‌లో కణాంతర సిఎ 2+ సిగ్నలింగ్ ఆవిష్కరణతో, మెదడులోని వివిధ విభాగాలను, పదార్థాలను కలిపి ఉంచి జిగురు కంటే ఇవి జ్ఞాపక శక్తి పెంపు, అధ్యయన సామర్థ్య నియంత్రణ వంటి విషయాల్లో కీలకంగా వ్యవహరిస్తాయని స్పష్టమైంది. అంటే, ఆస్ట్రోసైట్స్ సక్రమంగా పని చేయకపోతే, నేర్చుకునే సామర్థ్యం గణనీయంగా తగ్గుతుంది. మానసికమైన ఎదుగుదల లేనివారు, ఆలస్యంగా నేర్చుకునే వారు ఎదుర్కొంటున్న సమస్యలకు ఆస్ట్రోసైట్స్ లభ్యత తక్కువగా ఉండడమే ప్రధాన కారణమని తాజా అధ్యయనం పేర్కొంటున్నది. ఆస్ట్రోసైటిక్ నియంత్రణతో ఎలుగుల్లో గమనించిన అభ్యాస లోపాలు మనుషులకు కూడా వరిస్తాయన్నది ఈ అధ్యయన సారాంశం. న్యూరాన్లు, గ్లియల్ కణాల మధ్య పరస్పర చర్యలపై ప్రయోగాత్మక పరిశీనలు సైతం ప్రాథమికంగా ఇలాంటి అభిప్రాయానికే వచ్చాయి. కాగా, ఆస్ట్రోసైట్స్, వాటి న్యూరోయాక్టివ్ ట్రాన్స్‌మీటర్లు మనిషి మెదడులో ఎలాంటి మార్పులు చెందుతాయి, జ్ఞాపకశక్తిని, నేర్చుకునే సామర్థ్యాన్ని ఏ విధంగా నియంత్రిస్తాయన్నది ప్రశ్న. సమస్యకు కారణాలను తెలుసుకున్న శాస్త్రవేత్తలు, ఇక పరిష్కారం దిశగా పరిశోధనలను ముమ్మరం చేయడం ఖాయం.

## విశ్వంలో 'కృష్ణ తారలు'



డార్క్ మేటర్ లేదా కృష్ణ పదార్థం గురించి ఖగోళ శాస్త్రవేత్తలు చాలాకాలంగా చెప్తునే ఉన్నారు. వాటి శక్తి, సమీపానికి వెళ్లిన నక్షత్రాలు లేదా గ్రహాల పరిస్థితిని వివరిస్తునే ఉన్నారు. హబుల్, వెబ్ వంటి టెలిస్కోప్‌లు ఇప్పుడు అంతరిక్ష శాస్త్రాన్ని కొత్తపుంతలు తొక్కిస్తున్నది. అవి సేకరించి పంపిన సమాచారంతో డార్క్ నక్షత్రాలు లేదా కృష్ణ తారల ఉనికి తెలిసింది. డార్క్ మేటర్ ద్వారా ఈ పేలిపోయే కృష్ణ తారలు రూపొందుతాయని లివర్‌పూల్ జాన్ మూర్స్ విశ్వవిద్యాలయ పరిశోధకులు అంచనా వేస్తున్నారు. నిజానికి డార్క్ మేటర్ గురించి శాస్త్రవేత్తలు ఎన్ని వివరాలు అందిస్తున్నా, అలాంటి పదార్థమేమైనా ఉందా? అనే ప్రశ్నకు అవుననిగానీ, లేదనిగానీ సమాధానం ఇవ్వలేం. ఎందుకంటే, దశాబ్దాలుగా కృష్ణ పదార్థం అనేది ఖగోళ శాస్త్రవేత్తలు గుర్తించలేకపదోతున్న ఓ 'దెయ్యం పదార్థం'. దీని ఉనికిని ఊహించగలుగుతున్నారే తప్ప, ప్రత్యక్షంగా నిర్ధారించలేకపోతున్నారు. అయినప్పటికీ, విశ్వంలోని నక్షత్రాలు, గెలాక్సీలపై ఇది అపారమైన ప్రభావం చూపుతుందని వాటి చలన తీరుతెన్నులను మూర్స్ యూనివర్సిటీ పరిశోధకులు తమ అధ్యయనంలో గుర్తించారు. వారి తాజా నివేదికను అనుసరించి, దీని గురుత్వాకర్షణ శక్తి ఎంత బలంగా ఉంటుందంటే, సమీపంలోకి వచ్చే నక్షత్రాలు, గెలాక్సీలను ఆకర్షిస్తుంది. చివరికి వాటి కక్షలపైన కూడా ప్రభావం చూపుతుంది. ఇంతటి శక్తివంతమైన డార్క్ మేటర్‌తో ఏర్పడిన కృష్ణ తారలు లేదా డార్క్ స్టార్స్‌కు పేలిపోయే గుణం ఎక్కువ. వీటి విస్ఫోటనాలు గెలాక్సీల్లో విపరీతమైన మార్పులకు కారణమవుతాయి.విశ్వంలో ప్రతి నక్షత్రం లేదా గెలాక్సీల అక్షాంశాలు చాలా పొందికగానూ, దగ్గరగానూ ప్యాక్ చేసినట్టు ఉంటాయని ఖగోళ పరిశోధకుల అధ్యయనాలు చెప్తున్నాయి. అవి వింతగా ప్రవర్తించినప్పటికీ, సమష్టిగా ఒక తరంగంలా పని చేస్తాయి. అణువులు, కణాల మైక్రోవరల్డ్‌ను నియంత్రించే సిద్ధాంతం క్వాంటం మెకానిక్స్ నియమాల ప్రకారం, ఊహించని రీతిలో మార్పులకు లోనయ్యే 'బోస్ ఐన్‌స్టీన్ కండెన్సేట్' ఒక్కోసారి నక్షత్రాల ఏర్పాటుకు అనువుగా మారవచ్చు. ఆ పరిస్థితుల్లో ఏర్పడిన కృష్ణ తారలను శాస్త్రవేత్తలు గుర్తించడంతో, ఖగోళ శాస్త్రంలో కొత్త అధ్యయనానికి తెరలేచింది. డార్క్ మేటర్‌తోపాటు ఇప్పుడు డార్క్‌స్టార్స్ అంశం కూడా శాస్త్రవేత్తల మేధోశక్తికి సవాళ్లు విసరడం ఖాయం.

## దెబ్బతిన్న గియా రక్షణ కవచం

యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ (ఇఎస్ఎ) ప్రయోగిచిన గియా అంతరిక్ష నౌక, ఏకంగా బిలియన్ నక్షత్రాలను మ్యాపింగ్ చేయాలన్న తన లక్ష్యాన్ని అందుకోవడంలో కొన్ని ఇబ్బందులు ఎదురయ్యాయి. ఐఎస్ఎ తాజా ప్రకటనను అనుసరించి, భూమికి, సూర్యుడికి మధ్యన ఉన్న లాగ్రాంజ్ పాయింట్2 (ఎల్2) వద్ద ఈ అంతరిక్ష నౌక తన ప్రయోగాలను కొనసాగిస్తున్నది. భూమికి 1.5 మిలియన్ కిలోమీటర్ల దూరంలో ఉన్నప్పటికీ, గి యా అంతరిక్ష నౌక ఇప్పటి వరకూ పలు ప్రమాదాలను సమర్థంగా ఎదుర్కోంది. ఉల్కలు, గ్రహశకలాలతో సంభవించే ప్రమాదాల వల్ల కొన్ని సందర్భాల్లో వ్యోమ నౌకల సున్నితమైన విభాగాలు, ప్రత్యేకించి సెన్సార్లు దెబ్బతింటాయి. ఆ సమస్యలను అధిమిస్తూ, నక్షత్రాల మ్యాపింగ్‌పై దృష్టి కేంద్రీకరించిన గియాకు ఇటీవలే హైస్పీడ్ మైక్రోమీటరాయిడ్ వల్ల సమస్య ఉత్పన్నమైంది. ఇసుక రేణువుకంటే చిన్నదైనా ఆ మైక్రో మీటరాయిడ్ తలగడంతో, అత్యంత సూక్ష్మ మైన గియా రక్ష ణ కవచం దెబ్బతిన్నది. ఫలితంగా అపరిమితమైన సూర్యకాంతిని గియా అనుమతిస్తున్నది. ఈ లోపాన్ని సరిదిద్దడానికి శాస్త్రవేత్తలు ప్రయత్నిస్తున్నప్పటికీ, అవి ఎంతవరకూ ఫలప్రదమవుతాయన్నది అనుమానంగానే ఉంది. రోదశిలో సుమారు దశాబ్దకాలంగా పనిచేస్తున్న గియాకు ఈ ఏడాది మే మాసంలో చార్జి కపుల్ పరికరం (సిసిడి) సమస్య ఎదురైంది. నక్షత్ర గుర్తింపును ధ్రువీకరించే సాంకేతికతకు అవరోధం ఏర్పడింది. సాధారణ పరిస్థితుల్లో గియా ప్రతి రోజూ 25 గిగాబైట్లకుపైగా డేటాను పంపుతుంది. ఇప్పుడు కొత్త సమస్య తలెత్తడంతో, గియా నుంచి ఎంతవరకూ ధ్రువీకరించిన సమాచారాన్ని పొందడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ వ్యోమనౌక సాంకేతిక సమస్యల నుంచి బయటపడి, నక్షత్రాల మ్యాపింగ్‌ను పూర్తి చేస్తే, ఖగోళ శాస్త్రంలో ఒక కొత్త అధ్యాయం ప్రారంభమవుతుంది.



**బిఎస్ఎస్ మైత్రేయి**

# మతం మత్తు వికటిస్తోంది!

వెనుకటికి ఎవడో, 'పిచ్చి తలకెక్కిందంటే తలకు రోకలి చుట్టమన్నాడ'ట. అలాగే ఉంది కొందరు బిజెపి నాయకుల పరిస్థితి. మొన్నటి లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ ఓటమిని జీర్ణించుకోలేకపోతున్నారు. ఎన్నికల్లో కక్కిన ముస్లిం వ్యతిరేక విషం చాలలేదన్నట్లు – ముస్లింలు తమ పార్టీకి ఓటు చేయకపోవటమే తమ పార్టీ పరాజయానికి మూలంగా భావించి ఇప్పటికీ వారిపై విషం గ్రక్కుతున్నారు. ముస్లింలకు మనం ఏమి చేశాం, ఎందుకు దూరం చేసుకున్నాం అనే ఆత్మపరిశీలన లేకుండా నిందిస్తున్నారు. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడు సువేందు అధికారి (ఇతని మూలాలు ఆర్ఎస్ఎస్‌లో లేవు. తృణమూల్ కాంగ్రెస్ నుంచి జంప్ జిలానీ) ఏమన్నారంటే – బిజెపి మైనారిటీ సెల్ రద్దు చేయాలి. సబ్ కా సాత్, సబ్ కా వికాస్ (అందరితో, అందరి అభివృద్ధి కోసం) నినాదం విడనాడాలి. నేను వారికోసం పనిచేయను. ఎవరు మనతో ఉంటే వారితోనే మనం అనే కొత్త నినాదం ఇచ్చారు. ప.బెంగాల్‌లో బిజెపి పరాజయాలనుండి ఉత్పన్నమైన నిరాశ, నిస్పృహ ఇది. ముస్లింలు తమకు ఓటు చేయలేదన్నది ఆయన నిశ్చితాభిప్రాయం. బిజెపి కేంద్ర నాయకులు నష్టనివారణ చర్యగా వెంటనే ఆయన అభిప్రాయాన్ని ఖండించారు. పార్టీ పంథాకు వ్యతిరేకంగా మాట్లాడినందుకు మందలించారు. లోక్‌సభ ఫలితాలేకాదు, గతవారం ప్రకటించిన నాలుగు ఉప ఎన్నికల ఫలితాలు కూడా తృణమూల్‌ను శిఖరంపై ఉంచాయి. సువేందు ఆశ తుస్సుమంది. ఆడలేక మద్దెల ఓడన్నట్లు ముస్లింలపై పడ్డారు.

ప్రజాపక్షం
21-07-2024, ఆదివారం

ఈశాన్య రాష్ట్రాల్లో బిజెపికి తిరుగులేని నాయకుడిగా విర్రవీగుతూ వచ్చిన అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ వెలుగు లోక్‌సభ ఎన్నికల్లో మసకబారింది. ముఖ్యంగా ఆదివాసీ తెగలు చాలామేరకు దూరమయ్యారు. మణిపూర్‌లో చల్లారని జాతి కలహం బిజెపి పరువు తీసింది. అసోంలో తన ఆధిపత్యానికి ఎసరు వస్తుందని భయపడుతున్నట్లున్నాడు శర్మ. అందుకే ముస్లిం ఫోబియా రేకెత్తిస్తున్నారు. అసోంలో 2070 నాటికి ముస్లింలు మెజారిటీ అవుతారని అస్సామీ హిందువులను భయపెట్టి పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారు. వారి అధినేత ప్రధాని నరేంద్రమోదీ హిందువుల్లో ముస్లిం భయాన్ని ఎంతగా రెచ్చగొట్టినా అరిగిపోయిన గ్రామఫోను రికార్డులాంటి ఆరోపణలను ప్రజలు తిరస్కరించిన విషయాన్ని శర్మ మరిచిపోకూడదు.

ఇక అతిపెద్ద రాష్ట్రం ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ లోక్‌సభ ఎన్నికల దెబ్బతో డిఫెన్స్‌లో పడ్డారు. తనకు ప్రచారంలో ప్రాధాన్యం ఇవ్వకపోవటం, మోదీ తనను చూచి ఓటేయమని కోరినందున ఎన్నికల ఫలితం ఆయనకే దక్కుతుందనుకున్నారు. అయితే నష్టఫలితం రావటంతో అసమ్మతివర్గం ఢిల్లీనుంచి లక్నోదాకా ఆయనపై దాడి చేస్తున్నారు. రానున్న 10 అసెంబ్లీ ఉప ఎన్నికల ఫలితాలు ఆయన భవిష్యత్‌ను నిర్ణయి స్తాయి. అది గ్రహించిన యోగి మత విభజననే ఆశ్రయిస్తున్నారు. సోమవారం ప్రారంభమై ఆగస్టు 2 వరకు సాగే హిందూ మత విశ్వాస సంబంధమైన కాన్వార్ యాత్ర సాగే మార్గం పొడవునా భోజన, తినుబండారాల దుకాణాల యజమానులు తమ దుకాణాల బోర్డుపై దాని యజమానిపేరు, ఫోన్ నెంబరు వేయాలని, ఉద్యోగుల పేర్లు ప్రదర్శించాలని ముజఫర్ నగర్ పోలీసులు జారీ చేసిన ఆదేశంపై విమర్శలు వెల్లువెత్తగా వారు దాన్ని ఐచ్ఛికంగా మార్చారు. అయితే ముఖ్యమంత్రి యోగి ఆ ఆదేశాన్ని రాష్ట్ర పరివ్యాప్తం చేశారు. దీని వెనుకనున్న దురుద్దేశం – దుకాణాల యజమానుల పేర్లనుబట్టి ముస్లింల వ్యాపార సంస్థను కనుగొనటం, యాత్రిక హిందువులు వాటివద్దకు వెళ్లకుండా నిరోధించటం. యోగి ఆదేశాన్ని ఎన్‌డిఎ భాగస్వాములు జెడి(యు), లోక్‌జనశక్తి పార్టీ, ఆర్ఎల్‌డి ఖండించాయి. కాగా ఉత్తరాఖండ్ బిజెపి ప్రభుత్వం మాత్రం యోగి ఉత్తర్వును అనుసరిస్తున్నది. సాధారణ రోజుల్లోనే కొన్ని నగరాల్లో హిందుత్వ శక్తులు ముస్లిం దుకాణాలపై యజమాని పేరు రాయించి హిందువులు ఆ దుకాణాలకు వెళ్లకుండా ముస్లింల వ్యాపారాన్ని దెబ్బతీస్తున్నారు. వారి ఓట్లెలా ఆశిస్తారు.

# రూ.2లక్షల రుణమాఫీ చరిత్రాత్మకం

తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 2023 ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం మేరకు రూ.2లక్షల రుణమాఫీ అమలుకు శ్రీకారం చుట్టింది.18 జులై 2024 నుండి మూడు విడుతలుగా రైతు ఖాతాలో జమ చేస్తున్నట్లు,తొలి విడుత రూ. ఒక లక్ష వరకు, రెండవ విడుత జులై నెల ఆఖరికి రూ. లక్షన్నర, మూడవ విడుత ఆగస్టు 15 వరకు రూ. 2 లక్షలు, మొత్తం 40 లక్షల మంది రైతులకు రూ. 31వేల కోట్లు రుణమాఫీ చేస్తున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత రెడ్డి గారు మొదటిదఫా రూ.6.100 వేల కోట్లు, 11 లక్షల మంది రైతుల ఖాతాలో జమ చేస్తూ ప్రకటించారు. ఇంకా రూ.25 వేల కోట్లు రాష్ట్ర ప్రభుత్వం సర్దుబాటు చేయాల్సియుంది. దీనితో రాష్ట్రవ్యాపితంగా రైతుల్లో హర్షాతిరేకాలు.. పల్లెల్లో సంబరాలు వెల్లివిరుస్తున్నాయి.

**రైతే దేశానికి వెన్నెముక :**

రైతు లేనిదే రాజ్యం లేదు! రైతే దేశానికి వెన్నెముక! రైతు సంక్షేమమే దేశ సంక్షేమం.. అని పాలకులు వేదికలెక్కి రైతును తెగ పొగుడుతారు. భారతదేశం పూర్తిగా వ్యవసాయక దేశం.75 శాతం గ్రామీణ ప్రజానీకం వ్యవసాయం దాని అనుబంధ వృత్తుల పై ఆధారపడి జీవిస్తున్నారు. వీరిలో 30% మంది వ్యవసాయ కూలీలు, 30% మేరా పేద రైతులు. వ్యవసాయంపై ఆధారపడి జీవితం గడుపుతున్నారు. దేశంలో 70 శాతం మందికి జీవనోపాధిగా ఉన్న వ్యవసాయం సాగునీరు లేక, ప్రకృతి వైపరీత్యాలను తట్టుకుంటూ పంటలు పండిస్తూ దేశ జనాభాకు ఆహారం అందిస్తున్నారు.వీరికి ఎంత మేరకు సహాయం అందిస్తే అంత మంచిదని.. మేధావులనుండి వివిధ వర్గాలనుంచి అభిప్రాయాలు వెల్లువెత్తుతున్నాయి..

**నిరాదరణకు గురౌతున్న రైతన్నలు :**

ప్రపంచీకరణ విధానాలు శరవేగంగా అమలవుతుండటంతో దీని ప్రభావం వ్యవసాయ రంగంపై పడింది. నేడు వ్యవసాయం రైతులకు లాభసాటి కాకుండా పోయింది. ఆరుగాలం కష్టించి పంట పండించిన అన్నదాత స్థితి దీనావస్థకు చేరింది. కోట్లాది మందికి ఉపాధి కల్పిస్తూ దేశ ప్రజలకు ఆహారాన్ని అందిస్తున్న రైతాంగం దుర్భర పరిస్థితులు వర్ణనాతీతం. ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలు రైతుల పాలిటీ ఉరితాళ్లవుతున్నాయి. పెట్టిన పెట్టుబడులు కూడా రావడంలేదని, వర్షాభావంతో పంట ఎండిపోతుంటే, రైతుది దిక్కుతోచని స్థితి. తెలంగాణ రాష్ట్రంలో వరి పంట తర్వాత అతి ఎక్కువగా వేసేది ప్రత్తి పంట. వ్యవసాయ పెట్టుబడులు రోజురోజుకు పెరుగుతున్నాయి. వీటికి తోడు ప్రకృతి వైపరీత్యాలు అనావృష్టి, అతి వృష్టి దిగుబడులపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతున్నాయి. కరువులు, ప్రకృతి సహకరించక పంటలు దెబ్బతింటు, కాస్తో కూస్తో పండించిన గిట్టుబాటు ధరలు లేక అప్పుల పాలవుతూ ఉరి తాళ్లు బిగించుకుంటున్నారు. 2014–2023 మధ్యకాలంలో పదివేల మందికి పైగా రైతులు ఆత్మహత్యలకు, ఆకలి చావులకు పాల్పడినారు. 10 మందికి



అన్నం పెట్టే రైతు నేడు వ్యవసాయం వదులుకొని హైదరాబాద్, ముంబయి లాంటి నగరాల్లో అడ్డ కూలీలుగా మారుతున్న పరిస్థితులు చూస్తున్నాం. పంటలకు కనీస మద్దతు ధర, మార్కెటింగ్ సౌకర్యం, వ్యవసాయ ఉపకరణాలకు సబ్సిడీ అందించటం, పంటరుణాలు పావుల వడ్డీకే ఇవ్వాలని, స్వామినాథన్ కమిషన్ రికమండేషన్. కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన రైతు వ్యతిరేక చట్టాలను ఉపసంహరించుకోవాలని.. దేశవ్యాప్తంగా కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రాజధాని ఢిల్లీతో పాటు దేశ వ్యాప్తంగా ఆందోళన జరుగుతున్న విషయం తెలిసిందే. కేంద్రప్రభుత్వం రైతుల ఆందోళనలు పక్కత్రోవ పట్టించే విధంగా వ్యవహరిస్తూ వారి పైన అక్రమ కేసులు బనాయిస్తున్నది.

**రైతులకు గతం ప్రభుత్వం చేసిన సహాయం :**

గతంలో రైతు ఉద్యమాలకు తలవొగ్గిన ప్రభుత్వాలు, రైతాంగాన్ని ఆదుకొనుటకు పంటలు ఇన్సూరెన్సు, ఎరువులు, వ్యవసాయ పరకారికరాలపై సబ్సిడీలు వగైరా చర్యలు చేపట్టినప్పటికీ అవి కన్నీటి తుడుపుగానే మిగిలిపోయాయి.రైతులు అప్పుల ఊబిలో కూరుకొనిపోతున్న నేపథ్యంలో వారిని విముక్తి చేయాలని రైతు ఉద్యమాలకు తలవంచిన ప్రభుత్వము–2008లో ఆనాటి యూపీఏ ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఒకేసారి 3.73 కోట్ల మంది రైతులకు రూ. 72 వేల కోట్ల వ్యవసాయ రుణాలను మాఫీ చేసిన విషయం తెలిసిందే. అదే విధంగా రాష్ట్రంలో ఆనాటి ముఖ్యమంత్రి వై యస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం కొంత మేరకు రుణాలు మాఫీ చేసింది.

**రాష్ట్రంలో బిఆరెఎస్ ప్రభుత్వం రుణమాఫీ :**

తెలంగాణ ఉద్యమ నేపథ్యంలో అధికారంలోనికి వచ్చిన కెసిఆర్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రూ.లక్ష రుణ మాఫీని 2014 నుండి 2023 వరకు 9 సం.రాలలో పలు దఫాలుగా మాఫీ చేసింది కేవలం రూ.28వేల కోట్లు మాత్రమే. ఒకేసారి చేయకపోవడంతో రుణమాఫీలో జాప్యం కారణంగా వడ్డీలకు వడ్డీలు పెరిగిపోయాయి. వారి కేటగిరి మారింది. లక్షలోపు తీసుకున్నవారు కొందరు లక్షన్నర కేటగిరీకు, మరికొందరు రెండు లక్షల కేటగిరి లోకి వెళ్లిపోయారు. రైతులు అప్పుల పాలైన సంఘటనలు ఉన్నాయి. రుణాలు మాఫీ అవుతాయని ఆశతో ఎదురుచూస్తు.. నేడు ఈ ప్రభుత్వమన్నా మాఫీచేయాలని కోరుకుంటున్నారు.

**రుణ మాఫీ పై ప్రతిపక్షాలు విమర్శలు:**

ప్రస్తుత రుణమాఫీపై జిఒలో ఒకే కుటుంబమని, రేషన్ కార్డు ఉండాలని, అధిక ఆదాయం ఉన్నటువంటి ప్రభుత్వ ఉద్యోగులకు ఆదాయపు పన్ను చెల్లించేవారికి, గోల్డ్ లోన్, ఎల్ టి లోన్, యంటిలోన్ వారికి వర్తించదని, పంట రుణాలకు మాత్రమే అది 2018, డిసెంబర్ 12 నుండి 2023 డిసెంబర్ 9 మధ్యలో తీసుకున్న వారికి మాత్రమే రుణమాఫీ ఉంటుందని నిబంధనల్లో పేర్కొనడం జరిగింది. దీనిపై బిజెపి, బీఆర్ఎస్ నాయకులు రైతాంగంలో కొంత కన్ఫ్యూజన్ క్రియేట్ చేస్తున్నారు.2017–18లో తీసుకున్నావారికీ, కుటుంబ సభ్యులందరికి, రిషెడ్యూల్ చేసుకున్నవారికి, భూములు పెట్టి తిసుకున్న వారికీ, చిన్న ఉద్యోగులకు, రేషన్ కార్డులేకున్నా అందరికి రుణమాఫీ వర్తింప చేయాలని డిమాండు చేస్తున్నారు. ఇది అసమంజసం అనిపిస్తోంది.

**రైతు భరోసాకు విధానాలు రూపొందించి అమలు**

రైతన్నల కళ్ళల్లో ఆనందం చూడటానికి ఎంత భారమైన మా ప్రభుత్వం భరిస్తుందని, గత ప్రభుత్వం రూ. 7 లక్షల కోట్ల అప్పులు భారం మోపింది. ఇప్పుడు రూ.70 వేల కోట్లు సంవత్సరానికి వడ్డీలకే కట్టాల్సిన పరిస్థితి ఉందని.. అయినా రైతులను ఆదుకోవటానికి ఎంత ఖర్చుకైనా సిద్ధంగా ఉన్నామని, అదేవిధంగా రేషన్ కార్డులు లేని రైతులకు కూడా రుణమాఫీ జరుగుతుందని.. త్వరలోనే పంటల బీమా పథకానికి రూపకల్పన చేసి ప్రభుత్వమే భీమా డబ్బులు చెల్లించి అమలు చేస్తామని, రైత్ భరోసాపై రైతుల సూచనలు తీసుకొని విధానపరమైన నిర్ణయం తీసుకుని అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఏదైనా సంశయాలు ఉంటే రైతులు వ్యవసాయ అధికారిని,జిల్లా కలెక్టర్లను, గ్రీవెన్స్ సెల్ లో సంప్రదించాలని ఆదేశించింది. ఏ ఒక్క రైతు అయోమయం కావద్దని, రైతులకు సామాన్య ప్రజలకు అర్థమయ్యేటట్లు తెలుగులోనే జీవో జారీ చేయడం జరిగింది. రాజకీయ దృక్కోణంలో కాకుండా సంక్షేమం దృష్టితో ఆలోచించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

**పరిశీలకుడు**

# సత్సంకల్పం, నిబద్ధత

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృతంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఏడు నెలలకాలంలో పరిపాలనపై పట్టుసాధించే దిశగా ఇటీవల వడివడిగా అడుగులు వేస్తోంది. గత ప్రభుత్వంలో తమకు అనుకూలమైన అధికారులను అనేక సంవత్సరాల తరబడి ఒకే డిపార్ట్‌మెంట్ లలో కొనసాగించారు. అలాగే ఆ ప్రభుత్వ కరుణ లేని వారు మాత్రం లూప్ లైన్‌లో అనేక ఏళ్ళు కొనసాగి ప్రధాన స్రవంతిలో లేకుండా పోయారు. దీంతో రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి ఆరంభంలో అధికార యంత్రాంగం నుండి ఇబ్బందులు కలిగాయి. పాతుకుపోయిన యంత్రాంగం అంత త్వరగా నూతన పాలకులకు అనుగుణంగా అడుగులు వేయకుండా, పాత వాసనలతోనే కొనసాగింది. ఒక దశలో పరిపాలన సవ్యంగా లేదనే భావన కూడా కనిపించింది. మధ్యలో లోక్‌సభ ఎన్నికలు మూడు నెలలు తినేయడం ఈ ప్రభుత్వానికి కొంత నష్టం కలిగించింది. సాధారణ పరిపాలన పూర్తవగానే రాజకీయ సుస్థిరత కోసం వలసలను ప్రోత్సహిస్తూ, ఇటీవల పరిపాలనపై పట్టు బిగిస్తున్న సంకేతాలు వెలువడుతున్నాయి. అందులో భాగంగానే భారీగా కలెక్టర్‌లు, ఐఎఎస్, ఐపిఎస్ అధికారుల మార్పులు జరిగాయి. పోలీసు పోస్టింగులు కూడా పూర్తయ్యాయి. ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల బదిలీలతో పాటు సాధారణ బదిలీలను కూడా ఈ ప్రభుత్వం చేపట్టింది. గతంలో స్పౌజ్ ట్రాన్స్‌ఫర్‌లకు సంబంధించి జిఒ 317 అమలుపై బిఆర్ఎస్ ప్రభుత్వంపై మహిళా ఉపాధ్యాయులు, వారి పిల్లలు పోరాటం చేసినా కనికరించలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆ అంశంపై ఒక త్రిసభ్య కమిటీ వేసి, సమస్య మూలల్లోకి వెళ్ళి వారిని పరిష్కరించేందుకు మంత్రిగా పనిచేసిన ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి.చిన్నారెడ్డి, ప్రొఫెసర్ కోదండరామ్‌లకు అప్పగించడంతో, వారు చిక్కుముడిని కొద్ది కొద్దిగా విప్పుతుండడంతో ఆ వర్గంలో సానుకూలత నెలకొంది. గత ప్రభుత్వంలో కీలక పాత్ర పోషించిన కీలక స్థానాలలోని కీలక అధికారులు మొదట్లో మొరాయించినప్పటికీ, ఇప్పుడు ప్రభుత్వానికి అనుగుణంగా తమను సరి చేసుకుంటున్నారు.

**నిరుద్యోగులను శాంతింపజేసే చర్యలు**

గ్రూప్–1 మెయిన్స్‌కు 1:50 కు బదులు 1:100 నిష్పత్తిలో క్వాలిఫై చేయాలనే డిమాండ్‌పై నిరుద్యోగులలో కొంత అలజడి నెలకొంది. దానికి ప్రతిపక్ష బిఆర్ఎస్ తోడై ప్రభుత్వ వ్యతిరేకతగా మార్చేందుకు తీవ్రంగా ప్రయత్నించింది. ఒకవైపు జాబ్ క్యాలెండర్ ఏమైందని ప్రశ్నిస్తూనే, డిఎస్సి వాయిదా వేయాలని, గ్రూప్ 2 వాయిదా వేయాలని డిమాండ్ చేయటం చూస్తే నూతన ప్రభుత్వాన్ని ఇరుకున్న పెట్టే ప్రయత్నాలుగా స్పష్టమయ్యాయి. దీనిపై తొలుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొంత గట్టిగానే చెప్పినప్పటికీ, అవి ఎందుకు సాధ్యం కావో, ఈ డిమాండ్ల వెనుక కోచింగ్ సెంటర్ల పాత్ర గురించి వివరించినప్పటికీ నిరుద్యోగులలో కొంత అసంతృప్తి నెలకొంది. దీనిని గుర్తించిన ప్రభుత్వం వెంటనే దిద్దుబాటు చర్యలకు దిగి, ఒక అడుగు వెనక్కివేసి మరీ నిరుద్యోగులతో చర్చించి గ్రూప్ –2 వాయిదా వేయించింది. దీంతో వారికి ఉపశమనం లభించింది. అలాగే డిఎస్సి విషయంలో ప్రస్తుత డిఎస్సిని యథావిధిగా నిర్వహించుకుందామని, మరో ఆరు నెలలలోనే 6వేల పోస్టులతో మరో డిఎస్సి ఉంటుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పిన విషయం కూడా నిరుద్యోగులు శాంతించేలా పని చేసింది. కాంగ్రెస్ ఎంపి, విద్యార్థి నాయకులు స్వయంగా వెళ్ళి నిరుద్యోగులతో మాట్లాడారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలోనే జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తా

**రాజధాని సందడి**
**– బొమ్మగాని కిరణ్‌కుమార్**

మని, జూన్ 2న నోటిఫికేషన్లు ఇచ్చి డిసెబర్ 9న నియామకాలు పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటామని స్వయంగా ముఖ్యమంత్రి సి.ఎం.రేవంత్‌రెడ్డి ప్రకటించారు. అంతేగాకుండా నిరుద్యోగుల బాధలు అర్థం చేసుకోగలమని కూడా చెప్పడంతో నిరుద్యోగులు పునరాలోచనలో పడి వెనక్కి తగ్గారు. ఒక దశలో నిరుద్యోగుల విషయంలో అగ్నికి ఆజ్యం పోసేలా వ్యవహరించిన బిఆర్ఎస్ విజయం సాధించినట్లే కనిపించినప్పటికీ, చివరకు ప్రభుత్వ చర్యలు ఫలించాయి. అలాగే విద్యావ్యవస్థను సమూలంగా మార్చేందుకు విద్యాకమిషన్ ఏర్పాటు చేస్తామని చెప్పడం కూడా ప్రభుత్వ చిత్తశుద్ధిని వెల్లడిస్తోంది.

**మాస్టర్ స్ట్రోక్ రైతు రుణమాఫీ**

రైతులకు ఒకేసారి రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ వరంగల్ డిక్లరేషన్‌లో ప్రకటించిన హామీని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆరు నెలల అతి తక్కువ సమయంలోనే అమలు చేస్తుండడం ద్వారా రికార్డు సృష్టించింది. సుమారు రూ.31వేల కోట్లను రైతుల ఖాతాలోకి వేస్తుండడంతో వ్యవసాయదారులలో హర్షాతిరేకాలు వెల్లువెత్తాయి. మూడు దశల్లో ఆగస్టు 15 లోగా రుణమాఫీ చేస్తానని ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ దిశగా తొలి దశలో రూ.లక్ష లోపు రుణాలను మాఫీ చేస్తూ గురువారం నాటి సాయంత్రం రైతుల ఖాతాల్లో రూ.6వేల కోట్లు జమ చేశారు. ఈ నెలాఖరులో లక్షన్నర, ఆగస్టు రెండవ వారంలో చివరి విడతగా రూ.2 లక్షల రుణాలకు కాంగ్రెస్ ప్రభుత్వం శుభం కార్డు వేయనుంది. ఖజానా అప్పుల కుప్పగా మారినప్పటికీ ఇచ్చిన మాట ప్రకారం ఒకే విడతలో రూ.2లక్షల రుణమాఫీ చేయడం ద్వారా ఇటీవల తక్కువ కాలంలో దేశంలోనే మాట నిలుపుకున్న ఘనత సాధించింది. ఈ వారం బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానుండడంతో మంత్రులంతా ఉరకలు, పరుగులు మీద తమ శాఖలకు సంబంధించిన సమీక్షలు చేసి, నిధుల అవసరంపై దృష్టి సారించారు.

**రేవంత్ మార్కు చర్యలు**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన మార్కు పరిపాలన చూపించడంలో భాగంగా ఆయన కలల ప్రాజెక్టులను సాకారం చేసేందుకు అధికార యంత్రాంగాన్ని ఉరకలెత్తిస్తున్నారు. రాష్ట్రంలో వేగంగా విస్తరించిన మాదక ద్రవ్యాల జాడ్యాన్ని కూకటి వేళ్ళతో పెకలించేందుకు ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసిన ఫలితం కనిపిస్తుంది. ఇటీవల పెద్ద ఎత్తున బైట పడుతున్న డ్రగ్స్ వ్యవహారాలు, పెద్ద తలకాయలు ఈ విషయాన్ని రూఢీ చేస్తున్నవి. అలాగే యువతకు ఉపాధి అవకాశాలను పెంపొందించే లక్ష్యంతో స్కిల్డ్ యూనివర్సిటీ ఏర్పాటుకు కూడా ఆగమేఘాల మీద చర్యలు తీసుకుంటున్నారు. హైదరాబాద్ పరిధిలో ప్రభుత్వ ఆస్తులను, పార్కులను కాపాడేందుకు హైడ్రా పేరుతో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసి, దానికి స్వయంగా ముఖ్యమంత్రే చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు.

మూసీ నది తీరం పొడవునా ఆధునీకరణతో పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దే ప్రణాళికలను సిద్ధం చేసి, పిపిపి మోడ్‌లో ప్రభుత్వంపై భారం పడకుండా, దానిపై నుండి ఆదాయం వచ్చేలా అడుగులు వేయిస్తున్నారు. తన ఆలోచనలకు అనుగుణంగా యంత్రాంగాన్ని రూపొందించేందుకు ఇప్పటికే ప్రభుత్వ శాఖల కార్యదర్శులతో, జిల్లా కలెక్టర్‌లు, ఎస్‌పిలతో వేర్వేరుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశాలు ఏర్పాటు చేసి దిశా నిర్దేశం చేయడం ద్వారా, వారికి ఆయన మనోగతమేమిటో అవగతమయ్యేలా చేశారు. పాతుకపోయిన గత ప్రభుత్వ తాలూకు వాసనలను అధికారులు వదిలేసి, కొత్త ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణం ముందుకు సాగాల్సిన సమయం ఆసన్నమైంది. మొత్తానికి బడ్జెట్ సమావేశాలలో ఆరు గ్యారెంటీలపై మరో అడుగు ముందుకువేసి, అమలు చేసే పట్టుదలతో ప్రభుత్వం ఉంది.

## మెరుగైన వైద్యం మా బాధ్యత

ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** ప్రతి పేదవానికి మెరుగైన వైద్యం అందించడమే మా ప్రభుత్వ బాధ్యతని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు. శనివారం హైదరాబాదులోని ఆయన నివాసంలో మండలంలోని పెద్దరావులపల్లి గ్రామానికి చెందిన పాల లక్ష్మి నర్సిరెడ్డికి పేరున అత్యవసర చికత్స నిమిత్తం మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు రూ 2.50 లక్షలను బాధిత కుటుంబ సభ్యుల తరపున ఆయన పాల నర్సిరెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటీసి చిలుక బుచ్చయ, గ్రామ శాఖ అధ్యక్షుడు మోతే బాలు, యూత్ కాంగ్రెస్ ఉపా అధ్యక్షుడు వర్కలా బాలుచందర్, చేగురి ప్రభాకర్, కందల కృష్ణ, జడల శివ,గురల గణేష్, ఏనుగు సుదర్శనరెడ్డి మాజీ సర్పంచ్ కొమ్ముబిక్షపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మూసీ ప్రాజెక్టును సందర్శించిన కలెక్టర్



**ప్రజాపక్షం/సూర్యాపేట రూరల్:** జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ శనివారం మండల పరిధిలోని మూసీ ప్రాజెక్టును సందర్శించారు. ప్రాజెక్టు లో నీటి నిల్వ, సామర్థ్యాన్ని, గేట్ల పనితీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ ఎగువ నుండి వరద నీరు భారీగా వచ్చి చేరుతుండడంతో అధికారులు పరివాహక ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. తహసీల్దార్ శ్యాం సుందర్ రెడ్డి, ఇరిగేషన్ డిఇ వేణుగోపాల్, ఏఈ ఉదయ్ కుమార్‌లు ఉన్నారు.

**టేకుమట్ల ప్రభుత్వ పాఠశాలల ఆకస్మిక తనిఖీ:** మండలంలోని టేకుమట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలను, అంగన్ వాడీ కేంద్రాలను జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంగన్‌వాడీ కేంద్రంలో భోజనం, ఆహార పదార్థాలను పరిశీలించారు. విద్యార్థులకు మెను ప్రకారం మంచి ఆహారంతో పాటు నాణ్యమైన విద్యబోధన అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విధుల పట్ల నిబద్ధతతో పని చేయాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి అంటు వ్యాధులు ప్రభలకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

## కేసుల సత్వర పరిష్కారానికి కృషి

జిల్లా ప్రధాన న్యాయమూర్తి గోవర్ధన్‌రెడ్డి



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్ :** కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. శనివారం జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత తొలిసారిగా హుజూర్‌నగర్ న్యాయస్థానాన్ని సందర్శించిన సందర్భంగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా కోర్టులో నెలకొన్న ప్రధాన సమస్యల పరిష్కారానికి కృషి ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో 8 వేలకు పైగా కేసులు పెండింగ్‌లో ఉన్నాయని ఒకే న్యాయమూర్తి ఇన్ని కేసులను పరిష్కరించడం ఇబ్బందికరంగా ఉంటుందన్నారు. కక్షిదారులకు కాలయాపన జరగడంతో పాటు సత్వర న్యాయం అందుబాటులో ఉండదన్నారు.దీనిని దృష్టిలో ఉంచుకుని హుజూర్‌నగర్‌కు మరో అదనపు జూనియర్ సివిల్ కోర్టు మంజూరీ కోసం హైకోర్టుకు ప్రతిపాదనలు పంపుతానన్నారు. మంజూరైన అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టును ఆగస్టు నెలలో హైకోర్టు న్యాయమూర్తులు ప్రారంభించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు.బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు సాముల రాంరెడ్డి,జక్కుల వీరయ్య, న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు,నెట్టె సత్యనారాయణ,అంబటి శ్రీనివాసరెడ్డి,శ్రీనివాసుల రవి కుమార్, జక్కుల నాగేశ్వరరావు, ఎం.ఎస్ రాఘవరావు, ధూళిపాళ శ్రీనివాసరావు,కొట్టు సురేష్,కమతం నాగార్జున, విజికె మూర్తి పాల్గొన్నారు.

## రైతుమేలు కోరేది కాంగ్రెస్సే: ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/చందంపేట :** నల్గొండ జిల్లా ఉమ్మడి చందంపేట మండల కేంద్రంలో పార్టీ శ్రేణులు ఏర్పాటు చేసిన రైతు రుణమాఫీ సంబరాలలో పాల్గొని, పార్టీ శ్రేణులతో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్, పిఏసిఎస్ చైర్మన్ జాల నర్సింహారెడ్డి క్షీరాభిషేకం చేశారు. ఎంఎల్‌ఏ బాలునాయక్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ వ్యవసాయాన్ని పండుగలా మార్చి రైతులను రారాజుగా చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, ఆ క్రమంలో రూ. 2లక్షల రుణమాఫీ అమలు చేయడం ఓ చారిత్రాత్మక విజయం అని రైతు సంక్షేమ విధానాల్లో ఓ గొప్ప కార్యక్రమంగా యావత్ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. అనంతరం పిఏసిఎస్ జాల నర్సింహారెడ్డి మాట్లాడుతూ రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యంఅని చందంపేట మండలం ఎంఎల్‌ఏ బాలునాయక్ ఆధ్వర్యంలో గతంలో అభివృద్ధి జరిగిందని మళ్ళీ ఆయన ఆధ్వర్యంలోనే ప్రతి గ్రామం అభివృద్ధి చెందుతుందని రైతులకు, పేద కుటుంబాలకు అండగా ఉండే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బద్యానాయక్, కృష్ణయ్య, మాజీ ఎంపిపి పార్వతి, బిక్కునాయక్, జెడ్పిటిసి బుజ్జి, బాలునాయక్, సిపిఐ కార్యదర్శి వెంకటయ్య, సర్వయ్య, హరికృష్ణ, సాదిక్, గోవిందు, మల్లయ్య, నజీర్, కొండల్, శంకర్, అనంతగిరి పాల్గొన్నారు.

## అహంకారపూరిత వ్యాఖ్యలు సరికాదు : బీర్ల ఐలయ్య

**ప్రజాపక్షం/భువనగిరి:** రాజ్ భవన్ కేటీఆర్ మాట్లాడిన మాటలపై ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తీవ్రంగా ఖండించారు. శనివారం యాదగిరిగుట్టలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బీర్ల ఐలయ్య మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులు గవర్నర్‌ను కలవడానికి సిగ్గుండాలన్నారు. అసలు గవర్నర్ వ్యవస్థ పై బీ ఆర్ఎస్ నాయకులకు నమ్మకం ఉందా.. అని ప్రశ్నించారు.? అధికారంలో ఉన్నప్పు డు గవర్నర్‌ను అనేక విధాలుగా కేసీఆర్ అవమానించి తీరు మండిపడ్డారు. రాజ్ భవన్ గేటు కూడా దాటకుండా గవర్నర్ ను అనేకసార్లు అగౌరవ పర్చారని. అలాం టి బీఆర్ఎస్ నేతలు ఇప్పుడు రాజ్యాంగాన్ని రక్షించాలని గవర్నర్ ఆశ్రయించడం సిగ్గు చేటన్నారు. తెలంగాణలో రా జ్యాంగంపై దాడి జరుగుతుందని బీఆర్ఎస్ నేతలంటున్నారని, తెలంగాణలో అంబేద్కర్ రాజ్యాంగాన్ని కాకుండా కల్వకుంట్ల రాజ్యాంగాన్ని అమలు చేసింది మీరు కాదా అని ప్రశ్నించారు.? రాజ్యాంగానికి ఏమాత్రం విలువ ఇవ్వకుండా నియంతృత్వ పాలన చేసినందుకే ప్రజలు తిరస్కరించినా ఇంకా సిగ్గు రాలేదన్నారు. రుణమాఫీతో రైతులంతా సంతోషంగా ఉంటే కల్వకుంట్ల కుటుంబం మాత్రం కడుపు మంట తో రగిలిపోతుందన్నారు. గవర్నర్ దగ్గరకు పోయినా రాష్ట్రపతి దగ్గరికి పోయినా బీఆర్ఎస్ నాయకుల తప్పుడు ప్రచారాన్ని ఎవరూ నమ్మరని, వారిపట్ల ఎలాంటి స్పం దన ఉండదన్నారు. ఈ మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అండెం సంజీవ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మదుసూధన్‌రెడ్డి పాల్గొన్నారు.

# త్వరలో ఆర్‌పిఎస్ బాండ్ల నిధులు విడుదల

**ఆర్‌టిసి ఉద్యోగుల బకాయిలకు విడతల వారీగా చెల్లిస్తాం**

**బస్‌భవన్‌లో ఆర్‌టిసి పనితీరుపై సమీక్షలో రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**



**ప్రజాపక్షం/హైదరాబాద్:** ఆర్‌టిసికి రాష్ట్రప్రభుత్వం సహాయసహకారాలను అందిస్తోందని, పెండింగ్‌లో ఆర్ పిఎస్ బాండ్లకు సంబంధించిన రూ.200 కోట్లను త్వరలోనే ప్రభుత్వం విడుదల చేస్తుందని రాష్ట్ర రవాణ, బిసి, సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. విడతల వారీగా ఆర్‌టిసి ఉద్యోగుల పెండింగ్ బకాయిలను చెల్లిస్తామని ప్రకటించారు. చెప్పారు. సంస్థను మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం తరఫున అన్ని రకాల చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇప్పటికే 2017కు సంబంధించిన పిఆర్‌సిని ప్రభుత్వం ప్రకటించిందని గుర్తుచేశారు.హైదరాబాద్ బస్‌భవన్‌లో శనివారం రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టిజిఎస్‌ఆర్‌టిసి) పనితీరుపై రాష్ట్ర రవాణ, బిసి, సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో సంస్థలోని అన్ని విభాగాల పనితీరు, మహాలక్ష్మి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్య పథకం అమలు, కొత్త బస్సుల కొనుగోలు, ఆర్థికపరమైన అంశాల గురించి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ఉన్నతాధికారులు మంత్రికివివరించారు.క్షేత్రస్థాయిలో విధులు నిర్వర్తిస్తోన్న కండక్టర్లు, డ్రైవర్లతో ఆన్‌లైన్‌లో సమావేశమయ్యారు. మహబూబాబాద్, హయత్ నగర్ 2, నిజామాబాద్2, ఆసిఫాబాద్, హుస్నాబాద్, నారాయణపేట, మిర్యాలగూడ, మధిర, సిద్దిపేట, సంగారెడ్డి డిపోలకు చెందిన సిబ్బందితో స్వయంగా ముచ్చటించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహాలక్ష్మి పథకంతో పెరిగిన రద్దీకి అనుగుణంగా కొత్త బస్సులను సహకారం అందించేందుకు ప్రభుత్వం సానుకూలంగా ఉందని మంత్రి చెప్పారు. మండల కేంద్రాల నుంచి జిల్లా కేంద్రాలకు, జిల్లా కేంద్రాల నుంచి హైదరాబాద్‌కు ఇప్పుడున్న సర్వీసుల కంటే మెరుగైన రవాణా సౌకర్యాలను ప్రయాణికులకు కల్పించాలని అధికారులను సూచించారు. దాదాపు 12 ఏళ్ల తర్వాత సంస్థలో 3035 పోస్టుల భర్తీకి ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని మంత్రి గుర్తు చేశారు. ఈ పోస్టులకు సంబంధించిన నియామక ప్రక్రియ ప్రస్తుతం కొనసాగుతోందని, జాబ్ కేలండర్ ప్రకారం ఆయా పోస్టులను వీలైనంత త్వరగా ప్రభుత్వం భర్తీ చేస్తుందని వివరించారు. కొత్త బస్సుల కొనుగోలుతో మరిన్ని ఉద్యోగాలు సంస్థకు అవసరమవుతాయని, అందుకు ప్రభుత్వానికి సంస్థ ప్రతిపాదనలు పంపుతుందున్నారు. కార్గో సేవలను విస్తరించేందుకు రిటైర్డ్ ఉద్యోగుల సేవలను వినియోగించుకోవాలన్నారు.టిజిఎస్ ఆర్‌టిసి ఎండి వి.సి.సజ్జనార్ మాట్లాడుతూ సిబ్బంది కష్టపడి చేయడం వల్ల త్వరలోనే సంస్థ బిలియన్ డాలర్ (రూ.8500 కోట్లు) టర్నోవర్ కార్పోరేషన్‌గా అవతరించబోతుందన్నారు. ప్రస్తుతం దేశానికి రోల్ మోడల్ గా సంస్థ నిలిచిందని వివరించారు. ఈ సమీక్ష సమావేశంలో సంస్థ సిఓఓ డాక్టర్ రవిందర్, జాయింట్ డైరెక్టర్ అపూర్వరావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు మునిశేఖర్, కృష్ణ కాంత్, వెంకటేశ్వర్లు, పురుషోత్తం, వినోద్‌కుమార్, ఫైనాన్స్ అడ్వైజర్ విజయపుష్ప తదితరులు పాల్గొన్నారు.

### స్కీమ్ సభ్యత్వం విస్తరింపు

రిటైర్డ్ ఎంప్లాయిస్ మెడికల్ బెనిఫిట్ స్కీం (ఆర్‌ఇఎంబిఎస్) కింద లభించే ప్రయోజనాలను స్వచ్ఛందంగా పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు సంస్థ వర్తింపజేసింది. గతంలో ఉన్న నిబంధనల్లో మార్పు చేస్తూ కొత్త సర్కులర్‌ను సంస్థ జారీ చేసింది. ఈ సర్కులర్‌ను సమీక్ష సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ విడుదల చేశారు. మెడికల్ రిటైర్డ్ అయిన సిబ్బందితో పాటు కారుణ్య ఉపాధి పొందని బాధిత జీవిత భాగస్వాములూ ఈ స్కీమ్ సభ్యత్వాన్ని పొంది ప్రయోజనాలను పొందనున్నారు. సీలింగ్ ప్రకారం సభ్యత్వం పొందిన లబ్ధిదారులు జీవిత కాలం వరకు వైద్య ఖర్చులకు రూ.4 లక్షల వరకు వినియోగించుకునే సదుపాయాన్ని సంస్థ కల్పించింది. హైదరాబాద్ తార్నాకలోని ఆర్‌టిసి ఆస్పత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన సిటీ స్కాన్, ఎంఆర్‌ఐ ఆధునిక వైద్య పరీక్ష కేంద్రాలతో పాటు ఫిజియోథెరఫీ యూనిట్, ఆపరేషన్ థియేటర్ కాంప్లెక్స్, ఫార్మసీని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. అనంతరం తార్నాక ఆర్‌టిసి ఆస్పత్రిని పరిశీలించారు. చికిత్స కోసం వచ్చిన ఆర్‌టిసి సిబ్బందితో ఆయన మాట్లాడారు. సిబ్బందికి అందిస్తోన్న వైద్య సేవల గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. ఆర్‌టిసి సిబ్బందికి వైద్య సేవల విషయంలో ఏమాత్రం రాజీ పడొద్దని, తమ కుటుంబ సభ్యుల్లాగా భావిస్తూ వైద్య సేవలను అందించాలని డాక్టర్లకు మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శైలజామూర్తి, ఓఎస్‌డి సైదిరెడ్డి, ఆస్పత్రి అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చడమే ధ్యేయం

**జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవార్**



**ప్రజాపక్షం/మునుగోడు :** నల్లగొండ జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చడమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామని నల్లగొండ జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవార్ అన్నారు. శనివారం మునుగోడు మండలంలో గంజాయి అమ్ముతున్న వ్యక్తులను అరెస్టు చేసి నిందితుల వివరాలను మీడియా సమావేశం ద్వారా వెల్లడించారు.ఆయన మాట్లాడుతూ యువత డ్రగ్స్‌కు అలవాటు పడి తమ సుదీర్ఘమైన జీవితాన్ని ఆగం చేసుకుంటున్నారని తెలిపారు. డ్రగ్స్ నిర్మూలన నిమిత్తం ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామని,డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చేందుకు మొదటగా మునుగోడు మండలం నుండి మొదలు పెట్టామన్నారు. మునుగోడు మం డలం కొరటికల్ గ్రామానికి చెందిన బొల్లంవెంకటేష్, కనగల్ మండలం కురంపల్లి గ్రామానికి చెందిన బోటిరామరాజు,మునుగోడు మండల కేంద్రానికి చెందిన అరునెల్లి వికాస్ వర్ధన్, మునుగోడు మండలం కొంపెల్లి గ్రామానికి చెందిన వీర మల్ల లింగస్వామి, గుర్రంపో డు మండలం బొల్లారం గ్రామానికి చెందిన పురం గణేష్ లు హైదరాబాద్ లో దూల్పేట ఏరియా నుంచి గంజాయిని తీసుకొచ్చి మునుగోడు మండల కేంద్రంలో లక్ష్మీదేవి గూడెం పశువుల అంగట్లో గంజా యి అమ్ముతున్నట్లు విశ్వసనీయ సమాచారం ము నుగోడు పోలీసులు గంజాయి అమ్ముతున్న ఐదుగురు వ్యక్తులను పట్టుకొని విచారించగా వారి వద్ద నుండి సుమారు 25 వేల రూపాయల విలువగల కేజీ గంజాయిని అమ్ముతున్నట్లు నిందితులు ఒప్పుకున్నారు. వారి వద్ద నుండి నాలుగు సెల్ ఫోన్లు గంజాయి విక్రయించేందుకు వాడిన రెండు బైకులను స్వా ధీనం చేసుకొని ఐదుగురు వ్యక్తులను రిమాండ్‌కు తరలించారు. మునుగోడు చండూర్ గట్టుపల్ మండలాలలో గంజాయిని వాడుతున్న 35 మందికి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సమావేశంలో నల్లగొండ డిఎస్‌పి శివరాం రెడ్డి, చండూర్ సిఐ వెంకటయ్య, మునుగోడు ఎస్‌ఐలు సిహెచ్ వెంక టేశ్వర్లు, సురేష్ కుమార్, వెంకట్ రెడ్డి, ఏఎస్‌ఐ లు అంజయ్య, ఖలీల్, కానిస్టేబుల్ సిబ్బంది పాల్గొన్నారు.

## సమస్య ఏదైనా సత్వర పరిష్కారం

మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి



**ప్రజాపక్షం/సూర్యాపేట:** ప్రజలు తమ సమస్యలను తన దృష్టికి తీసుకవస్తే ఏలాంటిదైనా సత్వర పరిష్కారం చూపుతానని మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్ చార్జీ రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే పరమావేధినని ఆయన పేర్కొన్నారు. ప్రజలు తన దృష్టికి తీసుకవచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు వారంలో మూడు రోజులు సూర్యాపేట మున్సిపాలిటీలోని వార్డుల్లో పర్యటిస్తానని చెప్పారు. గత రెండు రోజులుగా కురుస్తున్నా వర్షాలతో సూర్యాపేట నూతన వ్యవసాయ మార్కెట్ యార్డుకు 65వ జాతీయ రహదారి నుండి వెళ్లే మార్గంలో మురుగునీరు ప్రవహించే నాళా మూసుకుపోయి నీరు పెద్ద ఎత్తున నిలవడంతో స్థానికులు ఆయన దృష్టికి తెచ్చారు. తక్షణమే స్పందించిన దామోదర్ రెడ్డి అక్కడికి వెళ్లి పరిశీలించారు. మున్సిపల్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి జెసిబిని తెప్పించి మురుగునీరు సాఫీగా కిందకు వెళ్లేలా వర్షం పడుతున్న అక్కడే ఉండి పనులు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రోజు ప్రజలు తమ సమస్యలను చెప్పేందుకు తన వద్దకు వస్తున్నారని సమస్య ఏదైనా విని తక్షణమే పరిష్కారమయ్యేలా చూస్తున్నాని చెప్పారు. సూర్యాపేట మున్సిపాలిటీలోని 48 వార్డుల్లో వారానికి మూడు రోజులు ఉదయం మార్నింగ్ వాక్‌లో పర్యటించి ప్రజలు చెప్పిన సమస్యలను అక్కడిక్కడే పరిష్కార మార్గం చూపుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల వేణారెడ్డి, కౌన్సిలర్లు బైరు శైలేందర్, జిల్లా నాయకులు పోలగాని బాలు గౌడ్, రుద్రంగి రవి, వెన్న మధుకర్ రెడ్డి, నాగుల వాసు, కాంగ్రెస్‌సోషల్ మీడియా ఇన్‌చార్జీ సాయినేత పాల్గొన్నారు.

## అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**అనుమతి లేకుండా కార్యస్థానం విడిచి వెళ్లకూడదు**

**కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**



ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్: ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రమాదాలు పొంచి ఉన్నాయని అధికారులు అప్రమత్తంగా ఉండి ప్రజలకు రక్షణ కల్పించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. శనివారం వెబెక్స్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులతో మాట్లాడారు. జిల్లాలో గత రెండు రోజులుగా వర్షం కురుస్తునందున లోతట్టు ప్రాంతాలు జలమయం అవుతున్నాయని చెప్పారు. అధికారులు అప్రమత్తంగా ఉండి ప్రజలను కాపాడాలన్నారు. విధులు నిర్వహించే కార్యస్థానంను అధికారులు అనుమతి లేకుండా విడిచి వెళ్లకూడదని ఆదేశించారు. గ్రామాలు, మున్సిపాటిలల్లో పురాతన ఇండ్లను గుర్తించి అక్కడి నివాసం ఉండే వారిని సురక్షిత ప్రాంతాలకు వెళ్లేలా చర్యలు తీసుకోవాలన్నారు. వాగులు, కల్వర్టుల వద్ద ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని, చేపల పేటకు ఎవ్వరు కూడా వెళ్లవద్దని సూచించారు. మూసీ పరివాహక ప్రాంతంతో పాటు ఇతర ప్రాంతాల్లో గజఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని మత్స్యశాఖ ఏడిని ఆదేశించారు. శిథిలావస్థకు చేరుకున్న ప్రభుత్వ పాఠశాల భవనాలను గుర్తించి తాళాలు వేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్‌ను ఆదేశించారు. రోడ్లకు ఇరువైపుల ఉన్న చెట్లు వర్షంతో పడిపోతే వెంటనే తొలగించాలన్నారు. ఆర్ అండ్ బి అధికారులు అప్రమత్తంగా ఉండాలని, కరెంటు వైర్లు సరి చేసి విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని, గ్రామాలు, పట్టణాల్లో పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా సంబంధిత అధికారులను సూచించారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం నెంబర్ 6281492368కు ఫోన్ చేసి ప్రజలు తమ సమస్యలను తెలపాలన్నారు.

## మానవ మనుగడకు చెట్లే జీవనాధారం

*** మున్సిపల్ చైర్మన్ తోకల చంద్రకళ**



**ప్రజాపక్షం/చండూరు :** మానవ మనుగడకు చెట్లే జీవనాధారమని చండూరు మున్సిపల్ చైర్మన్ తోకల చంద్రకళ వెంకన్న, ఆర్డీఓ సుబ్రహ్మణ్యం అన్నారు.తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవంలో కార్యక్రమంలో భాగంగా శనివారం చండూరులోని ఆర్డీఓ కార్యాలయం ఆవరణలో అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి చైర్మన్, ఆర్డీఓ మొక్కలను నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు బాధ్యతగా రెండు మొక్కలను నాటాలని పిలుపునిచ్చారు. చెట్లు లేకుంటే మానవుని జీవన మనుగడ కష్టం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దశరథ , మున్సిపల్ వైస్ చైర్మన్ దోటి సుజాతవెంకటేష్ యాదవ్, మున్సిపల్ కమీషనర్ మణికరణ్, అరుణ కుమారి, అరవింద్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ చేస్తుంటే జీర్ణించుకోలేకపోతున్నారు

పొన్నం వ్యాఖ్యలను వక్రీకరించడం బిజెపికి తగదు

కోమటిరెడ్డి పద్మాకర్‌రెడ్డి



**ప్రజాపక్షం/కరీంనగర్‌ప్రతినిధి :** రైతులకు రుణమాఫీ చేస్తుంటే బిజెపి నాయకులు జీర్ణించుకోలేక రైతుల కళ్లల్లో ఆనందాన్ని చూడలేకపోతున్నారని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి మండిపడ్డారు. సోషల్ మీడియా ద్వారా రుణమాఫీ పై అడ్డగోలు ఆరోపణలు, గ్లోబెల్స్ ప్రచారం చేయడం మానుకోవాలన్నారు. ఆగస్టు 15లోపు రెండు లక్షల రుణమాఫీతో 75 శాతం రైతులు లబ్ధిపొందనున్నారని పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలను వక్రీకరిస్తూ చేసిన బిజెపి నేతల వ్యాఖ్యలను ఖండించారు. బిజెపి నాయకులు కోడిగడ్డుపై ఈకలు పీకాలని చూస్తున్నారని, మంత్రి పొన్నం ప్రభాకర్ మాటల్లో తప్పులు వెతుకుతున్నారన్నారు. అబద్దాలు ప్రచారం చేయడంలో బిజెపి దిట్ట అని నిరూపిస్తున్నారన్నారు. రైతుల జోలికి వస్తే బిజెపి నేతలకు తగిన బుద్ది చెబుతామన్నారు. నల్లచట్టాలు తెచ్చి ఎనిమిది వందల మంది రైతులను పొట్టన పెట్టుకున్న బిజెపి ప్రభుత్వం రైతులు గురించి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. అప్పుడు రైతుల కాళ్లకు పెంకులు కుచ్చి ఇప్పుడు ముసలి కన్నీరు కారుస్తున్న బిజెపి నేతలను ప్రజలు నమ్మరన్నారు. ఎన్ని కష్టాలు ఎదురైనా రెండు లక్షల రుణమాఫీ చేసి బిజెపి నాయకులతోనే ముక్కు నేలకు రాయిస్తామన్నారు. రూ.6వేల కోట్ల పైచిలుకు రైతుల అకౌంట్లో వేస్తే కనీసం కృతజ్ఞత చెప్పే తెలివి లేదా? అని ప్రశ్నించారు. కెసిఆర్ డ్రామా కంపెనీ చేసిన నిర్వాకం వల్ల ప్రతి నెలా రాష్ట్ర ప్రభుత్వం రూ.7వేల కోట్ల మిత్తి చెల్లిస్తోందన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు ముద్దం తిరుపతి గౌడ్, నూనె గోపాల్ రెడ్డి, కుంభాల రాజు కుమార్, కనకారెడ్డి, జూపాక సుదర్శన్, చింతల ఎల్లారెడ్డి లున్నారు.

## గోనకొల్ నిండుగా సిపిఐ ఎర్రజెండా

**మరింత పార్టీని బలోపేతం చేయాలి**

**విద్యార్థి, యువతకు పార్టీలో చోటు**

**గ్రామశాఖ సమావేశంలో సిపిఐ నేతలు**




**ప్రజాపక్షం/డిండి:** రోజు రోజుకు ఎన్నో పార్టీలు ప్రజలను ప్రలోభపెడుతున్నా నమ్మిన సిద్ధాంతం కోసం అమరుల త్యాగాల స్ఫూర్తితో నేటికి ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ ఎర్రజెండాను నల్గొండ జిల్లా డిండి మండలం గోనకోల్ గ్రామం ఎర్రజెండాను ప్రజలు, కార్యకర్తలు, తమ ఎదపై రేపరేపలాడిస్తున్నారు. మండలంలో ఎర్రజెండా సిపిఐ పార్టీకి ఉన్నటువంటి బలమైన గ్రామశాల్లో గోనకోల్ తీసిపోలేదని వారి స్ఫూర్తిని ఇతర గ్రామాలు సైతం తీసుకొని యువత, విద్యార్థిలోకం గ్రామాల్లో సిపిఐ ఎర్రజెండాను బలోపేతం చేయాలని శనివారం గోనకొల్ గ్రామ శాఖ నిర్మాణ సమావేశంలో నాయకులు అభిప్రాయపడ్డారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి వెంకటరమణ, జిల్లా సమితి సభ్యులు తూం బుచ్చిరెడ్డి, మండల కార్యదర్శి కనకాచారిలు హాజరై మాట్లాడుతూ గోనకొల్ గ్రామ శాఖ ఎప్పటి నుండో పార్టీకి అండగా నిలిచేదని ప్రస్తుత రాజకీయాల్లో వస్తున్న ప్రలోభాలు,మార్పులు విచ్చలవిడిగా ఖర్చులతో రాజకీయం సాగిస్తున్న తరుణంలో కమ్యూనిస్టు పార్టీని బలోపేతం చేస్తూ పార్టీకి ఆనవాయితీగా ప్రజా ప్రతినిధులను అందిస్తున్న సిపిఐ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ బలోపేతం రాబోయే తరానికి స్ఫూర్తి నింపడానికి విద్యార్థి, యువ త ఉద్యమాల్లోకి రావాలని పిలుపునిచ్చారు. రాగం వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి బొల్లే శైలేష్, శాఖ కార్యదర్శి మందరి వెంకటయ్య, మాజీ సర్పంచ్ బొల్లే మంజుల, నాయకులు పద్మమ్మ, చంటి, శ్రీకాంత్, సంజీవ, లింగమయ్య, లక్ష్మ మ్మ పాల్గొన్నారు.

## విసిబిల్ పోలీసింగ్‌కు ప్రాముఖ్యత పెంచాలి

సిపి అభిషేక్ మొహంతి




**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** కరీంనగర్ కమిషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాలులో అన్ని విభాగాల అధికారులు, పోలీస్ స్టేషన్‌ల ఎస్‌హెచ్‌వోలతో కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపి అభిషేక్ మొహంతి అధికారులు పలు కీలక సూచనలు చేశారు. ముఖ్యంగా అధికారులంతా విసిబిల్ పోలీసింగ్‌కు ప్రాముఖ్యత పెంచాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామ సందర్శనలు, నగరంలో వార్డుల సందర్శనలు పెరగాలన్నారు. స్థానికంగా ఉండే ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండాలని, ఏదైనా శాంతి భద్రతల సమస్య తలెత్తితే వెంటనే సమాచారం అందేలా చూసుకోవాలన్నారు. డయల్ 100 ద్వారా వ్చే ప్రతి ఫిర్యాదును వాస్తవంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్య పరిష్కారానికి కృషి చేయాలన్నారు. రౌడీషీటర్లు, హిస్టరీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారితో పాటు ప్రజలను మోసం చేసేవారిపై షీట్లను తెరవాలన్నారు. వయస్సు మళ్లిన, దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలతో బాధపడే వారిని సంవత్సరాల పాటు సత్ప్రవర్తనతో మెదిలే వారిని గుర్తించి వారిపై గల షీట్‌లను సమీక్షించి వాటిని తీసివేయాలన్నారు. అక్రమ గంజాయిరవాణపై ప్రత్యేక దృష్టిసారించి ఎన్‌డిపిఎస్ యాక్టు ద్వారా కేసులు నమోదు చేయాలన్నారు. సైబర్ నేరాల్లో నియంత్రణకు పోలీస్ స్టేషన్ల వారీగా సైబర్ వారియర్‌లను నియమించామని, సంబంధిత పోలీస్‌స్టేషన్‌లో సైబర్ నేరం జరిగిందని తెలిసిన వెంటనే వారు స్పందించి బాధితులకు సహకరించి 1930కి, ఎన్‌సిఆర్‌బి పోర్టల్‌కు సమాచారం అందించి అకనాలెడ్జ్‌ని పొందాలని, దాని ఆధారంగా పోగొట్టుకున్న సొత్తును తిరిగి తెప్పించేలా చ ర్యలు తీసుకోవాలన్నారు. అడిషనల్ డిసిపి శాంతిభద్రతలు ఎ.లక్ష్మి నారాయణ, అడిషినల్ డిసిపి (ఏఆర్) అనోక్ జయ్, ఏసిపిలు శ్రీనివాస్, నరేందర్, వెంకటరమణ, శ్రీనివాస్ జి. విజయ్ కుమార్, వేణుగోపాల్, కాశయ్య, నర్సింహారెడ్డి,అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆ కాకీపై చర్యలేవి..?

**విచారణ పేరుతో కాలయాపన**

**అధికారులను ప్రశ్నిస్తే దాటవేత**



**ప్రజాపక్షం/సూర్యాపేటప్రతినిధి:** సూర్యాపేట పట్టణ పోలీస్ స్టేషన్‌లో పని చేస్తున్నా ఓ కానిస్టేబుల్ అడ్డు అదుపు లేకుండా అక్రమ వసూళ్లకు పాల్పడుతుండడంతో ఈనెల 3న ప్రజాపక్షం మెయిన్‌లో "సరిలేని వ్యాపకం..!" సంపూర్ణ దోపకం..!! మారని పోలీసు తీరు అంటూ వార్త కథనాన్ని ప్రచురించడం జరిగింది. దీనికి స్పందిస్తూ సూర్యాపేట డిఎస్‌పి రవి పట్టణ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్‌కు విచారణ బాధ్యత అప్పగించారు. ఇతరనితో పాటు స్పెషల్ బ్రాంచీ ఎఎస్‌ఐ క్రిష్ణను కూడా విచారణ చేయాలంటూ ఆదేశించారు. ప్రజా పక్షం ప్రచురించిన వార్త కథనం అందులో ఇసుక ట్రాక్టర్‌ను ఆపి మాట్లాడుతున్న ఫోటోను ఆధారంగా చేసుకోని విచారణ మొదలు పెట్టారు. ప్రజాపక్షం ప్రతినిధిని సైతం ఆధారాలు ఇవ్వాలంటూ సంప్రదించారు. కాని నేటికి ఈ విచారణ ఏమైందనేది ప్రశ్నగానే మిగిలింది. ఆ కాకిని కాపాడేందుకు అధికారులు చేసే ప్రయత్నంలో భాగంగా విచారణను తొక్కిపడుతున్నట్లు పోలీస్ శాఖలో పలువురు చర్చించుకుంటున్నారు. ఈ కాకీపై వార్త కథనం ప్రచురితమైన రోజున నూతన ఎస్‌పిగా పదవీ బాధ్యతలు చేపట్టిన సన్ ప్రీత్ సింగ్ విధుల్లో లేకపోవడంతో అతని దృష్టిని మల్లించి విచారణను వెల్లడించడం లేదనే ఆరోపణలు ఉన్నాయి.

### ఆ కాకీతో పాటు మరో నలుగురు..?

అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న ఆ కాకీపై విచారణ చేపట్టిన అధికారులకు మరో నలుగురు పోలీసులు కూడా చిక్కినట్లు సమాచారం. ఇందులో ఇద్దరు హోంగార్డులు, మరో కానిస్టేబుల్‌లు ఉన్నట్లు తెలుస్తుంది. వీరంతా టీంగా ఏర్పడి సూర్యాపేట పట్టణంలో ఏమూలన ఏం జరిగిన చిటికెలోనే అక్కడ వాలి వసూళ్లకు పాల్పడుతున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ ఐదుగురిపై ఒకేసారి వేటు వేస్తే ఇబ్బంది అవుతుందని, టౌన్‌లో సిబ్బంది తక్కువగా ఉండడంతో విచారణను తూతు మంత్రంగా పూర్తి చేసేందుకు అధికారులు ఇలా వ్యవహరిస్తున్నారని ఆ శాఖలో పని చేసే తోటి ఉద్యోగులు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. ఇప్పటికైన జిల్లా పోలీస్ బాస్ వీరి అవినీతి అక్రమాలపై పూర్తి విచారణ జరిపి చర్యలు తీసుకోని పోలీస్ శాఖపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని నిలబెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## కరెంట్‌షాక్‌తో రైతు మృతి



ప్రజాపక్షం/శివ్వంపేట : కరెంట్‌షాక్‌తో రైతు మృతిచెందిన ఘటన శివ్వంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం చోటుచేసుకుంది. ఎస్సై మహిపాల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని అల్లీపూర్ గ్రామానికి చెందిన చింతకాయల చంద్రమౌళి (50) అనే రైతు తన పొలంలో పని నిమిత్తం వెళ్లి పొలంలో గల బోర్‌మోటర్ చుట్టు ఉన్న గడ్డిని తీసివేసే క్రమంలో విధ్యుత్‌వైర్‌కు తగిలి అక్కడికక్కడే మృతిచెందాడు. విషయమై మృతుడి కుమారుడు చింతకాయల నవీన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై మహిపాల్‌రెడ్డి తెలిపారు.

## ఇచ్చిన పట్టాలకు పొజిషన్ చూపించాలని ప్రభుత్వానికి డిమాండ్

సిపిఐ పట్టణ కార్యదర్శి పి.వినోద



ప్రజాపక్షం/సదాశివ పేట : అప్పటి 2014లో కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలో అప్పటి సంగారెడ్డి ఎమ్మెల్యే తూర్పు జయప్రకాశ్ రెడ్డి ఆధ్వర్యంలో సదాశివపేట పట్టణ ప్రజలకు దాదాపు 5,500 మందికి పట్టాలు పంపిణీ చేశారు. వాటికి వెంటనే పోజిషన్ చూపించాలని సిపిఐ పట్టణ కార్యదర్శి పి.వినోద రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టాలు పంపిణీ చేసిన కొద్ది రోజుల్లోనే ఎన్నికలు రావడం ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోవడం టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారం చేపట్టడంతో జగ్గారెడ్డి ఇచ్చిన పట్టాలను టిఆర్ఎస్ ప్రభుత్వం రద్దు చేసింది. దాదాపు పది సంవత్సరాల నుంచి పేదవాడి సొంతింటికల కలగానే మిగిలిపోయింది. 2023 ఎన్నికల్లో మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోవచ్చింది. 2014 ఇచ్చిన పట్టాలకు పోజిషన్ చూపించాలని సిపిఐ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఎన్నో సంవత్సరాల నుండి పేదవాడు సొంత ఇంటి స్థలం కోసం ఆశగా ఎదురు చూస్తున్న వారికి కలను తూర్పు ప్రకాశ్ రెడ్డి సహకారం చేయాలని సిపిఐ వారికి విజ్ఞప్తి చేస్తుంది. ఈ కార్యక్రమంలో శంకరప్ప , ముస్తఫా, యాకూబ్ అలి, దుర్గయ్య, పూలమ్మ, రైమాబేగం, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## రహదారిపై కూలిన చెట్లు

వాహనదారులకు ఇబ్బందులు



ప్రజాపక్షం/ఏటూరు నాగారం : గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఏజెన్సీ గ్రామీణ ప్రాంతాలలోని ఏటూరు నాగారం. తాడ్వాయి. మంగపేట మండలాలలోని 163వ జాతీయ రహదారిపై భారీ వృక్షాలు కూలి రోడ్డుకు అడ్డంగా పడడంతో ఎక్కడికక్కడే గంటల తరబడి రవాణా స్తంభించింది. ఎండ, వాన రాత్రి పగలు అనే తేడా లేకుండా ప్రజల రక్షణే ధ్యేయంగా పోలీస్ యంత్రాంగం అప్రమత్తమైంది. వరద సహాయక చర్యల్లో ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ముందస్తుగా సమస్యలను గుర్తించి ముందస్తు చర్యలు చేపడుతున్నారు. ఏటూరు నాగారం మండలంలోని చిన్న బోయినపల్లి తాడ్వాయి జాతీయ రహదారికి అడ్డంగా కూలిన చెట్లు, జేసీబీ రప్పించి స్థానికుల సహాయంతో చెట్లను ఏటూరునాగారం ఎస్సై తాజుద్దీన్ తొలగించారు. మేడారం కాటాపూర్ రహదారిలో వాహనదారులకు అంతరాయం కలగకుండా వర్షానికి రోడ్ పై కూలిన చెట్లను తాడ్వాయి ఎస్ ఐ శ్రీకాంత్ రెడ్డి తొలగించారు. కొత్త మల్లూరు బెస్తగూడెం మంగపేట్ వద్ద రోడ్ పై విరిగిన చెట్లను ఎస్ఐ సురేష్ తొలగించారు. కొత్తూరు రెడ్డిగూడెం వంతెన వద్ద వరద తీవ్రతను అంచనా వేస్తూ వాగులో పెరుకపోయినా చెత్త విరిగిన చెట్లను తొలగిస్తున్న పోలీస్ అధికారులు, ఆయా గ్రామాల ప్రజలు అభినందిస్తున్నారు.

## వేసవి శిక్షణ క్రీడాకారులకు ఎంతో దోహదపడింది

గ్రామీణ ప్రాంత క్రీడాకారులను వెలికితీస్తాం : ధనసరి సూర్య



ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధి : ములుగు జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల నుండి ఆసక్తి ఉన్న క్రీడాకారులను వెలిగి తీసేందుకు వేసవిలో క్రికెట్ శిక్షణ తరగతులను నిర్వహించింది. ఎంఎల్ జయసింహ స్పోర్ట్స్ ఫౌండేషన్ నిర్వహిస్తున్న కాంపిటిషన్లలో ములుగు మండలం మల్లంపల్లి గ్రామానికి చెందిన శివాజీ అండర్ 19 విభాగంలో సెలెక్ట కావడం హర్షనీయమని క్రికెటర్ అసోసియేషన్ అధ్యక్షులు ధనసరి సూర్య అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎంఎల్ జయసింహ స్పోర్ట్స్ ఫౌండేషన్‌కు 15 మంది సెలెక్ట్ కాగా అందులో ములుగు మండలానికి చెందిన గ్రామీణ ప్రాంత క్రీడాకారుడు సెలెక్ట్ కావడం గర్వకారణమని సూర్య అన్నారు. ఈ స్పోర్ట్స్ ఫౌండేషన్‌లో సంవత్సర కాలం పాటు ఉచిత క్రికెట్ శిక్షణ ఇస్తూ హాస్టల్ వసతితో పాటు క్రికెట్ కిట్ ఉచితంగా ఇ స్తూ క్రీడాకారుల నైపుణ్యాన్ని పెంచే విధంగా తయారు చేస్తారని తెలిపారు. ములుగు క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాబోవు రోజుల్లో ఎన్నో శిక్షణ తరగతులతో పాటు క్రీడా పోటీలను క్రీడాకారులకు అందిస్తూ రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మన గ్రామీణ ప్రాంత క్రీడాకారులు వెళ్లే విధంగా కృషి చేస్తామని సూర్య అన్నారు. తెలంగాణ మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర క్రికెట్ అసోసియేషన్ నుండి క్రీడాకారులకు శిక్షణ ఇచ్చేందుకు బండారుపల్లి ప్రాంతంలో క్రికెట్ శిక్షణకు ప్రత్యేకమైన క్రీడా మైదానాన్ని కేటాయించడంపై వారికి కృతజ్ఞతలు తెలిపారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ సహాయంతో వేసవి శిక్షణ తరగతులను క్రీడాకారులకు ఏర్పాటుకు దోహదపడిన ములుగు జిల్లా క్రికెట్ కోచ్ సందీప్ నేత్ర, అసోసియేషన్ సభ్యులకు, క్రీడాకారులకు అభినందనలు తెలిపారు.

## ఎమ్మెల్యేను పరామర్శించిన హరీశ్‌రావు



ప్రజాపక్షం / సంగారెడ్డి ప్రతినిధి : జహిరాబాద్ శాసన సభ్యులు కొనింటి మానిక్‌రావు అనారోగ్యానికి గురైన సందర్బంగా హైదరా బాద్‌లోని సోమాజీ గూడ యశోదా అస్పత్రిలో చికిత్స పొందుతున్న ఎమ్మెల్యే మాణిక్ రావును శనివారం నాడు మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు ,మాజీ బెవరేజన్ కార్పోరేషన్ చైర్మ న్ దేవీ ప్రసాద్‌లు పరామర్శించారు. మాజీ మంత్రి హరీస్‌రావు డాక్టర్లతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిఇ అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అం దించాలని వైద్యులను కోరారు. అనంతరం ఎమ్మెలే మానిక్ రావు కుటుంబ సభ్యులతో హరీష్‌రావు మాట్లాడి మనోధైర్యాన్ని కల్పించారు. త్వరగా కోలుకోవాలనిదైవాన్ని వేడుకున్నారు.

# లక్నవరం చెరువుకు మరమ్మతులు



ప్రజాపక్షం/గోవిందరావుపేట : మండలంలోని పొలాలు బీళ్లు పడకుండా ప్రతి ఏటా పంటలు పండించుకుంటు రైతులు చల్లగా ఉంటున్నారంటే ఎన్నో ఏళ్ల నుండి ఉంటున్నా అతి ముఖ్యమైన సరస్సు అయినా లక్నవరం చెరువు. ఇప్పుడు లక్నవరం చెరువు నుండి నీళ్ల వదిలి పెడుతున్న తూములు బీటలు భారీ తూముల గోడలు కూలి అధ్వానంగా ఉన్న ఆ తూములను మరమ్మత్తు చేయించడానికి నీటి పారుదల శాఖ సుమరు రూ.20లక్షల మేర నిధులు విడుదల చేసి మరమ్మత్తులు చేయించడానికి గుత్తేదారుల చేతులో పెట్టి మరమ్మత్తులు చేపట్టారు. గుత్తేదారుల చేతిలో పెట్టిన అట్టి మరమ్మత్తుల పనులను నామమాత్రంతో ముగించి తూట్ పాలిష్‌గా పనులు చేసి నిధులు పక్కదారులు పట్టించారని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఇదే విషయమై నీటి పారుదలశాఖ అధికారులను సంప్రదించగా వారు సమస్యపై సరిగ్గా స్పందించకపోవడంతో నిధులు పక్కదారి పట్టాయని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. తూముల మరమ్మత్తు విషయంలో వాటర్ లీకేజ్ కాకుండా ఉండడానికి, తూముల లోపల ఉన్న పిల్లర్ రాళ్ల డ్యామేజ్‌లకు మరమ్మత్తులు చేయడానికి సుమారు రూ.20లక్షల ఖర్చు అయినయా..! అని ప్రజల్లో మొదలుతున్న ప్రశ్న? ఇదే మరమ్మత్తుల విషయంపై ఉమ్మడి వరంగల్ జిల్లా ములుగు డివిజన్ క్వాలిటీ కంట్రోల్ అధికారులను సంప్రదించగా త్వరలోనే లక్నవరం చెరువును పర్యవేక్షించి క్వాలిటీ చెకింగ్ చేసి క్వాలిటీ విషయంలో ఏమైనా లోటుపాట్లు జరిగితే ఉపేక్షించేది లేదని క్వాలిటీ విషయంలో ఏమైనా పొరపాట్లు జరిగితే దానికి సంబంధించిన వారిపై తగు చర్యలు తీసుకుంటామని క్వాలిటీ కంట్రోల్ అధికారులు అన్నారు.

# విపత్తును ఎదుర్కోడానికి యంత్రాంగం సన్నద్ధం

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్‌పి కిరణ్ ఖరే వరద సహాయక చర్యలు పరిశీలన



ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి/ మహాదేవపూర్ : వరద సహాయక క్షేత్ర స్థాయిలో తెలుసుకోవడానికి మారుమూల గ్రామాలలో పర్యటించడం జరిగిందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శనివారం పలిమెల మండలంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్‌పి కిరణ్ ఖరేతో కలిసి పర్యటించారు. మహదేవ్ పూరు మండలంలోని పెద్దాంపేట వాగు వంతెనను పరిశీలించి అక్కడి నుండి జిల్లాలో అత్యవసర పరిస్థితులలో ఉపయోగించే వాటర్ బోట్ పనితీరును పరిశీలించి గోదావరిలో బోటులో ప్రయాణించి గోదావరి వరద ఉధృతిని పరిశీలించారు. అక్కడి నుండి ఛత్తీస్‌ఘడ్ సరిహద్దు మారుమూల గ్రామమైన దమ్మురులో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో విస్తృతంగా కురుస్తున్న వర్షాలు వల్ల క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను తెలుసుకోవడానికి మారుమూల ప్రాంతాలలో పర్యటించడం జరిగిందని అన్నారు. క్షేత్ర స్థాయిలో పర్యటించినప్పుడు అధికారులకు ప్రజలకు మధ్య సత్సంబంధాలు ఏర్పడతాయని, తద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకోడంతో పాటు విపత్తుల సమయంలో యంత్రాంగం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఇలాంటి పర్యటనలు వల్ల క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను తెలుసుకోవడానికి అవకాశం కలుగుతుందని, తద్వారా పరిష్కరించడానికి అవకాశం కలుగుతుందని ఆయన తెలిపారు. పలిమెల మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని, గిరివికాస్ పథకం ద్వారా బోర్లు మంజూరు చేసినప్పటికీ త్రి పేస్ కరెంట్ సరఫరా లేదని, ప్రభుత్వ పాఠశాలలో ఒక్కరే ఉపాధ్యాయుడు ఉన్నారని దమ్మూరు గ్రామస్థులు జిల్లా కలెక్టర్‌కు తెలుపగా విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి త్రి పేస్ విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ అత్యధిక వర్షపాతం నమోదవుతుందనీ జిల్లాలో గోదావరి నదితో పాటు ఇతర వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయని లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు జిల్లాలో 10 మంది సుశిక్షితులైన సిబ్బందితో వాటర్ బోట్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అత్యవసర పరిస్థితులలో వాటర్ బోట్ ఉపయోగించి రక్షణ చర్యలు చేపట్టవచ్చని అన్నారు.దమ్మూరు లాంటి మారుమూల గ్రామాలలో ప్రజలు తమ పిల్లలను ఉత్తమ చదువులు చదివించాలని బాగా చదువుకొని గ్రామానికి మంచి పేరు తేవాలని తెలిపారు. మంచి విద్యతోనే భవిష్యత్ బాగుంటుందని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాటారం డీఎస్పీ రాం మోహన్ రెడ్డి, తహసిల్దార్ హేమ, ఎంపిడిఒ శ్రీనివాస్, పంచాయితి రాజ్ డి.ఈ సాయిలు, ఎస్.ఐ లు పవన్, తమాషా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### అత్యవసర పరిస్థితులలో టోల్ ఫ్రీ నెంబర్‌లు

కాగా భారీ వర్షాల పట్ల జిల్లా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. వరంగల్, హన్మకొండతో సహా ఆయా జిల్లా కేంద్రాలలో అత్యవసర సమయంలో సహాయం నిమిత్తం టోల్ ఫ్రీ నెంబర్‌లను ఏర్పాటు చేశారు. గ్రేటర్ వరంగల్ పరిధిలో లోతట్టు ప్రాంతాలకు నీరు చేరితే అత్యవసర పరిస్థితులలో 1800 4251980, 79971 00300, 97019 99645 నెంబర్‌లను సంప్రదించాలని గ్రేటర్ మున్సిపల్ కమిషనర్ అశ్విని తానజి వాఖడే ఒక ప్రకటనలో తెలిపారు. వర్షాలు కురుస్తున్న సందర్భంగా రానున్న రెండు రోజులు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేయడం జరిగిందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ముఖ్యంగా గ్రేటర్ పరిధిలోని లోతట్టు ప్రాంతాల ప్రజలు గతంలో ఉన్న అనుభవాల దృష్ట్యా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు. అలాగే శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో ఉండొద్దన్నారు.



### గ్రామాలలో అప్రమత్తంగా ఉండాలి

గ్రామాలలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్‌లు సూచించారు. ప్రజలు, రైతులు చెట్ల కింద, కరంటు స్తంభాల కింద, కరంటు తీగల కింద ఉండరాదని, పశువులను చెట్ల కింద, కరంటు స్తంభాల కింద కట్టివేయవద్దన్నారు. వాగులు, ఒర్రెలు, ఎక్కువగా ప్రవహించే సమయంలో వాగులు దాటవద్దన్నారు. చెరువులు మత్తడి సమయంలో ప్రజలు చేపల కోసమని నీటిలోకి దిగవద్దన్నారు. శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో ఉన్న కుటుంబాలు దగ్గర్లో ఉన్న తెలిసిన వాళ్ల ఇళ్లలో, ప్రభత్వ భవనాల్లో, పాఠశాలలు, గ్రామపంచాయతీలు, రైతు వేదికల నందు నివాసం ఉండాలన్నారు. అందులో నివాస స్థలాలు లేకుంటే పోలీసు వారికి తెలియచేస్తే పోలీసులు, రెవెన్యూ అధికారులు పునరావాసం కల్పిస్తారన్నారు. ప్రజలు నీటిలో ఎలాంటి సాహసం చేయవద్దన్నారు. వాగులు ఉప్పొంగి, చెరువు కట్టలు తెగి, చెట్లు పడిపోయినా, కరంటు స్తంభాలు కూలిపోయినా శిథిలావస్థలో ఉన్న ఇళ్లు కూలిపోయిన వెంటనే పోలీసులు, సంబంధిత అధికారులకు తెలియచేయాలన్నారు.

# సాంకేతిక సమస్యలతో జమకాని రైతు రుణాలను పరిష్కరిస్తాం

జిల్లాలో 149.35 కోట్లు రైతు ఖాతాల్లో జమ

జనగామ కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్



ప్రజాపక్షం/ జనగామ ప్రతినిధి : రైతు రుణమాఫీలో సాంకేతిక సమస్యల మూలంగా డబ్బులు జమ కాకుంటే పరిష్కరిస్తామని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లో రైతులకు అందిస్తున్న రుణమాఫీ తీరుపై అదనపు కలెక్టర్లు పింకేష్‌కుమార్, రోహిత్‌సింగ్‌లతో కలిసి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చిల్పూరు మండలం మల్కాపూర్ ఇండియన్ బ్యాంక్‌లో సాంకేతిక కారణంగా మొదటి విడత లక్ష రూపాయల లోపు రుణమాఫీ కొందరికి జమ కాగా కొందరికి కాలేదన్నారు. దీనికి రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, సాంకేతిక సమస్యల్ని ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి రైతులు అందరికి రుణాలు అందెలా చర్యలు తీసుకుంటామన్నారు. రుణమాఫీ ప్రక్రియను ఆర్‌డిఓలు క్షేత్ర స్థాయిలో పర్యటించి పరిష్కరిచాలని ఆదేశించారు. సమస్య తక్షణ పరిష్కారానికి జిల్లా స్థాయిలో వ్యవసాయ శాఖ, బ్యాంక్, మండల స్థాయి అధికారులతో మండలా వారిగా వాట్సప్ గ్రూప్ ఏర్పాటు చేయాలన్నారు. అధికారులు సాధ్యమైనంత వరకు మండల స్థాయిలోనే సమస్యలు పరిష్కరించాలని సూచించారు. ఈ వీ యో కాన్ఫరెన్స్‌లో డిప్యూటి కలెక్టర్ సుహాసిని, జనగా మ, స్టేషన్‌ఘనపూర్ ఆర్‌డిఓలు కొమరయ్య, వెం కన్న, వ్యవసాయ శాఖ అధికారి వినోద్‌కుమార్, లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీధర్, మండల వ్యవసాయ శాఖ అధికారులు, బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.

### 149.35 కోట్ల రుణమాఫీ

జనగామ జిల్లాలో మొదటి విడతగా 149.35 కోట్ల రుణమాఫీ జరిగిందని జిల్లా కలెక్టర రిజ్వాన్ భాష షేక్ తెలిపారు. 26వేల 373 మంది రైతుల ఖాతాల్లో 149.35 కోట్ల రూపాయలు జమ అయ్యాయన్నారు. మూడు నియోజకవర్గాల వారిగా పరిశీలిస్తే స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గంలో ఐదు మండలాల్లో 10వేల 927 మంది రైతులకు జనగామ నియోజకవర్గంలోని 4 మండలాల్లో 7వేల 373 మంది రైతులకు పాలకుర్తి ని యోజకవర్గంలోని మూడు మండలాల్లోని 8వేల 73 మంది రైతులకు రుణమాఫీ జరిగిందన్నారు. మూడు నియోజకవర్గాల్లో 233.33 కోట్లు జమ కావల్సి ఉందన్నారు. ఈ సందర్భంగా పలువురు రైతులు తమ ఆనందాన్ని వెలిబుచ్చారన్నారు. కాగా ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటి కేసులను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. శనివారం ఎస్సీ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, డిసిపి రాజ మహేంద్రనాయక్‌లతో కలిసి ఎస్‌సి, ఎస్‌టి యాక్ట్‌పై జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మా నిటరింగ్ కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 14 ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటి కేసు లు నమోదయ్యాయని, వా టిని త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ఈ నెల 30వ తేదీ లోగా పౌరహక్కుల దినాన్ని నిర్వహించాలన్నారు. ఈ సమీ క్ష సమావేశంలో జిల్లా షెడ్యూల్డ్ కులా అభివృద్ధి అధికారి కె దయానందరాణి, డిసిఎస్‌ఒ రోజారాణి, డిఎఒ వినోద్‌కుమార్, డిఇఒ రాము తదితరులు పాల్గొన్నారు.

## మతోన్మాద విధానాలను నిరసిస్తూ ఉద్యమాలు

ఈనెల 25న వామపక్షాల జిల్లా సదస్సు



ప్రజాపక్షం / వరంగల్ ప్రతినిధి : ప్రజల మధ్య చిచ్చుపెట్టే మతోన్మాద విధానాలు, చర్యల పట్ల అప్రమత్తంగా ఉండేందుకు క్షేత్ర స్థాయిలో కృషి చేయాలని అందుకు ఈ నెల 25న వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో జరిగే జిల్లా సదస్సును జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి చింతమల రంగయ్య, ఎంసిపిఐ(యు) కేంద్ర కమిటీ సభ్యులు గోనె కుమారస్వామి, న్యూడెమోక్రసీ జిల్లా నాయకుడు రాచర్ల బాలరాజు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి చిర్ర సూరి పిలుపునిచ్చారు. వామపక్షల పార్టీల జిల్లా బాధ్యుల సమావేశం శనివారం ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అధ్యక్షతన స్థానిక ఓంకార్ భవన్‌లో జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత ప్రజాస్వామ్య లౌకిక వ్యవస్థను రాజ్యాంగాన్ని కాపాడుకోనేందుకు రాజకీయాలకతీతంగా ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు కృషి చేయాలని కేంద్ర ప్రభుత్వ మతోన్మాద మనువాద వినాశనకర విధానాలను ఎండగడుతూ ప్రజల మధ్య ఐక్యతను పెంపొందించాలని ఆ దిశలో వామపక్ష కమ్యూనిస్టు పార్టీలు కృషి చేస్తున్నాయని అందులో భాగంగానే దేశవ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయని ఈ క్రమంలో ఈ నెల 25న మతోన్మాద వ్యతిరేక జిల్లా సదస్సును వరంగల్ లోని శివనగర్‌లో గల సురేందర్ భవన్‌లా జరుగుతుందని దీనికి ఆయా పార్టీల రాష్ట్ర నాయకులు హాజరై ప్రసంగిస్తారని వారు తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు నర్ర ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

## ఐఐటి అంటే రైట్ ఆఫ్ ఇండియా

నీతి అయోగ్ సిఇఒ సుబ్రహ్మణ్యం

ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి: ఐఐటీలు అంటే రైట్ ఆఫ్ ఇండియాగా మారిందని ఇక్కడ చది వే విద్యార్థులు రీసర్స్ బృందం దేశ పురోగతికి ఎంతో సహకారాన్ని అందించాయని నీతి అయో గ్ సిఇఒ సుబ్రహ్మణ్యం కొనియాడారు. శనివా రం సంగారెడ్డి జిల్లా కంది మండలం ఐఐటి హై దరాబాద్‌లో 13 వ స్నాతకోత్సవ సంబరాలను ఘనంగానిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొత్తం 1100 మంది విద్యార్థుతు వివిధ డీగ్రీ సర్టిఫెకెట్లను అందుకున్నారు. ఈ సందర్భం గా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మనం తీసుకునే పట్టా సర్టిపిట్‌లో ఉండదని, మనం సమాజానికి ఇచ్చే సహకారంతోచూపుతోందని అన్నారు. ప్ర స్తుతం దేశ వ్యాప్తంగా ఉన్న ఐఐటిలు చేస్తున్న సేవలు ఎంతో గొప్పవని కోవిడ్ వంటి విపత్కరమైన సందర్భాల్లో ఐఐటి విద్యార్థులు రిసెర్చ్ బృందం అందించిన తమ సహకారాన్ని ఎన్నడూ దేశం మరిచిపోదని కొనియాడాలరు. వికసిత్ భారత్‌లో భాగంగా 2024 నాటికి ప్రపంచంలో నే దేశ ఎకానమీ రెండో స్థానంలో నిలిచేలా ముందుకు అడుగులు వేస్తుందని చెప్పారు. 2008లో స్థాపించిన ఐఐటి హైదరాబాద్ అతి తక్కువ కాలంలోనే వాటి ర్యాంకింగ్‌లో పదో స్థా నంలో నిలిచిందన్నారు. అనంతరం డైరెక్టర్ మూర్తి మాట్లాడుతూ దేశంలోనే మొదటిసారిగా ఇక్కడి క్యాంపస్‌లో సెమీ కండక్టర్ ట్రైనింగ్ నిర్వహించామని ఇందులో 620 మంది విద్యార్థులు ఎంట్రీలు సాధించారని తెలిపారు. ఐఐటి 13 స్నాతకోత్సవంలో భాగంగా ఇక్కడ విద్యాభ్యా సం పూర్తి చేసిన మామిత ప్రజ్ఞ ప్రెసిడెన్సియల ఇండియా మెడల్ ఆవార్డు అందుకోగా తన్మై దత్త, భారతి, డిఆర్, అనిరుద్ శ్రీనివాసున్‌లు బంగారు పథకాలను అందుకున్నారు. వీరితోపాటు పలువురు విద్యార్థులు వెండి, ఇతర పతకాలు పట్టాలను అందుకున్నారు. ఐఐటి క్యాంపస్ ఆవరణలో పట్టాలు అందుకున్న విద్యార్థులతో వారి తల్లిదండ్రులతో అక్కడి వాతవరణం సంబురంగా మారింది.

## అదుపుతప్పి కారు బోల్తా

ఇద్దరు మృతి, నలుగురికి తీవ్ర గాయాలు



ప్రజాపక్షం/మనోహరాబాద్ : మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని మేజర్ గ్రామ పంచాయతీ కళ్ళకల్ జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ మూసాపేట్‌కు చెందిన భాస్కర్ రావు అనే వ్యక్తి కుటుంబ సభ్యులతో కలిసి అక్షరాభ్యాసం కోసం శనివారం ఉదయం బాసరలోని సరస్వతీ దేవి దర్శనానికి వెళ్తుండగా మండలంలోని కళ్ళకల్ గ్రామంలో బంగారమ్మ దేవాలయం వద్ద కారు డివైడర్‌ని ఢీకొట్టగా అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న గుంతలోకి దూసుకెళ్లి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో పిల్లలతో సహా 11 మంది ఉన్నారు. మంగబెల్లి ఆజారావు అనే మహిళా అక్కడికక్కడే మృతిచందగా ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న పోలీసులు ఘ టన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టి క్షతగాత్రులను తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. భాస్కర్ రావు పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కొరకు ఎర్రగడ్డలోని ఇఎస్ఐ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ భాస్కర్ రావు మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు. పో స్టుమార్టం అనంతరం మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు పోలీసులు వెల్లడించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమో దు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సుభాష్ గౌడ్ తెలిపారు.

## పేదల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు

ప్రజాపక్షం/హసన్‌పర్తి: పేదలను అభివృద్ధి చేయడమే మా ప్రభుత్వ లక్ష్యమని వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు అన్నారు. హసన్‌పర్తి మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయం పక్కన ఉన్న ట్రైనింగ్ సెంటర్‌లో శనివారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు లబ్ధిదారులకు అందచేశారు. హన్మకొండ, కాజీపేట, హసన్‌పర్తి, 55, 56, 65, 66 డివిజన్ పరిధిలో అనారోగ్యానికి గురైన వివిధ గ్రామాలకు చెందిన 80 మంది బాధితులకు మంజూరైన రూ. 28 లక్షల చెక్కులను అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆరోగ్యశ్రీ పథకం ద్వారానే కాకుండా ఆరోగ్యశ్రీ పథకం వర్తించని వ్యాధులకు, పేదలను ఆదుకోవాడం కోసం సీఎం రేవంత్ రెడ్డి లక్షల రూపాయలను మంజూరు చేస్తున్నారన్నారు. ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం రూపొందించిన పథకాలను ప్రజలు వినియోగించుకోవాలన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో ప్రజాకర్షక పథకాలను రూపకల్పన చేసిన సిఎం రేవంత్‌రెడ్డి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా బంగారు తెలంగాణ నిర్మాణమే ముందుకు సాగుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ లీగల్ సెల్ వైస్ ఛైర్మన్ నిమ్మాని శేఖర్‌రావు, హన్మకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రావు, నర్సింహారెడ్డి, మెట్టుగుట్ట ఛైర్మన్ పైడిపాల రఘు చందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## హాస్టల్, గురుకులాలలో హెల్త్ క్యాంపులు నిర్వహించాలి




**ప్రజాపక్షం / వరంగల్ ప్రతినిధి :** వరంగల్ వ్యాప్తంగా ఉన్న సంక్షేమ హాస్టళ్ళు, గురుకులాలలో హెల్త్ క్యాంపులు నిర్వహించాలని ఎఐఎస్‌ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ల్యాదాల్ల శరత్ ప్రభుత్వాన్ని కొరారు. శివనగర్ లోని తమ్మెర భవన్ ఎఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యాలయంలో ఖిలా వరంగల్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం మౌటం శివకుమార్ అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సందర్భాంగా శరత్ మాట్లాడుతూ వర్షా కాలం ప్రారంభమైన నేపద్యంలో అధిక వర్షాలు కురుస్తున్నందున జిల్లా లోని సంక్షేమ హాస్టళ్ళు , గురుకులాలలో విష జ్వరాలు, సీజనల్ వ్యాధులు సోకకుండా చర్యలు తీసుకోవాలని. మురుగునీటి కారణంగా దోమలు కుట్టడం వలన డెంగ్యూ, చికెన్‌గున్యా, మలేరియా లాంటి వ్యాధులను అరికట్టడంలో ప్రభుత్వం అప్రమత్తంగా ఉండాలని, వసతి గృహాలలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి విద్యార్థులకు సరైన వైద్యం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు మేకల అభిరామ్, ప్రభాస్, రాజు. సాయి తదితరులు పాల్గోన్నారు.

## నిర్మాణ పనులలో వేగం



**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధిః** జిల్లా కేంద్రంలో నూతన మెడికల్ కళాశాల, సమీకృత కలెక్టరేట్ భవనాల నిర్మాణ పనులలో వేగం పెంచి, త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర జిల్లా కేంద్రంలో నూతన మెడికల్ కళాశాల, సమీకృత కలెక్టరేట్ భవనాల నిర్మాణ పనులను పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ నిర్మాణ పనులలో వేగం పెంచాలని, అవసరమైతే అదనపు వర్కర్స్‌తో షిఫ్ట్‌ల వారిగా పనులు చేయించాలని నాణ్యత ప్రమాణాలు లోపించకుండా వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు.ములుగు మండల తహసీల్దారు విజయ భాస్కర్, తదితరులు ఉన్నారు.

## భూ నిర్వాసితులకు టౌన్‌షిప్



**ప్రజాపక్షం/వరంగల్‌ప్రతినిధిః** కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ భూములు ఇచ్చిన నిర్వాసితులకు టౌన్‌షిప్ ఏర్పాటు వేగవంగంగా చర్యలు తీసుకోవలని సంబధిత అధికారులను అదేశించారు. జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ భూ సేకరణ పురోగతిపై సంబంధిత శాఖల అధికారులతో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ కాకతీయ మెగా టైక్స్‌టైల్స్ పార్క్ భూములు అప్పజెప్పిన నిర్వాసితులకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వరంగల్ జిల్లా పర్యటనలో ఆదేశించిన విధంగా టౌన్‌షిష్ ఏర్పాటు చేసి అందులో అవసరమైర మౌళిక సదుపాయాలైన పాఠశాల, కమ్యూనిటీ హాల్, ప్లే గ్రౌండ్ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటుకు డిటెయిల్ ప్రాజెక్టు రిపోర్ట్ సిద్దం చేసి సమర్పించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. మ్యాప్‌లను సిద్ధం చేసి సమర్పించాలని ఇరిగేషన్,టిజిఐఐసి అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టరు సంధ్యారాణి, ఆర్‌డివో కృష్ణవేణి, టిజిఐఐసి జోనల్ మేనేజర్ అజ్మీర స్వామి, ఈఈ సునీత, జిల్లా ఆర్ అండ్ బి అధికారి జితేందర్‌రెడ్డి, నటరాజ్, తహసిల్దార్లు రియాజుద్దీన్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గోన్నారు.

## జలపాతానికి రాకపోకలు బంద్

**ప్రజాపక్షం/బోథ్ :** బోథ్ మండలం పొచ్చెర గ్రామ సమీపంలో పొచ్చెర జలపాతానికి రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు కొత్త నీరు రావడంతోజలకళ సంతరించుకుంది. జలపాతం అందాలు చూసేందుకు పర్యాటకులు వచ్చే అవకాశం ఉంది. అయితే జలపాతం వద్ద అవాంచనీయ సంఘటనలు జరగకుండా నిరోధించేందుకు ఈ నెల 20నుంచి 22 వరకు జలపాతం రోడ్డును మూసి వేసినట్లు తెలిపారు.

# ఏకతాటిపైకి ఆర్‌టిసి కార్మిక సంఘాలు

సంస్థలో కార్మిక సంఘాల పునరుద్ధరణ, అధికారుల వేధింపులు, పనిభారాల విముక్తిపై చర్చించిన నేతలు



**ప్రజాపక్షం/హైదరాబాద్:** న్యాయమైన హక్కులు సాధించుకునేందుకు టిజిఎస్ ఆర్‌టిసి కార్మిక సంఘాలు ఏకతాటిపైకి వచ్చాయి. సమష్టి పోరాటాలతోనే ట్రేడ్ యూనియన్‌లహక్కులు సాధించుకుంటామని కార్మిక సంఘాల నేతలు ప్రకటించారు. ఆ దిశ ఉద్యమ కార్యాచరణను త్వరలోనే ప్రకటిస్తామని వెల్లడించారు. టిజిఎస్ ఆర్‌టిసి ప్రభుత్వంలో విలీనం చేయడం, టిజిఎస్ ఆర్‌టిసిలో ఏర్పాటు చేసిన ఎంప్లాయీస్ వెల్ఫేర్ బోర్డు తొలగించి, ఎప్పటి మాదిరిగానే కార్మిక సంఘాల కార్యకలాపాల అనుమతి కోసం, పనిభారాల తగ్గింపు, కార్మికులపై అధికారుల వేధింపులు తదితర అంశాలపై శనివారం హైదరాబాద్‌లోని ఎంప్లాయీస్ యూనియన్(ఇయు) కార్యాలయంలో టిజిఎస్ ఆర్‌టిసి కార్మిక సంఘాల నేతల సమావేశం జరిగిందని ఇయు అధ్యక్షుడు ఎస్.బాబు తెలిపారు. ఈ సమావేశంలో ఎం. థామస్ రెడ్డి(తెలంగాణ మజ్దూర్ యూనియన్), జి.ఆర్.రెడ్డి (స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్), ఎం.డి. మౌలానా(నేషనల్ మజ్దూర్ యూనియన్) హాజరయ్యారు. వారు మాట్లాడుతూ టిజిఎస్ ఆర్‌టిసిని ప్రభుత్వంలో విలీనం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వంలో విలీనం చేసేందుకు గెజిట్‌విడుదలైన ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆ దిశగా చర్యలు ఎందుకు తీసుకోలేకపోయిందని ప్రశ్నించారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ అమలు చేయలేకపోయిందని విమర్శించారు.

**టిజిఎస్ ఆర్‌టిసిలో ట్రేడ్ యూనియన్‌ల పునరుద్ధరణ కోసం తెగించి పోరాడుదాం..**

టిజిఎస్ ఆర్‌టిసిలో ట్రేడ్ యూనియన్‌ల పునరుద్ధరణ ఖచ్చితంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇందు కోసం తెగించి పోరాడాల్సిన అవసరం ఉందని నాయకులు పిలుపునిచ్చారు. అన్ని కార్మిక సంఘాలను పునరుద్ధరించాలని, అందుకోసం పారిశ్రామిక వివాదాన్ని లేవనెత్తుతూ లేబర్ కమిషనర్‌కు ఈనెల 24 తేదీలోపు లేఖలు అందచేయాలన్నారు. తదుపరి వారం రోజుల తర్వాత అన్ని ట్రేడ్ యూనియన్‌ల నాయకులు సంయుక్తంగా వెళ్లీ లేబర్ కమిషనర్‌పై సంయుక్త సమావేశం నిర్వహణ కోసం ఒత్తిడి తేవాలని నిర్ణయించారు. టిజిఎస్ ఆర్‌టిసిలో కార్మిక సంఘాల స్థానంలో ఎంప్లాయీస్ వెల్ఫేర్ బోర్డులను ఏర్పాటు చేయడం చట్ట విరుద్ధమని నేతలు మండిపడ్డారు. కార్మిక సమస్యలను పరిష్కరించలేని ఎంప్లాయీస్ వెల్ఫేర్ బోర్డులు ఎందుకని వారు ప్రశ్నించారు. ఈ బోర్డుల వల్ల కార్మికులకు ఒరిగిందేమీ లేదన్నారు. ట్రేడ్ యూనియన్‌ల అవసరం ఇప్పుడు కార్మికులకు ఎంతో ఉందన్నారు. కార్మికులపై విపరీతమైన పని భారం పెరిగిందన్నారు. వారిపై యాజమాన్యపు వేధింపులు ఎక్కువయ్యాయని నేతలు ఆవేదన వ్యక్తం చేశారు.

**జెఎసి ఆధ్వర్యంలో సుదీర్ఘపోరాటానికి సన్నద్ధం..**

కార్మిక పరిషత్ ప్రధాన కార్యదర్శి, బహుజన కార్మిక యూనియన్ ప్రధాన కార్యదర్శి, బహుజన వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి సమావేశం నిర్ణయాలకు కట్టుబడి ఉంటామని తెలిపారు. సమస్యలను పరిష్కరించకపోతే రాబోయే రోజుల్లో అన్ని యూనియన్‌ల జాయింట్ యాక్షన్ మరో సుదీర్ఘమైన పోరాటానికి సిద్ధమవుతుందని, దానికి పూర్తి బాధ్యత ప్రభుత్వ, యాజమాన్యాలే వహించాలని హెచ్చరించారు. సంస్థలో పారిశ్రామిక శాంతి నెలకొనే దిశగా యాజమాన్యం స్పందించాలని వారు కోరారు. ఎంప్లాయీస్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహ్మద్ అహ్మద్ అలీ, ఉపాధ్యక్షులు ఎన్. బాల్ రెడ్డి, ఉప ప్రధాన కార్యదర్శులు పి.అప్పారావు, జె.రాఘవులు, గ్రేటర్ హైదరాబాద్ జోనల్ కార్యదర్శి ఎం.ఎ. మజీద్, టిఎంయు అధ్యక్షులు ఎ.ఆర్. రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్. కమలాకర్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి బి.నరేందర్, బి.డి.రావు, స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ గ్రేటర్ హైదరాబాద్ జోనల్ అధ్యక్షులు పి.చంద్రప్రకాష్, జోనల్ సెక్రటరీ జి.ఆర్.రెడ్డి, ఎన్‌ఎంయు ప్రధాన కార్యదర్శి ఎం.డి.మౌలానా, హైదరాబాద్ రీజనల్ సెక్రటరీ జి.రవికుమార్, సికింద్రాబాద్ రీజియన్ కార్యదర్శి జి.ఎస్.పాల్, జోనల్ సెక్రటరీ వి.బాబు, రాష్ట్ర కార్యదర్శి ఎస్.హరికిషన్, కె.సాయిబాబా పాల్గొన్నారు.

# సాగు భూముల్లో పోలీసు బెటాలియన్ వద్దు

నిరుపేద రైతుల పొట్టకొట్టొద్దు

సిపిఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకటరెడ్డి



**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** నిరుపేద రైతులు సాగు చేస్తూ జీవనం సాగిస్తున్న భూములలో పోలీస్‌బెటాలియన్ ఏర్పాటు చేయవద్దంటూ సిపిఐ జాతీయ సమితిసభ్యులు ఎమ్మెల్యే పల్లా వెంకటరెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో రైతులతో కలిసి 255 సర్వే నెంబర్ ప్రభుత్వ భూమినిపరిశీలించారు.పల్లా వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో అసైన్డ్ కమిటీ ఏర్పాటు చేసి నిరుపేద రైతులకు 255 సర్వే నెంబర్ లో అసైన్డ్ పట్టాలు అందించామని గుర్తు చేశారు. గత 50 సంవత్సరాలుగా స్థానిక రైతులు అట్టి భూములు సాగు చేసుకుంటూ తమ జీవనాన్ని కొనసాగిస్తున్నారని, కానీ ప్రస్తుత ప్రభుత్వం ఈ స్థలంలో పోలీసు బెటాలియన్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారంఉన్నదని, ప్రభుత్వం అలాంటి ఆలోచనలను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే స్థానిక రైతులు తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నాకు దిగి తమ గోడును వెళ్లబోసుకున్నారని, ప్రభుత్వం స్పందించి పోలీస్ బెటాలియన్ ఏర్పాటు నిర్ణయాన్ని ఉపసంహరించుకున్నట్లు ప్రకటన చేయాలని కోరారు. ప్రభుత్వం ససేమిరా అని పోలీస్ బెటాలియన్ ఏర్పాటుకు ముందుకు వెళితే రైతుల పక్షాన నిలబడి ప్రజాపోరుకు సిద్ధమైతామని రైతుల హామీ ఇచ్చారు. అంతేకాకుండా రానున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో సిపిఐ పార్టీ ఎమ్మెల్యేతో ఈ అంశాన్ని లేవనెత్తి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. రైతులు ఎవరు అధైర్య పడవద్దని పోలీస్ బెటాలియన్ ఏర్పాటు కాకుండా సిపిఐతరఫునఅండగాఉంటామనిహామీ ఇచ్చారు. సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు, నల్లగొండ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం,సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కె.శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య, సిపిఐ సీనియర్ నాయకులు దేశిడి నరేందర్‌రెడ్డి, మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, నాయకులు పల్లె శేఖర్ రెడ్డి, చిలువేరు అంజయ్య, కలకొండ సంజీవ,పొట్ట శంకరయ్య, భీమనపల్లిపెంటయ్య, గాలయ్య, రైతులు పాల్గొన్నారు.

## కరీంనగర్‌లో ఐఐఐటి ఏదీ?

ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠరెడ్డి



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధిః** కేంద్ర ప్రభుత్వం 23న ప్రవేశపెట్టే కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు రావాల్సిన విభజన హామీలు అమలు జరిగేలా కేంద్ర మంత్రి బండి సంజయ్ కేంద్రంపై ఒత్తిడి తేవాలని ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠరెడ్డి డిమాండ్ చేశారు. విభజన హామీ ప్రకారం పదేళ్లు దాటినా కరీంనగర్‌లో ఐఐఐటి ఏర్పాటుకాలేదని,కరీంనగర్‌జిల్లాకు రావాల్సిన ట్రిపుల్ ఐటీ గతంలో కర్ణాటక, రాయచూరుకు మంజూరు చేశారన్నారు. ఈ బడ్జెట్‌లో ఐఐఐటి మంజూరు చేయాలని, గతంలో కరీంనగర్ జిల్లాకు సైన్స్ సెంటర్, స్థలం కూడా మంజూరైనా నిర్మాణ పనులు ఇప్పటికీ ప్రారంభం కాలేదన్నారు. శాతవాహనయూనివర్సిటీకిన్యాక్‌గుర్తింపురాలేదన్నారు.శాతవాహన యూనివర్సిటీకి రూ.200 కోట్ల నిధులు తీసుకురావాలని, పార్లమెంటు పరిధిలో స్కిల్ డెవలప్ సెంటర్ ఏర్పాటు చేయాలని, కరీంనగర్ పార్లమెంటు పరిధిలోని విధ్యార్థి, నిరుద్యోగ యువతకు విద్య, ఉపాధి అవకాశాలు స్థానికంగా దక్కేలా కేంద్ర ప్రభుత్వ విద్యాసంస్థలు, చిన్న, పెద్ద తరహా కంపెనీలు, పరిశ్రమలు కరీంనగర్ పార్లమెంటు పరిధిలో ఏర్పాటు అయ్యేలా బడ్జెట్ కేటాయింపుల్లో మంజూరయ్యేలా కేంద్ర మంత్రి బండి సంజయ్ చొరవ తీసుకోవాలన్నారు. తెలంగాణ విభజన హామీల ప్రకారం తెలంగాణలో ప్రతి జిల్లాకో నవోదయ పాఠశాల, కేంద్రీయ విద్యాలయం, ఐఐఐటి, ఐఐఎం లాంటి అనేక ఉన్నత విద్యాసంస్థల కేటాయింపులు చేయాలని విభజన హామీ చట్టం చెప్పినప్పటికీ అమలు కాలేదన్నారు. విభజన హామీల అమలు జరిగేలా కేంద్ర మంత్రి బండి సంజయ్ కృషి చేయాలని మణికంఠరెడ్డి డిమాండ్ చేశారు.

## డ్రగ్స్ నియంత్రణకు తనిఖీలేవి?

చూసీ చూడనట్లు వ్యవహరించడం సరికాదు

**ప్రజాపక్షం/ నిజామాబాద్ ప్రతినిధి :** డ్రగ్స్ నియంత్రణకు ప్రభుత్వం ఒకవైపు కృషి చేస్తుంటే, ఎక్సైజ్ అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరించడం ఏంటని సిపిఐజిల్లా కార్యదర్శి పి.సుధాకర్ ప్రశ్నించారు. శనివారం నిజామాబాద్ ప్రోహిబిషన్, ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ కార్యాలయం ఎదుట సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా చేసి ఎక్సైజ్ అధికారికి వినతి పత్రంఅందజేసిసుధాకర్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్, గంజాయి, మత్తు పదార్థాలను అరికట్టాలనే సంకల్పంతో పని చేస్తుందని, అందుకు విరుద్ధంగా నగరంలోని 3 కల్లు డిపోలలో గీత కార్మికులను సిట్టింగ్ జీతం పేరుతో పక్కన పెట్టి చెట్ల నుండి కల్లు తీయకుండా కేవలం కల్తీతో ఆల్ఫ్రాజోలం, ఇతర మద్దు పదార్థాలను కలిపి కల్తీ కల్లు తయారు చేస్తున్న ఘనత కల్లు డిపోకు కాంట్రాక్టర్లదేనన్నారు. ఎక్సైజ్ నిబంధనల ప్రకారం ఏ కల్లు డిపోకు ఎక్కడ ఈత, తాటి, ఖర్జూర వనం కేటాయించారో ప్రజలకు తెలియపర్చాల్సినఅవసరం సంబంధిత ఎక్సైజ్ అధికారులపై ఉందన్నారు. నగరంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్, సీఐ, ఎస్సైలతో ఇతర సిబ్బంది ఉన్నప్పటికీనీటిలోఆల్ప్రాజోలం,ఇతర ప్రమాదకరమైన మత్తు పదార్థాలను కలిపి కల్తీకి బానిసలుగా చేసి, కల్తీ కల్లుకు బానిసలుగా మారుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కాంట్రాక్టర్లను వెంటనే అరెస్ట్ చేసి కల్తీ కల్లును తయారు చేస్తున్న డిపోలను, విక్రయిస్తున్న కల్లు దుకాణాలను సీజ్ చేయాలన్నారు. సీపీఐ జిల్లా నాయకులు ఓమయ్య, నర్సింగ్‌రావు, రఘురాం, సురేష్, గంగాధర్, అమర్, భాను, వంశీ పాల్గొన్నారు.

# కూలీలకు రూ.2.50లక్షల కోట్లు కేటాయించాలి

వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్‌కుమార్




**ప్రజాపక్షం/కరీంనగర్‌ప్రతినిధిః** కేంద్ర ప్రభుత్వం ఈ నెల 22 నుంచి ప్రవేశపెట్టే కేంద్ర బడ్జెట్‌లో ఉపాధి హామీ కూలీలకు రూ.2.50 లక్షల కోట్ల నిధులను బడ్జెట్‌లో కేటాయించాలని తెలంగాణ వ్యవసాయకార్మికసంఘంరాష్ట్రకార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్ ఆరోపించారు. శనివారం స్థానిక బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో బికెయంయు ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. సృజన్ కుమార్ మాట్లాడుతూ మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి 2023/24 ఆర్థిక సంవత్సరంలో కేవలం రూ.87వేల కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయించారని, దాని వల్ల జాబ్ కార్డు కలిగినకూలీలందరికీ పనికలగలేదని, కొంత మందికి ఉపాది హామీ పని దొరికిందన్నారు. బడ్జెట్‌లో కోత పెట్టడం వల్ల లక్షలాది మంది కూలీలు పనికి దూరమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి కూలీల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని గతేడాది కంటే తక్కువ కేటాయింపులు చేయకుండా రెండున్నర లక్షల కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయింపులు చేయాలన్నారు. ఉపాధి పథకం లక్ష్యం నెరవేరాలంటే దేశంలో జాబ్ కార్డు ఉన్న ఉపాధి కూలీలందరికీ పని కల్పించడానికి రూ.2.50 లక్షల కోట్ల రూపాయలు బడ్జట్ అవసరమవుతుందని నిపుణులు చెప్పినా కేంద్రం బేఖాతరు చేస్తోందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ తప్పుడు నిర్ణయాల వల్ల ఈ ఏడాది 1/3 వంతు ఉపాధి కూలీలు పనికి దూరమయ్యే ప్రమాదం ఏర్పడిందన్నారు. కేంద్ర ప్రభుత్వం పని కట్టుకుని బడ్జెట్‌లో నిధుల కేటాయింపులలో కోతపెడుతూ ఉపాధిహామీ పథకాన్ని ఎత్తివేయడానికి కుట్ర చే స్తోందని విమర్శించారు. పెరుగుతున్నధరలకుఅనుగుణంగాఉపాధి కూలీల వేతనాలు పెంచాలని, జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ 200 రోజుల పని కల్పించాలని డిమాండ్ చేశారు.కేంద్రప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న కూలీల సంక్షేమం పట్ల శ్రద్ధ చూపకుండా కార్పోరేట్ సంస్థలకు ఊడీగం చేస్తోందన్నారు. ప్రజా పంపిణీ, విద్యా, వైద్యం, గృహ నిర్మాణం, ఉపాధిహామీ తదితర పథకాలకు బడ్జెట్‌లో సరైన నిధులు కేటాయించకుండా తాను కార్పోరేట్ పక్షపాతినని నరేంద్ర మోదీ మరోసారి రుజువు చేసుకున్నారని విమర్శించారు. ఇప్పటికైనా ఉపాధి కూలీల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని బడ్జెట్‌లో కేటాయింపులు జరగాలని సృజన్ కుమార్ కేంద్ర ప్రభుత్వానికి హితవు పలికారు. జిల్లా అధ్యక్షుడు బోయిన అశోక్, నాయకులు నల్లగొండ శ్రీనివాస్, పీచు మల్లారెడ్డి, పురేల్ల వెంకటయ్య, మహంకాళి రాములు తదితరులున్నారు.

## అడవులు, జలపాతాల వద్ద అభివృద్ధి చర్యలు చేపట్టండి



**ప్రజాపక్షం/హైదరాబాద్:** రాష్ట్రంలో అదిలాబాద్, ఖమ్మం, మహబూబ్‌నగర్, వరంగల్ జిల్లాల్లో పచ్చని, దట్టమైన అడవులు,జలపాతాలను గుర్తించి,ఐటి ఉద్యోగులు, జాతీయ, అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించేలా ఆదాయాన్ని పెంచుకోవాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కమల్లు అన్నారు. హైదరాబాద్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో పర్యాటకశాఖమంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి పర్యాటక, సాంస్కృతిక, క్రీడా,ఎన్‌సిసి తదితర అంశాలపై శనివారం బడ్జెట్ సమీక్ష సమావేశం నిర్వహించారు. సాంస్కృతిక సారధి కళాకారులు గత ఏడు నెలలుగా ఏ విధులు నిర్వహిస్తున్నారని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మల్లు ఆరా తీశారు. కళాకారులను సమాజ అభివృద్ధికి పూర్తిగా వాడుకోవడం లేదని,వారి సేవలు వినియోగించుకునేందుకు ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. గత ప్రభుత్వం పదేళ్ల కాలంలో అనేక నిర్మాణాలు ప్రారంభించి మధ్యలో వదిలేసిందని, ఫలితంగా వందలాది కోట్ల రూపాయల ప్రజాధనం నిరుపయోగమైందని ఆరోపించారు. గతంలో ప్రారంభించి 90శాతం పూర్తి చేసిన భవనాలను గుర్తించి నిర్మాణాలు పూర్తి చేయాలని, మిగిలిన భవనాలు దశలవారీగా పూర్తి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలనిఆదేశించారు. రాష్ట్రంలో పెద్ద సంఖ్యలో క్రీడామైదానాలున్నాయని,వాటిని నిరుపయోగంగా ఉంచడం మూలంగా ఆక్రమణలు జరుగుతున్నాయని, అధికారులు వెంటనే స్పందించి నిత్యం క్రీడలను, మైదానాలను ఉపయోగించుకోవాలని ఆదేశించారు. రాష్ట్రంలోని రెసిడెన్షియల్ విద్యార్థులకు క్రీడా మైదానాల్లో క్రీడలు నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. కొన్నిచోట్ల క్రీడామైదానాలు ఆక్రమణలకు గురైనట్టుగా సమాచారం ఉన్నదని,వెంటనే ఆ విషయాలపై దృష్టి సారించి ఆక్రమణ దారులను ఖాళీ చేయించాలని ,ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని భట్టి విక్రమార్క ఆదేశించారు. ఏడాది మొత్తంగా క్రీడామైదానాల్లో యాక్టివిటీ ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు.సొంత ఆస్తులు,లీజ్‌లోఉన్నఆస్తులవివరాలపై సమగ్ర నివేదికను ప్రభుత్వానికి సమర్పించాలని ఆదేశించారు. ఔటర్ రింగ్ రోడ్డు, భారీ నీటిపారుదల ప్రాజెక్టులు, అడవులను పర్యాటక సాంస్కృతిక శాఖలు పెద్ద సంఖ్యలో వినియోగించుకుని ఆదాయం పెంచుకోవాలని సూచించారు. కల్చర్ అంటే ఆటలు పాటలుఅనుకుంటున్నారని, కానీ కల్చర్ అంటే జీవన విధానం అని చాలామందికి తెలియదన్నారు.మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు.కళాకారులుప్రజలజీవనవిధానంలోమెరుగైన మార్పులు తెచ్చేందుకు, తీసుకునే ఆహారం, వేసుకునే దుస్తులుఅన్ని అంశాలపైనప్రజానీకాన్ని చైతన్యం చేయాల్సిన అవసరం ఉందన్నారు.చెక్‌పోస్ట్‌లను ఆధునికీకరించేందుకు ప్రణాళికలు చేయాలని ఆదేశించారు. సంస్కృతి, వారసత్వ సంపద ఘనంగా ఉన్నా వాటిని వినియోగించుకుని ఫలితాలుసాధించలేకపోతున్నామన్నారు.రాబోయేరోజుల్లో పర్యాటకులను ఆకర్షించేందుకు దృష్టి సారించాలన్నారు.స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, వాణిజ్య పన్నుల శాఖ ఉన్నతాధికారి ఎస్‌ఎరిజ్వి, వైఎటిసి ప్రిన్సిపల్ సెక్రెటరీ వాణి ప్రసాద్, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్, యూత్ సర్వీసెస్ డైరెక్టర్ వాసం వెంకటేశ్వర్లు, ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారి శ్రీధర్, ఆర్కియాలజీ డైరెక్టర్ భారతి హోలికేరి, టూరిజం కార్పొరేషన్ ఎండి ప్రకాష్ రెడ్డి, టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ ఇలా త్రిపాఠి పాల్గొన్నారు.

## కొనసాగిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

స్కీములకు చెందిన బకాయిలను శనివారం వరకు ప్రభుత్వం చెల్లించకపోతే రాష్ట్రవ్యాప్తంగా స్పెషాలిటీ ఆసుపత్రులలో ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అందిస్తున్న నగదు రహిత సేవలను రద్దు చేసుకుంటామని తెలంగాణ స్పెషాలిటీ ఆసుపత్రుల అసోసియేషన్ హెచ్చరించింది. దీంతో వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తక్షణం స్పందించారు. తెలంగాణ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల అసోసియేషన్ ప్రతినిధులతో చర్చించారు. ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ ద్వారా చెల్లించాల్సిన గత బకాయిలను ముఖ్యమంత్రి రేవంత్ రెడితో చర్చించి త్వరలోనే అందజేస్తామని హామీనిచ్చారు. అలాగే, ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ ద్వారా స్పెషాలిటీ హాస్పిటల్స్‌కు అందిస్తున్న నగదు రహిత సేవలకు క్రమం తప్పకుండా నెలవారీగా చెల్లింపులు జరిగేలా కృషి చేస్తామని తెలిపారు. దీంతో తెలంగాణ స్పెషాలిటీ హాస్పిటల్స్ అసోసియేషన్ నగదు రహిత చెల్లింపుల రద్దు నిర్ణయాన్ని ఉపసంహరించుకుంది. అలాగే, నిరంతరం నగదు రహిత సేవలను కొనసాగిస్తామని అసోసియేషన్ ప్రతినిధులు మంత్రి దామోదర్ రాజనర్సింహకు లేఖను అందజేశారు. ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్టు ద్వారా అందిస్తున్న నగదు రహిత సేవలకు ఎటువంటి ఆటంకం కలగకుండా మెరుగైన వైద్య సేవలను నిరంతరం అందించాలని స్పెషాలిటీ ఆసుపత్రుల అసోసియేషన్‌ను కోరారు.

## రెడ్‌కార్నర్ నోటీసులు

(మొదటి పేజీ తరువాయి)

మరికొన్ని రోజులు సమయం పడుతుందని ఇటీవలే ఒక లేఖను దర్యాప్తు అధికారులకు పంపించారు. ప్రభాకర్ రావు నిజంగా అమెరికాలో చికిత్స చేయించుకుంటున్నారా? లేదా దర్యాప్తును నీరుగాద్చేందుకు కుట్రకు పాల్పడుతున్నారా? అనే విషయాలు అధికారులు తేల్చుకోలేకపోతున్నారు. ఏదేమైనా ఆయనను ఈ కేసులో విచారించాల్సిందేనని దర్యాప్తు అధికారులు దృఢ నిశ్చయంతో ఉన్నారు. అమెరికాలో ఉన్న ప్రభాకర్ రావుని రప్పించేందుకు దర్యాప్తు అధికారులు రెండు నెలల క్రితమే కోర్టు నుంచి అనుమతి కూడా పొందారు తీసి కూడా జారీ చేశారు.అయినాఅతను రాకపోవడంతో తాజా గా ఇంటర్పోల్ సహాయంతో రెడ్‌కార్నర్ నోటీ సు జారీ చేశారు. ప్రభాకర్ రావు నువ్వు విచారిస్తే గాని ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో రాజకీయ నేతల పేర్లు బయట పడే అవకాశాలు ఉన్నాయి .ఫోన్ టాపింగ్ వ్యవహారం కేసులో దర్యాప్తు అధికారులు తీగను మాత్రమే లాగారు, ఇంకా డొంక కదలాల్సి ఉంది. ప్రభాకర్ రావును రప్పించేందుకు చట్టపరంగా ఉన్న అంశాలన్నింటిని పరిగణలోకి తీసుకుంటామని దర్యాప్తు అధికారులు అంటున్నారు. ఆయనతో పాటు అమెరికాలో ఉన్న 'మా ఛానల్ ఎం.డి శ్రవణ్‌ను కూడా ఇండియాకు రప్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని దర్యాప్తు అధికారులు అంటున్నారు.

## 23న కేంద్ర బడ్జెట్

(మొదటి పేజీ తరువాయి)

తెలపనుంది. పార్లమెంటు సమావేశాల తొలి రోజైన సోమవారం నాడు ఆర్థిక సర్వేను కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ సభ ముందుంచుతారు. వర్షాకాల సమావేశాల నేపథ్యంలో పార్లమెంటులోని రాజకీయ పక్షాల నాయకులతో పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజీజు సమావేశం అయ్యారు. పార్లమెంటులో తమ పార్టీ బలమైన ప్రతిపక్ష పాత్ర పోషిస్తుందని, ఒడిషా ప్రయోజనాల కోసం దూకుడుగా సమస్యలను లేవనెత్తుతుందని బిజెడి అధినేత , ఒడిషా మాజీ సిఎం నవీన్ పట్నాయక్ ఇప్పటికే ప్రకటించారు. బిజెడి పార్లమెంటరీ పార్టీ నాయకుడిగా ఎన్నికైన నవీన్ పట్నాయక్ తమ ఎంపిలతో మాట్లాడుతూ ఒడిషాకు ప్రత్యేక హోదా కోసం డిమాండ్ చేయాలని సూచించారు. ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో ప్రభుత్వ వాటాను 51 శాతానికంటే తగ్గించే ప్రయత్నాలను ప్రతిపక్షం అడ్డుకుంటుందని కాంగ్రెస్ నేత జైరామ్ రమేశ్ గత వారం స్పష్టం చేశారు.

## యుపిఎస్‌సి చైర్మన్ మనోజ్ సోనీ రాజీనామా

(మొదటి పేజీ తరువాయి)

చైర్మన్‌గా ఉండటానికి ఆసక్తి చూపడం లేదని, రిలీవ్ కావాలనుకుంటున్నారని సంబంధిత వర్గాలు తెలిపాయి. రాజీనామా అనంతరం సామాజిక సేవ, మతపరమైన కార్యకలాపాలకు అంకితం కావాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. యుపిఎస్‌సిలో నియామకానికి ముందు సోనీ మూడు పర్యాయాలు యూనివర్సిటీలో వైస్‌ఛాన్సలర్‌గా పనిచేశారు. వీటిలో గుజరాత్‌లోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీ విసిగా ఆగస్టు 1, 2009 నుంచి జులై 31, 2015 వరకు వరుసగా రెండు పర్యాయాలు విధులు నిర్వహించారు. 2005 ఏప్రిల్ నుంచి 2008 ఏప్రిల్ వరకు బరోడా మహారాజా సాయాజీరావు విశ్వవిద్యాలయం విసిగా ఉన్నారు. మహారాజా సాయాజీరావు విశ్వవిద్యాల యంలో పని చేస్తున్న సమయంలో.. సోనీ దేశంలోనే అత్యంత పిన్న వయస్కుడైన వైస్ ఛాన్సలర్. 1991 2016 మధ్య కాలంలో సర్దార్ పటేల్ విశ్వవిద్యాలయం (ఎస్‌పియు), వల్లభ్ విద్యానగర్‌లో అంతర్జాతీయ సంబంధాల పాఠాలను బోధించారు.

Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at D.No 1- 6-75, Suravaram Venkataram Reddy Bhavan, Subhashnagar, Mahabubnagar - 509001, Telangana State, RNI TELTEL /2018/76758 **Editor : Makkena Subbarao,** E-mail : editorprajapaksham@gmail.com

## సమస్యలు పరిష్కారం కోసం మహాధర్నా

### విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర నాయకులు ఆందోజు సత్యంచారి

**ప్రజాపక్షం/వనస్థలిపురం:** తెలంగాణ రాష్ట్రంలో విశ్వబ్రాహ్మణ సమస్యలు పరిష్కారం కోసం నేడు ఇందిరా పార్క్ వద్ద ధర్నా చౌక్‌లో మహా ధర్నా నిర్వహిస్తున్నట్లు విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర నాయకులు ఆందోజు సత్యంచారి అన్నారు. శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో పనిలేక కమ్మర, వడ్రంగు లు అనేక మంది అవస్థలు పడుతున్నారని రాష్ట్ర ప్రభుత్వం వారికి పనిదినం కల్పించి వారికి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. వారి కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసేదాక ఆందోళన నిర్వహిస్తామన్నారు. 21న జరిగే మహా ధర్నా విశ్వబ్రాహ్మణులు అధిక సంఖ్యలో పాల్గొని ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. సమష్టిగా పోరాటం చేసి సమస్యలను పరిష్కరించుకుందామని ఆయన స్పష్టం చేశారు.

## ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్‌కు సత్కారం

**ప్రజాపక్షం/వనస్థలిపురం:** తెలంగాణ రాష్ట్ర ట్రైకార్ కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన తేజావత్ బెల్లయ్య నాయక్‌ను రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి జాలే వెంకట్‌రెడ్డి మర్యాదపూర్వకంగా శనివారం వారి కార్యాలయంలో కలిసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ గుర్తిస్తుందన్నారు. పార్టీలో ఉన్న ప్రతి నాయకులను నామినేట్ పదవులు ఇవ్వడంలో కాంగ్రెస్‌కే సాధ్యమని ఆయన గుర్తు చేశారు. బడుగుబలహీన వర్గాల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. అందరికీ భరోసా ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మన్సూరాబాద్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుడ్డ సత్యనారాయణ, చర్ల రమేష్, మున్నా జానీ బాయ్, అచ్చంపేట నియోజకవర్గ నాయకుడు ఉద్దంగడ్డ రాజు తదితరులు పాల్గొన్నారు.

## బోనాల పండుగ ఏర్పాట్ల పరిశీలన



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** నేడు జరగనున్న సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి బోనాల పండుగ ఏర్పాట్లను శనివారం జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి కాట పరిశీలించారు. ఉజ్జయిని మహంకాళి ఆలయంతో పాటు పలు దేవాలయాలకు సంబంధించిన రూట్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. పారిశుద్ధ్యం, మొబైల్ టాయిలెట్స్ తదితర అంశాలపై అధికారులకు దిశ నిర్దేశం చేశారు. ఎప్పటికప్పుడు ఫీల్డ్‌లో అందుబాటులో ఉండాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. జోనల్ కమిషనర్ ఎన్. రవి కిరణ్ తదితరులు ఉన్నారు.

## వరద నీటి తొలగింపునకు చర్యలు



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో నగరంలో కురుస్తున్న వర్షాల జిహెచ్ఎంసి అధికారులుఅప్రమత్తమై ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టారు. నగరవ్యాప్తంగా శుక్రవారం రాత్రి, శనివారం తెల్లవారుజామునుండి కురిసిన వర్షంతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వర్షాకాల అత్యవసర బృందాలు, స్టాటిక్ బృందాలు రంగంలోకి దిగి నిలిచిన నీటిని ఎప్పటికప్పుడు తొలగిస్తున్నారు. ఆయా అధికారుల పర్యవేక్షణ నిరంతరంగా కొనసాగుతుంది. ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడకుండా ఆయా విభాగాల అధికారులు పూర్తి సమన్వయంతో పనిచేస్తున్నారని అధికారులు తెలిపారు. ఎప్పటికప్పుడు వాతావరణశాఖ హెచ్చరికలను నగర ప్రజలకు తెలియజేస్తూ అప్రమత్తం చేస్తున్నామన్నారు. వర్షాలతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారు. మాన్సూన్ సీజన్‌లో ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఎప్పటి కప్పుడు వాటర్ లాగింగ్ పాయింట్‌ల వద్ద నిలిచిననీరును తొలగించేందుకు 238 స్టాటిక్, 154 మాన్సూన్ ఎమర్జెన్సీ బృందాలను జిహెచ్ఎంసి ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. వాటికి తోడు హైడ్రా ద్వారా 30, సిఆర్ఎంపి ద్వారా 29 మాన్సూన్ ఎమర్జెన్సీ బృందాలు నిరంతరం క్షేత్ర పరిధిలో బాధ్యతాయుతంగా వాటర్ లాగింగ్ పాయింట్ల వద్ద నిలిచిన నీటిని ఎప్పటికప్పుడు తొలగిస్తున్నారని చెప్పారు.

## భూ బాధితుల సమస్యలు పట్టవా?



**ప్రజాపక్షం/షాబాద్ :** చందనవెల్లి, హైతాబాద్ భూ బాధితుల సమస్యలను పరిష్కారించేందుకు కృషి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడిని చేవెళ్ల ఎమ్మెల్యేకాలే యాదయ్యను శనివారం షాబాద్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గూడుర్ నర్సింగ్ రావు ఆయన నివాసంలో కలిసినట్లు పేర్కొన్నారు. షాబాద్ మండలంలోని భూములు కొల్పోయిన రైతులకు ఇంటి స్థలాలు, షాబాద్ మండల అభివృద్ధికి అధిక నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రికి వివరించామని బిఆర్ఎస్‌నాయకులు నర్సింగ్‌రావు తెలిపారు.

## విద్యార్థులకు భవిష్యత్తుపై భరోసా




**ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధి:** భారతీయ నూతన ఇంజనీరింగ్ విద్యారంగంలో సమూహమార్పులను అందివుచ్చుకుని సామాన్యులకు సైతం ఆధునాతన ఇంజనీరింగ్ విద్యను అందించే లక్ష్యంతో లాబ్రిన్ టెక్ స్కిల్స్ యూనివర్సిటీ పంజాబ్ నూతన ఒరవడికి శ్రీకారం చుట్టిందని ఆ సంస్థ పంజాబ్ అడ్మిషన్స్ డైరెక్టర్ సచిన్ జైన్ చెప్పారు.శనివారం ఎల్.బి.నగర్ డాక్టర్ కాలనీలోని ఓ ప్రైవేట్ కాన్ఫరెన్స్ హాల్లో విద్యార్థులకు,విద్యార్థుల తల్లిదండ్రులకు, ఇంజనీరింగ్ విభాగంలో అత్యంత అనుభవజ్ఞులైన ప్రముఖులతో బ్రిన్ టెక్ స్కిల్స్ పంజాబ్ యూనివర్సిటీ వారి ఆధ్వర్యంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన అడ్మిషన్స్ ఇంచార్జి శ్రీనివాస రావు ఏలూరి అధ్యక్షతన ఏర్పాటు చేసిన స్కిల్స్ డెవలప్మెంట్ అవేర్నెస్ కార్యక్రమానికి లాబ్రిన్ టెక్ సెల్స్ యూనివర్సిటీ పంజాబ్ అకాడమిడ్ డీన్ ధామీలతో కలిసి అడ్మిషన్స్ డైరెక్టర్ సచిన్ జైన్ ముఖ్యతిధిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయ భాగాలకు చెందిన ప్రముఖులు విద్యార్థులు, తల్లితండ్రులు వివిధ అంశాలపై లేవనెత్తిన అంశాలకు సమాధానాలు ఇచ్చారు. అనంతరం అడ్మిషన్స్ డైరెక్టర్ సచిన్ జైన్ మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో భారతీయ విద్యారంగంలో వస్తున్నటువంటి మార్పులకు అనుగుణంగా యూనివర్సిటీలో విద్యతోపాటు స్కిల్స్ డెవలప్మెంట్ పై ప్రత్యేక ప్రోగ్రాంను ప్రవేశపెట్టడంతోపాటు ఇంజనీరింగ్ విద్యార్థులకు నాలుగు ఏండ్ల కాలంలో విద్య పూర్తయ్యే సమయానికి నూటికి నూరు శాతం ఉద్యోగ భద్రత కల్పించడం తమ యూనివర్సిటీ బాధ్యతన్నారు.ఇంజనీరింగ్ విద్యార్థులకు యూనివర్సిటీలో తక్కువ ఫీజులతో అత్యుత్తమమైనటువంటి విద్య ను అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు.ఇంజనీరింగ్ విద్యావిధానంలో నాలుగో సంవత్సరం ప్రత్యేకంగా స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామింగ్ను ప్రత్యేకంగా ప్రవేశపెట్టి విద్యార్థులకు విద్యా ఒరవడిని నేర్పించడం జరుగుతుందన్నారు.విద్యార్థులు నూతన ప్రాజెక్టులకు అవసరమైనటువంటి సదుపాయాల కల్పన, ఉద్యోగ,వ్యాపార తదితర అంశాలపై విద్యార్థుల యొక్క అభిష్టం మేరకే స్కిల్ డెవలప్మెంట్ విధానం ఆధారపడి ఉంటుందన్నారు.

### ఫైనల్ ఇయర్ లో ఓజెటి విద్యావిధానం

భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా ఈ యూనివర్సిటీలోనే 2024/25 విద్యావిధానం ప్రవేశపెట్టడం జరిగిందన్నారు.ఫైనల్ ఇయర్ లో ఓజెటి విద్యావిధానం,ఒక సంవత్సరం ఉద్యోగం చేయడంతో విద్యార్థులకు భవిష్యత్తుపై భరోసా పెరుగుతుందన్నారు. ఉన్నత శ్రేణి కంపెనీలతో సమూహమై ఉన్నటువంటి విద్యా విధానంలో నూటికి నూరు శాతం విద్యార్థులకు ఉద్యోగభద్రతా కల్పిస్తానుని ఆయన స్పష్టం చేశారు.

# విశ్వనగరంగా హైదరాబాద్

### రూ.లక్షా 50 వేల కోట్లతో మూసీ పనులు
### గోపన్‌పల్లి ఫ్లైఓవర్ ప్రారంభోత్సవంలో సిఎం రేవంత్‌రెడ్డి



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** త్వరలోనే మూసీనది ప్రణాళికలు సిద్ధం చేసి రూ.లక్షా 50 వేల కోట్లతో పనులను ప్రారంభించుకోబోతున్నామని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి వెల్లడించారు. మూసీరివర్‌డెవలప్‌మెంట్‌కు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, లండన్ నగరంలోని థేమ్స్ నదిలా మూసీని సుందరీకరిస్తామన్నారు. గోపన్‌పల్లిలోనిఫ్లైఓవర్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, స్థానిక ఎం.పి. కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఎంఎల్‌సి ఎం.మహేందర్ రెడ్డి, డిప్యూటి మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, స్థానిక ఎంఎల్ఎ ఆరికేపూడి గాంధీ, పలువురు, ఎంఎల్ఎ, ఎంఎల్‌సిలు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం మూసీ అంటే ముక్కు మూసుకునే పరిస్థితి ఉందన్నారు. రాబోయే ఐదేళ్లలో ప్రపంచ పర్యాటకులు సందర్శించేలా మూసీ అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. మూసీ అభివృద్ధి చూడగానే ప్రజా ప్రభుత్వం గుర్తొచ్చేలా తీర్చిదిద్దుతామని రేవంత్ రెడ్డి ప్రకటించారు.

**విశ్వనగరంగాహైదరాబాద్‌నుఅభివృద్ధి చేస్తాం**

హైదరాబాద్‌ను విశ్వనగరంగా చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. వచ్చే పదేళ్లలో భాగ్యనగరాన్ని మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు. శేరిలింగంపల్లిలో చెరువులను కాపాడుతామని అన్నారు. శేరిలింగంపల్లిని ఇంకా అభివృద్ధి చేస్తామని హామీనిచ్చారు. తెలంగాణకు 65 శాతం ఆదాయం భాగ్యనగరం నుంచే వస్తుందని అన్నారు. ఎక్కడ నుంచి వచ్చిన వారినైనా హైదరాబాద్ హక్కున చేర్చుకుటుందని చెప్పారు. హైదరాబాద్ నగరంలో సమస్యల పరిష్కారం కోసం ఓఆర్ఆర్ వరకు సమస్యల పరిష్కారం, అభివృద్ధి చేసేందుకు హైడ్రా ఏర్పాటు చేశామన్నారు. 2004 నుంచి 2014 వరకు కాంగ్రెస్ హయాంలోహైదరాబాద్ అభివృద్ధి చేశామని తెలిపారు. ఏపి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పునాదులు వేస్తే, దివంగత మాజీ సిఎం రాజశేఖర్ రెడ్డి అభివృద్ధి చేశారన్నారు. తాము ఇంకా హైదరాబాద్‌ను అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఐటి అంటే ఒక ముఖ్యమంత్రి, ఎయిర్ పోర్ట్ అంటే ఇంకో ముఖ్యమంత్రి గుర్తుకు వస్తారన్నారు. ప్రజాప్రభుత్వం అంటే గుర్తుకు వచ్చేలా అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ అభివృద్ధిలో మీరంతా భాగస్వాములు కావాలని కోరారు. వచ్చే పదేళ్లలో హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దడానికి మీ అందరి సహకారం ఉండాలని కోరుతున్నానని సిఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

## నీరు నిలిచే ప్రాంతాలపై పర్యవేక్షణ



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ట్రాఫిక్ సమస్యలు రాకుండా ముందస్తుగా అధికారులు, కాంట్రాక్టర్లు నిరంతరం వరదనీరు నిలిచే కేంద్రాలను పర్యవేక్షించాలని హైడ్రా కమిషనర్ అన్నారు. శేరిలింగంపల్లి, కూకట్ పల్లి జోన్‌ల పరిధిలోని నీరు నిలిచే కేంద్రాల నిర్వహణపై ఎస్.ఈ, ఈఈ, డి.ఈ, కాంట్రాక్టర్లతో కమిషనర్ జెఎన్‌టియు సమావేశ మందిరంలో శనివారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో కమిషనర్ ముందుగా శేరిలింగంపల్లి, కూకట్ పల్లి జోన్‌ల పరిధిలో ఉన్న నీరు నిలిచే ప్రాంతాలలో నిర్వహణలో ఎక్కడ సమస్యలు ఉన్నాయి, ఎక్కడెక్కడ క్లినింగ్ జరగడం లేదు, చెత్త ఏ ప్రాంతాల్లో అధికంగా నిలిచిపోయిందనే అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులకు వివరించారు. ఇలాంటి నీరు నిలిచే పాయింట్లలో యుద్ధ ప్రతిపదికన నీరు నిలిచే పాయింట్ల క్లినింగ్ చేయడంతో పాటు, చెత్త చేదరాన్ని తొలగించాలని, ప్రస్తుతం వర్ష కాలంలో ఈ జోన్ వాటర్ లాగింగ్ పాయింట్లలో ఏమైనా సమస్య వస్తే వరద నీరు ప్రవాహంపై ప్రభావం పడుతుందన్నారు. ముఖ్యంగా వరద నీరు రోడ్లపైకి రావడం ద్వారా ట్రాఫిక్ అంతరాయం కలుగుతుందన్నారు. తద్వారా ప్రజలు ఇబ్బందులకు గురవుతారన్నారు. ఈ జోన్‌ల పరిధిలో వాటర్ లాగింగ్ పాయింట్ల నిర్వహణలో అధికారులు అప్రమత్తం ఉండాలన్నారు. ఏదైనా సమస్య తలెత్తితే తక్షణమే సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. వర్షాలు నిలిచిన మూడు రోజుల అనంతరం నాలుగవ రోజున ప్రస్తుతం ప్రస్తవించిన సమస్యలు ఉన్న ప్రదేశాలను తిరిగి పర్యవేక్షణ చేస్తానని, అప్పటిలోపు అధికారులకు అప్పగించిన పనులు పూర్తి చేయాలని కమిషనర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జోనల్ కమిషనర్లు అపూర్వ చౌహాన్, ఉపేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# శాసనమండలిని రద్దు చేయాల్సిందే

### హైకోర్టు న్యాయవాది రాపోలు భాస్కర్



**ప్రజాపక్షం/వనస్థలిపురం:** తెలంగాణ రాష్ట్రంలో రాజ్యాంగ విరుద్ధంగా శాసన మండలి కొనసాగుతుందని, తక్షణమే రాష్ట్రపతి, గవర్నర్ జోక్యం చేసుకోని శాసన మండలిని రద్దు చేయాలని హైకోర్టు న్యాయవాది రాపోలు భాస్కర్ అభిప్రాయపడ్డారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ కౌన్సిల్ కీ రాజ్యాంగ భద్రత వెంటనే కల్పించి, అసెంబ్లీ సీట్లు 153కు పెంచ్చాలని ఆయన ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం 2014 సెక్షన్ 26 ప్రకారం ఎంఎల్‌ఎల సీట్లు 153 వరకుపెంచుతూ ఆర్డినెన్స్ తీసుకోరావాలన్నారు. 171ఆర్టికల్‌రాజ్యాంగంప్రకారంకౌన్సిల్ ఉన్నా... లేనట్లే అని ఆయన పేర్కొన్నారు. రాజ్యాంగం 105 సవరణ ద్వారా 2020 నుండి ఆంగ్లో ఇండియన్ సభ్యులను రద్దు చేయడంతో తెలంగాణ అసెంబ్లీ సభ్యులు 119 ప్రకారం తెలంగాణలో ఎంఎల్ఎ ల సంఖ్యలో 1/3 వంతు అంటే 40 నుండి కౌన్సిల్ కోటా 39కి పడిపోయిందన్నారు. రాజ్యాంగ ప్రకారం 40 తక్కువ కాకుండా ఉంటేనే కౌన్సిల్ అని రాజ్యాంగం 171 వివరిస్తుందన్నారు. డిసెంబర్ 7 నుంచి కొత్త అసెంబ్లీ ఏర్పాటు నుండి శాసన పరిషత్తు కౌన్సిల్ సభ్యులు ఎంఎల్‌సిల ఖర్చుకు, విధులకు చట్ట భద్రత లేదన్నారు. రేపు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల ప్రశ్నలకు సమాధానం చెప్పలేరన్నారు. రాజ్యాంగ రక్షకులైన రాష్ట్రపతి, గవర్నరు శాసన మండలి చైర్మన్ బాధ్యులుగా 171 ఆర్టికల్ గురించి ఏమి చేశారనిహైకోర్టు, సుప్రీంకోర్టు ప్రశ్నిస్తే ప్రభుత్వం దగ్గర సమాధానం లేదని వస్తుందన్నారు. రాజ్యాంగాన్ని అమలు చేయని వ్యవస్థగా భారత ప్రభుత్వము, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజాస్వామ్యానికి దెబ్బతీసినట్లుగా పౌర సమాజం ప్రశ్నిస్తుందన్నారు. మరొక వైపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన చట్టం 2014 సెక్షన్ 26 ప్రకారం 153 సీట్లు కేంద్ర వెంటనే పెంచే అవకాశం ఉందన్నారు. వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ రాజ్యాంగ భద్రత లేని కౌన్సిల్ కోటా పెంచాలని, భారత రాష్ట్రపతి, తెలంగాణ గవర్నర్, భారత ఎన్నికల కమీషన్, కౌన్సిల్ చైర్మన్ అత్యవసర వినతి పత్రం పంపినట్లు హైకోర్టు న్యాయవాది రాపోలు భాస్కర్ తెలిపారు. తెలంగాణలో ఒక వైపు అవకాశాలు...మరొక వైపు సంక్షోభాలు దురదృష్టకరం అని రాపోలు భాస్కర్ అవేదన వ్యక్తం చేశారు. కేంద్రం వెంటనే ఆర్డినెన్సు ద్వారా 153 సీట్లు ప్రకటిస్తే అన్ని సమస్యలు తీరిపోతాయని ఆయన గుర్తు చేశారు.

## రైతు కళ్ళల్లో ఆనందం

**ప్రజాపక్షం/షాద్‌నగర్:** రైతుల కళ్ళల్లో ఆనందం చూడాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, అందుకోసమే రుణమాఫీ చేయడం జరిగిందని షాద్‌నగర్ శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్ అన్నారు. శనివారం కొందుర్గు, జిల్లేడు చౌదరిగూడ మండల కేంద్రాల్లో పెద్ద ఎత్తున అన్నదాతలతో కలిసి కాంగ్రెస్ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించారు. కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్క చేయకుండా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌తోపాటు మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, మాజీ జడ్పిటిసి సభ్యుడు మామిడి శ్యాంసుందర్‌రెడ్డిలు ర్యాలీలో పాల్గొని అన్నదాతలకు నూతనోత్సాహం నింపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా అన్నదాతలకు రుణమాఫీ చేసిన ఘనత ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డికి దక్కుతుందని అన్నారు. శాసన సభ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో అమలు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, ఇప్పటికే ఉచిత ఆర్‌టిసి బస్సు ప్రయాణం, 200యూనిట్ల వంటి పథకాలను సైతం అమలు చేయడం జరిగిందని వివరించారు. తెలంగాణ రాష్ట్రంలోని నాలుగు కోట్ల ప్రజలకు రుణమాఫీ చేయడంతోపాటు సోనియాగాంధీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను ప్రణాళిక బద్దంగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. రైతు సమస్యలు తెలుసుకున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నదాతల కష్టాలను దూరం చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నట్లు వివరించారు. ఆగస్టు15నాటికి పూర్తి స్థాయిలో రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని తెలిపారు. మండల పార్టీల అధ్యక్షులు కృష్ణారెడ్డి, రాజు, మార్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మెర్ సయ్యద్ సాధిక్, అక్రమ్, సింగిల్ విండో చైర్మెన్ దామోదర్‌రెడ్డి, పురుషోత్తంరెడ్డి, జితేందర్‌రెడ్డితోపాటు మాజీ సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ బయో డీజిల్ తయారు చేస్తున్న పరిశ్రమ సీజ్



**ప్రజాపక్షం/షాద్‌నగర్:** ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా బయో డీజిల్ తయారు చేస్తున్న పరిశ్రమను సీజ్ చేయడంతోపాటు 12లీటర్ల సామార్థ్యం కలిగిన రెండు ట్యాంకర్లను సీజ్ చేసినట్లు రాష్ట్ర విజిలెన్స్, టాక్స్ ఫోర్స్ ఎస్‌పి శశిధర్ రాజు తెలిపారు. శనివారం రంగారెడ్డి జిల్లా నందిగామ మండల పరిధిలోని బైపాస్ రహదారికి సమీపంలో మూతపడిన పరిశ్రమలో ఈ అక్రమ దందా కొనసాగిస్తున్న ప్రాంతాన్ని తనిఖీ చేయడంతోపాటు అఫెక్స్ బయో ఫియోల్స్ పరిశ్రమను సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్‌పి శశిధర్ రాజు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా గుజరాత్ నుండి క్రూడాయిల్, వేస్టేజ్ ఆయిల్ తీసుకువచ్చి రంగారెడ్డి జిల్లా నందిగామ మండల శివారులోని బైపాస్ రహదారి సమీపంలోని మూతపడిన పరిశ్రమలో అఫెక్స్ బయో ఫియల్స్ తయారీ పరిశ్రమలో నకిలీ బయో డీజిల్‌ను తయారు చేస్తున్నారని వివరించారు. వచ్చిన సమాచారంతోనే తునికల శాఖ, విజిలెన్స్, టాక్స్‌ఫోర్స్‌తోపాటు ఐదు బృందాలుగా ఏర్పడి ఈ దాడులు చేసినట్లు తెలిపారు. అక్రమంగా డీజిల్ తయారు చేస్తున్న నిర్వాహకులకు నందిగామ మండల కేంద్రంలో ఓ పెట్రోల్ బంక్ ఉన్నట్లు తెలిపారు. ఆ బంక్‌లో డీజిల్ ఛాపిల్స్‌ను తీసుకొని పోరెన్సిక్ ల్యాబ్‌కు తరలించినట్లు, అక్రమంగా డీజిల్ తయారు చేస్తున్న పరిశ్రమను సీజ్ చేయడం తోపాటు 12వేల లీటర్ల సామార్థ్యం కలిగిన రెండు ట్యాంకర్లను సీజ్ చేసి నందిగామ పోలీసులకు అప్పగించినట్లు వివరించారు. నందిగామ అడ్డాగా ఎంత కాలం నుండి అక్రమ వ్యాపారం జరుగుతుందనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ పరంజ్యోతి, ఏఎస్‌పి ప్రభాకర్‌రావు, లీగల్ అధికారి శ్రీనివాస్‌రెడ్డి, డిఎస్‌ఓ ఎంఎస్ రథోడ్, సెల్స్ అధికారి అంకిష్‌కుమార్, షాద్‌నగర్ డివిజన్ సివిల్ సప్లై అధికారి వెంకట ప్రసాద్ ఉన్నారు.

## నేడు నీలం రాజశేఖర్‌రెడ్డి స్మారక ఉపన్యాసం

**ప్రజాపక్షం/హైదరాబాద్:** ''అసమాన భారతం: ఆర్థిక, రాజకీయ పార్శ్వాలు'' అనే అంశంపైన ఆర్థిక వేత్త, రాజకీయ విశ్లేషకులు డాక్టర్ పరకాల ప్రభాకర్ నీలం రాజశేఖర్ రెడ్డి స్మారక ఉపన్యాసం చేయనున్నారు. హైదరాబాద్,కొండాపూర్‌లోని సి.ఆర్. ఫౌండేషన్ ,నీలం రాజశేఖర్ రెడ్డి పరిశోధన కేంద్రంలో ఆదివారం జరగనున్న ఈ కార్యక్రమానికి విశ్రాంత భారత రాయబారి డైరక్టర్ డాక్టర్ టి. సురేష్‌బాబు అధ్యక్షత వహిస్తారని నీలం రాజశేఖర్ రెడ్డి పరిశోధన కేంద్రం కన్వీనర్ కె.అజయ్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో ప్రకటించారు.

## ధరణి ఆపరేటర్ లేక.. నిలిచిన రిజిస్ట్రేషన్ సేవలు



**ప్రజాపక్షం/కొత్తూరు:** ధరణి ఆపరేటర్ లేకపోవడంతోరిజిస్ట్రేషన్‌సేవలుపూర్తిగా నిలిచిపోయాయి. గత పదిహేను రోజుల నుండి కొత్తూరు మండల తహశీల్దార్ కార్యాలయలంలో ధరణి ఆపరేటర్ లేకపోవడంతో భూముల రిజిస్ట్రేషన్ కోసం వచ్చే రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. స్థానికంగా ధరణి ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్న వ్యక్తి హైదరాబాద్‌లోని సిసిఎల్‌కు బదిలీపై వెళ్ళడంతో స్థానికంగా ధరణి ఆపరేటర్ లేకుండాపోయాడు. రిజిస్ట్రేషన్ల కోసం వచ్చే ప్రజలు, రైతులు, వ్యాపారులు అనేక అవస్థలు పడుతున్నారు. స్థానిక తహశీల్దార్‌ను వివరణ కోరగా స్థానికంగా పనిచేసే ఆపరేటర్ బదిలీపై వెళ్ళడంతో ఇక్కడకు నూతనంగా ఆపరేటర్‌ను నియమించేందుకు కృషి చేయాలని రంగారెడ్డి జిల్లా ఆదనపు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. త్వరలోనే జిల్లా కేంద్రం నుండి ధరణి ఆపరేటర్‌ను పంపించేందుకు కృషి చేస్తున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ తెలిపినట్లు తహశీల్దార్ వివరించారు. ధరణి ఆపరేటర్ వచ్చేవరకు వేచి చూడాల్సిందేనని అంటున్నారు. రిజిస్ట్రేషన్ కార్యకలపాలు నిలిచిపోవడంతో ప్రభుత్వానికి కొంతమేర ఆదాయం తగ్గే అవకాశాలున్నాయని అంటున్నారు. అధికారులు నిర్లక్ష్యం వహించడంతోనే ఇలాంటి పరిస్థితులు ఏర్పడుతున్నాయని, ఉన్నతాధికారులు దృష్టి కేంద్రీకరించి సత్వరమే ధరణి ఆపరేటర్‌ను నియమించేందుకు కృషి చేయాలని కోరుతున్నారు.

# ఉజ్జయిని బోనాలకు సర్వం సిద్ధం

### ఏర్పాట్లు పూర్తి చేసిన అధికార యంత్రాంగం

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** నేడు జరగనున్న సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి బోనాల ఉత్సవాలకు లష్కర్ ముస్తాబైంది. ఉజ్జయిని మహంకాళి అమ్మవారి దేవాలయంతో పాటు ఇతర దేవలయాలను ఆలంకరించారు. వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన అధికార యంత్రాంగం ఏర్పాట్లు పూర్తి చేశారు. తెల్లవారు జాము నుంచే అమ్మవారికి బోనాల సమర్పించేందుకు తరలిరానున్నారు. దీంతో ఇప్పటికే ఏర్పాట్లను పూర్తి చేశామని అధికారులు వెల్లడించారు. అధిక సంఖ్యలో దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దర్శనం కల్పించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి వివిధ ప్రభుత్వ శాఖల అధికారులను ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. ఆలయానికి భక్తులు వచ్చి, వెళ్ళే మార్గాల్లో క్యూలైన్‌లు ఏర్పాటు చేశారు. ఆలయ పరిసర ప్రాంతాలలో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. బోనాలకు హాజరయ్యే భక్తుల సౌకర్యార్థం మహంకాళి పోలీస్ స్టేషన్‌లో 20వ తేదీ అర్ధరాత్రి నుంచి ప్రత్యేక కంట్రోల్ రూం కూడా ఏర్పాటు చేశారు.

### ప్రత్యేక వైద్య బృందాలు..

భక్తులకు వైద్యం అందించేందుకు ఐదు వైద్య బృందాలను నియమించారు. పారిశుద్ధ్య నిర్వహణకు మూడు షిఫ్టుల వారిగా 150 మంది పారిశుద్ధ్య కార్మికులను నియమించారు.ఆలయ పరిసరాల్లో మొబైల్ టాయిలెట్‌లను కూడా ఏర్పాటు చేశారు. పండుగ సందర్భంగా నిరంతరం విద్యుత్ సరఫరా చేసేందుకు రెండు 500 కెవి ట్రాన్స్ ఫార్మర్లు, డిజిల్ జనరేటర్లను అందుబాటులో పెట్టారు.



### ప్రత్యేక బస్సులు..

హైదరాబాద్ నగరంలోని 24 ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులను టిజిఎస్ ఆర్‌టిసి నడపనుంది. ఎంజిబిఎస్, కాచిగూడ రైల్వేస్టేషన్, జెబిఎస్, చార్మినార్, బాలాజీ నగర్, నాంపల్లి, రిసాల బజార్, వెంకటాపురం, ఓల్డ్ అల్వాల్, మెహిదీపట్నం, కుషాయిగూడ, చర్లపల్లి, హాకీంపేట్, ఓల్డ్ బోయిన్‌పల్లి, చార్మినార్, రాజేంద్రనగర్, సైనిక్‌పురి, సనత్ నగర్, జామై ఉస్మానియా, జీడిమెట్ల, జగద్గిరిగుట్ట, కెపిహెచ్‌బి, బోరబండ, పటాన్‌చెరు తదితర ప్రాంతాల నుంచి సికింద్రాబాద్ వరకు ఈ ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉండనున్నాయి. బోనాలకు వెళ్లే భక్తులు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని టిజిఎస్ ఆర్‌టిసి కోరింది. ఈనెల 21, 22న ఈ సేవలు అందుబాటులో ఉంటాయని టిజిఎస్ ఆర్‌టిసి ఎం.డి. సజ్జనార్ తెలిపారు. బస్సులకు సంబంధించి ఏవైనా సమస్యలుఉంటే 9959226147, 9959226143, 9959226130 నెంబర్‌లకు ఫోన్ చేయాలని సూచించారు.

### సికింద్రాబాద్‌లో రెండు రోజులు ట్రాఫిక్ ఆంక్షలు

ఉజ్జయిని మహాకాళి అమ్మవారి బోనాల జాతర నేపథ్యంలో సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల్లో ఈనెల 21, 22 తేదీల్లో ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉంటాయని అదనపు పోలీస్ కమిషనర్(ట్రాఫిక్) విశ్వప్రసాద్ తెలిపారు. పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ మళ్లింపులు ఉంటాయన్నారు. కర్బలా మెయిన్ రోడ్డు, రాణిగంజ్, రామ్‌గోపాల్ పేట, ఓల్డ్ పోలీస్ స్టేషన్, పార్యడైజ్, సిటిఓ ప్లాజా, ఎస్‌బిఐ ఎక్స్‌రోడ్, వైఎంసిఏ ఎక్స్‌రోడ్, సెయింట్ జాన్స్ రోటరీ, సంగీత్ ఎక్స్‌రోడ్, ప్యాట్నీ ఎక్స్‌రోడ్, బాటా, ఘాస్‌మండి ఎక్స్‌రోడ్, బైబిల్ హౌజ్, మినిస్టర్ రోడ్, రసూల్‌పుర తదితర రోడ్‌లలో ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయన్నారు. ప్యాట్నీ ఎక్స్‌రోడ్డు, బాటా, ఘాస్‌మండి, బైబిల్ హౌజ్, కర్బలా, రొచ్చా బజార్, ప్యారడైజ్ ఎక్స్‌రోడ్‌ల వద్ద దారిమళ్లింపులు ఉంటాయన్నారు. పోలీసులు ఏర్పాటు చేసిన ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా వాహనదారులు గమ్యస్థానాలకు చేరుకోవాలని ఆయన సూచించారు.

### మూసేసే రోడ్లివే...

బాటా ఎక్స్ రోడ్ నుంచి రాంగోపాల్ పేట పిఎస్ వరకు
ఆదయ్య ఎక్స్ రోడ్
జనరల్ బజార్ రహదారి
టోబాకో బజార్ నుంచి మహంకాళి దేవాలయం వచ్చే రోడ్.

### జాతర పార్కింగ్ స్థలాలు..

ఓల్డ్ జైల్ ఖానా ఓపెన్ ప్లేస్, ఇస్లామియా హై స్కూల్, గవర్నమెంట్ అదయ్య మెమోరియల్ హై స్కూల్, ఆదయ్య ఎక్స్ రోడ్, రాణిగంజ్, సికింద్రాబాద్, మహాత్మా గాంధీ విగ్రహం, హరిహర కళా భవన్, మహబూబ్ కాలేజీ, ఎంజి రోడ్, బెల్సన్ తాజ్ హోటల్, అంజలి థియేటర్, పరేడ్ గ్రౌండ్‌లలో పార్కింగ్ స్థలాలను కేటాయించారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ప్రజాపక్షం/జడ్చర్ల :** వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గత మూడు రోజులుగా ఎడతెరపి లేకుండా కురిసే వర్షాల పట్ల ప్రజలు అధికారులు ముందస్తు జాగ్రత్తలు పాటించాలని జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే సి.లక్ష్మారెడ్డి సూచించారు. నిరంతరం వర్షాలు కురుస్తున్న సందర్భంగా పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యంగా శిథిలావాస్తలో ఉండి కూలీపోయే పరిస్థితిలో ఉన్న ఇండ్లలో ఉండేవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సురక్షిత ప్రదేశాలకు వెళ్లాలని మాజీ ఎమ్మెల్యే సి.లక్ష్మారెడ్డి సూచించారు. చెరువులు, కుంటలు వలన ఎలాంటి ప్రమాదాలు జరగకుండా నీటి ప్రవాహం ఉన్నచోట రాకపోకలపై దృష్టి సారించాలని వారు తెలియజేశారు. ముఖ్యంగా విద్యుత్ స్తంభాలు ట్రాన్స్ఫార్మర్లు ఉన్నచోట జాగ్రత్తగా వహించాలని కోరారు.



## కష్టపడి కాదు.. ఇష్టపడి చదవాలి

### ఇంపాక్ట్ ఫౌండేషన్ శిక్షకులు

**ప్రజాపక్షం/మహమ్మదాబాద్ :** ప్రభుత్వ జూనియర్ కళాశాల,మహమ్మదాబాద్‌లో ఇంపాక్ట్ ఫౌండేషల్ వారి ఆధ్వర్యంలో ప్రేరణ తరుగతులు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఇంపాక్ట్ ఫౌండేషన్ శిక్షకులు డా.శేఖర్,డా.కిరణ్‌లు విద్యార్థులకు రపేరణ తరగతులు నిర్వహించడం జరిగింది డా.శేఖర్ జీవితంలో చదువు ప్రాముఖ్యతఉ తెలియజేశారు .విద్యార్థులకు చదువడంలో ఎదురయ్యే సమస్యలను అడిగామించే స్టడీ టెక్నిక్స్ వివరించడం జరిగింది .డా.కిరణ్ జీవితంలో భావవ్యక్తీకరణ కమ్యూనికేషన్ ప్రాముఖ్యత భావవ్యక్తీకరుణ సామర్థ్యాలు పెంపొందించుకోవటం ఎలాగో అవగాహన కలిగించారు . ఈ కార్యక్రమంలో ఇంపాక్ట్ ఫౌండేషన్ శిక్షకులు డా.శేఖర్ ,బి.కిరణ్ కుమార్ ,జి.కృష్ణయ్య .కళాశాల ప్రిన్సిపాల్ రవీందర్ ,జిల్లా పరిషత్ బాలుర పాఠశాల ఇంచార్జి హెడమాస్టర్ పాండురంటా రెడ్డి పాల్గొన్నారు .



## విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదిగేలా చదవాలి : సీనియర్ సివిల్‌జడ్జి సబిత

**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి :** విద్యార్థులు తమ తల్లిదండ్రులు తమపై పెట్టుకున్న ఆశయాలకు అనుగుణంగా వారికష్టాన్ని గుర్తించి వారి ఇష్టానికి అనుగుణంగా ఉన్నతస్థాయి విద్యను అభ్యసించి ఉన్నతమైన స్థానానికి ఎదగాలని నాగర్‌కర్నూల్ జిల్లా సీనియర్ సివిల్‌జడ్జి సబిత కోరారు. తాడూరు మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల విద్యార్థులకు జిల్లా న్యాయసేవాధికారసంస్థ ఆధ్వర్యంలో యాంటిర్యాంగింగ్, చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి విద్యార్థి విజయం సాధించాలనే పట్టుదల పెట్టుకుంటే చదువుపై శ్రద్ధతో నిరంతరం సాధనతోకూడిన చదువు అవసరమని అన్నారు. విద్యార్థులు సామాజిక మాధ్యమాలకు బానిసలుకాకుండా తమ జీవిత లక్ష్యాలవైపుకు నడవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లావిద్యాశాఖ అధికారి గోవిందరాజులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పర్వత్‌రెడ్డి, ఎంఈవోభాస్కర్‌రెడ్డి, న్యాయవాదులు శ్రీనివాసులు గుప్తా , మధు,భవానిబాయి, పవన్, శివరాం, ఆర్య, కోర్టుసిబ్బంది కేశవ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రత్యేకాధికారుల పాలనలో గ్రామాలు అధోగతి

**ప్రజాపక్షం/వంగూర్ :** ప్రత్యేకాధికారుల పాలనలో గ్రామాలు అధోగతి పాలవుతున్నాయని ఆయా గ్రామాలప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి గ్రామానికి స్పెషల్ ఆఫీసర్‌ను ఏర్పాటుచేసి పంచాయతీ కార్యదర్శుల సమన్వయంతో గ్రామ సమస్యలను పరిష్కరించాలని రాష్ట్రప్రభుత్వం నివేదికలు పంపిన అట్టినివేదికలను స్థానిక ఎంపిడిఓ ఏమాత్రం పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. పేరుకే ప్రత్యేకాధికారులుకాని ఏఒక్క రోజుకూడా ఏగ్రామానికి వెళ్లి సమస్యలను పట్టించుకోవడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. గతమూడురోజులనుండి వర్షాలురావడంతో గ్రామాలలో మురికి కాల్వలనీరురోడ్డుపైకి వస్తున్న ఏమాత్రం పట్టించుకోవడంలేదు. దీంతో గ్రామాలలో సీజన్‌వ్యాధులువ్యాపించే అవకాశం ఉన్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి ప్రత్యేకాధికారుల పాలనపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## కార్డియాక్ క్యాంపు విజయవంతం

**ప్రజాపక్షం/అచ్చంపేట :** అచ్చంపేట ఏరియా ఆస్పత్రిలో శనివారం మెగాకార్డియాక్ క్యాంపు నిర్వహించారు. ఈకార్యక్రమం సిబిఎం ట్రస్టుచైర్మన్ డాక్టర్‌చిక్కుడు అనురాధ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ సంస్థతోపాటు కేర్ ఆస్పత్రివారి ఆధ్వర్యంలో ఈక్యాంపు నిర్వహిస్తున్నామని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నల్లమలప్రాంతంలో దీర్ఘకాలిక గుండె సంబంధితమైన వ్యాధులకు వైద్యచికిత్సలు చేయించుకోలేనివారు ఈసౌకర్యం పొంది లబ్ధి చేకూర్చకోవాలని సూచించారు. ఈశిబిరంలో గుండె, ఎముకలు, నరాల సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నవారు చూపించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్‌వంశీకృష్ణ , ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభు, డాక్టర్ మహేష్, కేర్ ఆస్పత్రిడాక్టర్లు, సాహితిపారామెడికల్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వ్యక్తి అదృశ్యం

**ప్రజాపక్షం/అచ్చంపేట :** పదర మండలం ఇప్పలపల్లిగ్రామ మెగావత్ మంత్రు(35)అనేవ్యక్తి గత రెండురోజులనుంచి కనిపించడంలేదని అతని భార్య మల్లిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుచేసినట్లు ఆమె ఫిర్యాదుమేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.



## ఇందిరమ్మ రాజ్యంలోనే సంక్షేమపథకాలు

**ప్రజాపక్షం/పెద్దకొత్తపల్లి :** ఇందిరమ్మ రాజ్యంలోనే సబ్బండవర్గాల ప్రజలందరికి సంక్షేమపథకాలు అందుతాయని కాంగ్రెస్‌పార్టీ యువనాయకులు నక్కలపల్లి గ్రామ మాజీ ఉపసర్పంచ్ మేకలమల్లేష్‌యాదవ్ అన్నారు. రైతు రుణమాఫీ సందర్భంగా మండలంలోని నక్కలపల్లి గ్రామంలో మాజీ ఉపసర్పంచ్ మల్లేష్‌యాదవ్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటిసిఎం భట్టివిక్రమార్క చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో వార్డుమెంబర్స్ కుర్మయ్య, సుధాకర్, భాస్కర్, గ్రామపెద్దలు బొల్లె ఈశ్వర్, శేఖర్, కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# భారీగా గంజాయి పట్టివేత

### ఒరిశా నుంచి మహారాష్ట్రకు గంజాయి రవాణా

### రూ. 38.40 లక్షల విలువ చేసే 115 కిలోల గంజాయి పట్టివేత..



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్‌లో సాగు అయ్యే గంజాయికి మంచి డిమాండ్ ఉంటోంది. శీలావతి అనే గంజాయికి పలు రాష్ట్రాల్లో మంచి గిరాకి ఉంది. దీంతో చాలా మంది గంజాయి అక్రమ రవాణదారులు రూ. లక్షలు ఖర్చు చేసి ఒరిస్సా, ఎపి రాష్ట్రాల్లో ఈ గంజాయిని సాగు చేయిస్తారు. తమిళనాడు, మహారాష్ట్ర, తెలంగాణ, ఏపీ, కర్ణాటక, గోవాతో పాటు పలు రాష్ట్రానికి గంజాయి అక్రమంగా తరలిస్తు ఉంటారు. కాని గంజాయిని అక్రమంగా తరలించాలంటే ఎవ్వరైనా తెలంగాణ మీదుగా ఇతర రాష్ట్రాలకు వెళ్లాల్సి ఉంటుంది. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి డ్రగ్స్, గంజాయిని రవాణ, వినియోగం, అమ్మకాలు లేకుండా చూడాలన్న ఆదేశాల మేరకు దాడులు నిర్వహిస్తున్న క్రమంలో మెదక్ జిల్లా సంగారెడ్డి ప్రాంతంలో ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీసులకు తనిఖీల్లో 115 కిలోల గంజాయి పట్టు బడిరది.ఒరిస్సా, ఏపీ నుంచి ఖమ్మం మీదుగా అక్రమంగా రవాణ అవుతున్న రూ. 110 కిలోల గంజాయి, రూ. 40 వేల నగదు తోపాటు రెండుకార్లు, ఆరు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్ల ఎక్సైజ్ ఎన్ఫోర్స్ మెంట్ అసిస్టేంట్ కమిషనర్ జి . శ్రీనివాసరెడ్డి తెలిపారు. వివరాల్లోకి వెళితే.. ఒరిస్సా నుంచి మహారాష్ట్రకు అక్రమంగా రెండు కార్లలో గంజాయి రవాణా అవుతున్న సమాచారంమేరకు ఎక్సైజ్ ఎన్ఫోర్స్ మెంట్ యంత్రాంగం శనివారం సంగారెడ్డి జిల్లా జాతీయ రహదారి– 65 పూణే నుంచి మచిలీపట్నం వెళ్లే హైవేలో కంకోల్ టోల్ గేట్ వద్ద వాహనాల తనిఖీలు చేపట్టారు. అనుమానం వచ్చిన రెండు కార్లను నిలిపి వేసి తనిఖీ చేయగా రెండు కార్లలో 115 కిలోల గంజాయి పట్టుబడింది. ఈ రెండు కార్లతో పాటు వారి వద్దా రూ. 40 వేల నగదుతోపాటు నిందితుల వద్ద ఉన్న 6 సెల్ ఫోన్లు లను స్వాధీనం చేసుకున్నారు. పట్టుకున్న గంజాయి, కార్ల విలువ కలిపి రూ. 38.40 లక్షల విలువ ఉంటుందని అంచన వేసినట్లు అసిస్టేంట్ కమిషనర్ తెలిపారు. ఈ కేసులో మహారాష్ట్ర బాబా సామశ్రీబ్ ఏక్‌నాథ్ ఖాదార్, అంజీనాథ్ గహీనాథ్ బాడేలనుఅరెస్టు చేశారు. గంజాయిని పట్టుకున్న అధికారుల వివరాలు ఎన్ఫోర్స్ మెంట్ అసిస్టేంట్ ఎక్సైజ్ సూపరిండెంట్ కే. శ్రీనివాసరావు, బి.గాంధీ నాయక్, పి. వీణారెడ్డి, సిహెచ్ చంద్రాశేఖర్, బియాదయ్య, ఏ.అనిల్ కుమార్ ఉన్నారు. గంజాయిని పట్టుకున్న టీమ్‌ను ఎక్సైజ్ ఎక్సైజ్ కమషనర్ ఇ.శ్రీధర్, ఎన్ఫోర్స్ మెంట్ డైరక్టర్ వీబీ కమలాసన్‌రెడ్డి, మెదక్ డిప్యూటి కమిషనర్ కె.హరికిషన్, అసిస్టేంట్ కమిషనర్ జి . శ్రీనివాసరెడ్డి అభినందించారు.

# ప్రమాదాల నివారణకు జంక్షన్‌ల అభివృద్ధి

### రూ. 78 కోట్ల తో 107 జంక్షన్‌లను చేపట్టిన జిహెచ్ఎంసి

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** జంక్షన్‌ల అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా జిహెచ్ఎంసి సౌలభ్యం, సౌకర్యం, భద్రత కల్పించడంలో చర్యలు చేపట్టింది. అదే సమయంలో రహదారిలో వాహనాల ద్వారా ప్రమాదాల నివారణకు సమర్థవంతంగా వాహన కదలికలను నిశితంగా పరిశీలించనున్నారు. చాలా దేశాల్లో రోడ్డు ప్రమాదాలు 40 నుండి 60 శాతం వరకు జంక్షన్‌లలో జరుగుతున్నట్లు అంచనగా ఉంది. ఈ నేపథ్యంలో గ్రేటర్ హైదరాబాద్‌లో జంక్షన్‌ల సుందరీకరణ, వాహనాలను క్రమబద్ధీకరించడం, పాదచారులకు ప్రమాదాలు జరగకుండా నిరోధించడం కోసం జిహెచ్ఎంసి ప్రధాన లక్ష్యంగా యుద్ధప్రాతిపదికన అభివృద్ధి చేసేందుకు నిర్ణయించింది. జిహెచ్ఎంసి శివారున ఉన్న నగరాలు, పట్టణాల్లో విపరీతంగా అభివృద్ధి చెందుతున్నాయి. చుట్టూ ఉన్న నగరాల నుండి వచ్చే వాహనదారులకు ప్రమాదాలు జరగకుండా అక్కడక్కడ ప్రధాన కూడళ్లను అభివృద్ధి చేయనున్నారు. ఈ నేపథ్యంలో పెరుగుతున్న వాహనాలకు అనుగుణంగా ప్రస్తుతం ఉన్న జంక్షన్‌ల అభివృద్ధి చేయాల్సిన అవసరం ఏర్పడింది. ఈ నేపథ్యంలో సర్కిల్ పరిధిలో గల ట్రాఫిక్ జంక్షన్‌లను గుర్తించి, ప్రమాదాలను నివారించేందుకు రూ.7814.94 లక్షల అంచనా వ్యయంతో 107 జంక్షన్‌ల అభివృద్ధికి జిహెచ్ఎంసి చర్యలు చేపట్టింది. జిహెచ్ఎంసిలో 107 జంక్షన్‌ల అభివృద్ధిలో భాగంగా ప్రమాదాలు అరికట్టేందుకు సిగ్నల్ ఏర్పాటు, పాదచారుల ప్రమదాలు జరుగకుండా ఫుట్‌పాత్ నిర్మాణంతో పాటు వాహనదారులకు ఆహ్లాదకర వాతావరణం కల్పించేందుకు సుందరీకరణ పనులు చేపట్టనున్నారు. గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా చేపట్టేందుకు ప్రతిపాదించినప్పటికి కొన్ని ప్రాంతాల్లో భూసేకరణ సమస్య, మరికొన్ని చేసేందుకు అవకాశం లేకపోవడంతో రద్దు చేశారు. ఇప్పటి వరకు 31 జంక్షన్‌లను పూర్తి చేయగా, 13 జంక్షన్‌లు వివిధ అభివృద్ధి పనులు పూరోగతిలో ఉన్నాయి. 17 జంక్షన్‌లు పరిపాలన మంజూరు కావాల్సి ఉంది. 16 జంక్షన్‌లలో పనులు ప్రారంభించాల్సి ఉంది. 8 టెండర్ ప్రక్రియలో ఉన్నాయి. మరో 8 భూసేకరణ ప్రక్రియ చేపట్టారు. 14 జంక్షన్‌లు పనులు చేసేందుకు అవకాశం లేదు. సర్కిళ్ల వారిగా ప్రాధాన్యత గల జంక్షన్‌లను గుర్తించి అభివృద్ధి చేయడం జరుగుతుందని అధికారులు వెల్లడించారు. జంక్షన్ అభివృద్ధితో వాహనదారులు ఇబ్బంది లేకుండా తమ గమ్యస్థానాలకు సకాలంలో చేరుకునేందుకు అవకాశం కలుగుతుందని తెలిపారు.

## గతుకుల రోడ్లతో ప్రయాణికుల ఇక్కట్లు

**ప్రజాపక్షం /వీపనగండ్ల :** మండల పరిధిలోని వివిధ గ్రామాలకు వెళ్లే రోడ్లు పాడైపోయి గోతులు ఏర్పడి వర్షపు నీరు నిలువ ఉండటంతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల గుంతలలో వర్షపు నీరు నిలువ ఉండి వాహనాల రాకపోకలకు ఇబ్బందులుగా పడాల్సి వస్తుందని వాపోతున్నారు. వర్షపు నీరు రోడ్లపై నిలువ ఉండటంతో ద్విచక్ర వాహనాదారులు ప్రమాదాలకు లోనవుతున్నారు. వీపనగండ్ల, క్రాస్ రోడ్ నుంచి సంగినేనిపల్లి రోడ్డులో , గోపాల్‌దిన్నె క్రాస్ రోడ్ నుంచి రంగవరం రోడ్డు వరకు, వీపనగండ్ల నుండి కాల్వరాల వరకు, తూముకుంటూ క్రాస్ రోడ్డు నుండి సంపత్రావుపల్లి, పుల్గర్ చెర్ల శ్రీరంగాపురం వెళ్లేదారిలో గుంతలు మార్పడి వర్షపు నీరు నిలువ ఉండటంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని గుంతలు పూడ్చాలని వాహనదారులు కోరుతున్నారు.



## జూరాల ప్రాజెక్టును పరిశీలించిన ఇంచార్జీ కలెక్టర్

**ప్రజాపక్షం / వనపర్తి ప్రతినిధి :** నది పరివాహక లోతట్టు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఆత్మకూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి సీజన్ వ్యాధుల ప్రజలకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని వైద్య సిబ్బందికి సూచించారు. అమరచింత మండలం నందిమల్ల గ్రామ పంచాయతీ పరిధిలోని సంపద వనాలు ఉపాధి హామీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కలు నాటే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మొక్కలు నాటారు. శఇవారం ఆత్మకూర్ ప్రభుత్వ పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించారు. ప్రభుత్వ బడుల్లో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు తాగునీటి వసతి, వంట గది, మరుగుదొడ్లు, సహ అన్ని పక్కాగా ఉండేలా మరమ్మతులకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఈ, డిఆర్డీఓ తహసీల్దార్ , ఎంపీడీఓ అధికారులు తదితరులు ఉన్నారు.

## రైతు రుణమాఫీ చారిత్రాత్మకం

**ప్రజాపక్షం / వనపర్తి టౌన్ :** ఎన్నికల హామీలో ఇచ్చినట్లుగానే ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ చేసి రైతు పక్షాన పని చేసే ప్రభుత్వంగా తెలంగాణ రాష్ట్రం దేశ చరిత్రలోనే నిలిచిపోయిందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. శనివారం జిల్లా ఘనపురం మండల తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మీ , షాదీముబారక్ , సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఖిల్లా ఘనపురం మండల పరిధిలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించేందుకు కావాల్సిన చర్యలు చేపట్టి ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్ , ఖిల్లా ఘనపురం మాజీ ఎంపీపీ క్యామా వెంకటయ్య, మండల నాయకులు సాయి చరణ్ రెడ్డి, వనపర్తి మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, వెంకట్రావు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రాములు, కృష్ణయ్య, విజయ్‌కుమార్ , డీలర్ రమేష్ , కృష్ణారెడ్డి, ప్రకాశ్ , రవి, లక్ష్మారెడ్డి, వెంకట్రెడ్డి, నరేందర్ రెడ్డి, మనిగిళ్ల తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీటీసీ విజయలక్ష్మీ , ఓమేష్ , నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం



**ప్రజాపక్షం / కొత్తకోట :** కొత్తకోట మండలం రామకృష్ణపురం గ్రామంలో సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి చిత్రపటాలకు గ్రామ రైతుల ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. వ్యవసాయాభివృద్దే ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి అడుగులు వేస్తున్నారని, రేవంత్ రెడ్డి అడుగులు వేస్తున్నారని, ఎన్ని కష్టాలొచ్చినా రైతుల సంక్షేమం విషయంలో మాత్రం ఇచ్చిన మాటకు కట్టుబడే ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, శివరాములు, నాగరాజు, వెంకటేష్ , భారతయ్య తదితరులు ఉన్నారు.



## ర్యాగింగ్ రహిత సమాజం రూపుదిద్దుకోవాలి : రజని

**ప్రజాపక్షం / వనపర్తి టౌన్ :** రహిత సమాజం రూపుదిద్దుకోవాలని వనపర్తి ప్రధాన సివిల్ కోర్టు న్యాయమూర్తి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని స్కాలర్స్ డిగ్రీ కళాశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ర్యాగింగ్ పై అవగాహన సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు విద్యాసంస్థల్లో ర్యాగింగ్‌కు దూరంగా ఉండాలని సూచించారు. ర్యాగింగ్‌లకు పాల్పడితే ఎన్నో అనర్థాలు, దుష్పరిణామాలు చోటు చేసుకుంటాయి. సీనియర్ విద్యార్థులు జూనియర్ పిల్లలను శారీరికంగా , మానసికంగా వేదించడంతో పాటు అనేక ఇబ్బందులకు పాల్పడటం సరి కాదన్నారు. ర్యాగింగ్ రహిత సమాజం కోసం న్యాయ వ్యవస్థలో చట్టాలు రూపొదిద్దుకున్నామని వివరించారు. ర్యాగింగ్ నిరోధం కోసం ప్రభుత్వం టోల్ ఫ్రీ నంబర్ 18001805522 నంబర్‌ను ప్రవేశపెట్టిందని చెప్పారు. ఈ సందర్భంగా సఖి కేంద్రం కార్య నిర్వాహకురాలు కవిత మాట్లాడుతూ విద్యార్థులు చదువుపై దృష్టి మళ్లించాలని, ఆకతాలియా పనులకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసాచారి, కృష్ణయ్య, నరేంద్రబాబు, శ్రీదేవి, కళాశాల ప్రధానాచార్యులు సైదులు, డైరెక్టర్ డా. జగదీశ్వర్ కళాశాల సిబ్బంది విద్యార్థులు, లోక్ అదాలత్ సిబ్బంది, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బోధనలో వినూత్న విధానాలు అవలంబించాలి

**ప్రజాపక్షం / శ్రీరంగాపురం :** ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి అధ్యక్షతన పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా శ్రీరంగాపురం మండల విద్యాధికారి జయరాములు , వనపర్తి జిల్లా సెక్టోరల్ అధికారి యుగంధర్ పాల్గొన్నారు. సమావేశానికి హాజరైన తల్లిదండ్రులు తమ పిల్లల విద్యా ప్రగతి గురించి సమీక్షించడం జరిగింది. అనంతరం విద్యార్థుల ప్రగతిని ప్రదర్శించడం జరిగింది. జిల్లా సెక్టోరల్ అధికారి యుగంధర్ ప్రసంగిస్తూ పిల్లల అభ్యసనలో ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు కూడా శ్రద్ధ పెట్టాలని సూచించారు. అనంతరం అంగన్‌వాడీ చిన్నారులకు అక్షరాభాస్యం చేయించారు. సమావేశంలో ఉపాధ్యాయులు మోహన్ రాజు, వసంతపురం రాజు, చిన్నస్వామి, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, చంద్రశేఖర్ , తస్లిమాబేగం, అంగన్‌వాడీ టీచర్లు , విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**ప్రజాపక్షం / పెద్దమందడి :** పెద్దమందడి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మీ , షాదీముబారక్ , సిఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే మేఘారెడ్డి లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ , సిఎంఆర్ఎఫ్ నిధుల మంజూరి కోసం దళారులను ఆశ్రయించి మోసపోవద్దని నేరుగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సూచించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్నదాతల అభ్యున్నతికి కోసం పాటుపడిందని, ఈ క్రమంలోనే రైతు రుణమాఫీ అమలు చేసి అన్నదాతలకు అప్పుల బాధలు తీర్చిందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ , ఉపాధ్యక్షులలు రామకృష్ణారెడ్డి, పెద్దమందడి మాజీ ఎంపీపీ రఘు ప్రసాద్ , వనపర్తి మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, ఖిల్లా ఘనపురం కాంగ్రెస్ నాయకులు సింగిల్‌విండో అధ్యక్షులు సాయి చరణ్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ వెంకటస్వామి, రమేష్ గౌడ్ , సింగిల్‌విండో మాజీ అధ్యక్షులు సత్యారెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటస్వామి, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ టైలర్ రవి, నాయకులు తిరుపతిరెడ్డి, గట్టు యాదవ్ , శ్రీనివాసులు, సుదర్శన్ రెడ్డి, బాలు, వెంకటయ్య, వివేక్ , బాబురెడ్డి, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




### ఇండియన్ ఆయిల్ జైలు ఖైదీలు, జువెనైల్ కోసం

## 'ప్రిజన్ టు ప్రైడ్' దశ 8, 'నయీ దిశా - స్మైల్ ఫర్ జువెనైల్' ఫేజ్ 5 ప్రారంభం

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ఖైదీలు, బాల నేరస్తులలో పరివర్తన ప్రయత్నంలో భాగంగా ఇండియన్ ఆయిల్ 'పరివర్తన్ ప్రిజన్ టు ప్రైడ్' ఎనిమిదో దశను, 'నయీ దిశ స్మైల్ ఐదో దశను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇండియన్ ఆయిల్ చైర్మన్ శ్రీకాంత్ మాధవ్ వైద్య మాట్లాడుతూ ఈ దశలో ఇండియన్ ఆయిల్ 22 జైళ్లు, జువైనల్ హోమ్‌లలో వెయ్యి మందికిపైగా వ్యక్తుల జీవితాలను స్పృశించనున్నామని తెలిపారు. ఈ రోల్ అవుట్‌తో ఇండియన్ ఆయిల్ 23 రాష్ట్రాలు, 6 కేంద్ర పాలిత ప్రాంతాలలో 15 మహిళా బాల్య కేంద్రాలతో సహా 150 సంస్థలలో 7300 మంది ఖైదీలు, బాల్య జీవితాల్లో స్పోర్ట్స్ కోచింగ్, పరికరాలను అందించడానికి సిద్ధంగా ఉందన్నారు. 'పరివర్తన్', 'నయీ దిశ' ద్వారా కొత్త జీవితంలోనికి అడుగు పెట్టేందుకు ఖైదీలకు రెండో అవకాశాన్ని అందించడానికి క్రీడలను అందుబాటులోకి తీసుకొస్తున్నామని తెలిపారు. ఈ ప్రయత్నాలు ఇండియన్ ఆయిల్ 'నేషన్ ఫస్ట్'కు ఉదాహరణగా ఉన్నాయన్నారు. ఇండియన్ ఆయిల్ 'ఉమీద్ ఏ హోప్' ప్రాజెక్ట్ ద్వారా ఎందరో జీవితాల్లో వెలుగులు నింపుతుందన్నారు. రాష్ట్ర జైళ్ల శాఖల సహకారంతో ఇప్పటికే 53 ఇంధన స్టేషన్‌లను ప్రస్తుత, మాజీ ఖైదీలచే నిర్వహిస్తున్నామన్నారు. ఖైదీల కోసం వరల్డ్ చెస్ ఫెడరేషన్ (ఎఫ్ఐడిఈ) నిర్వహించిన ఇంటర్కాంటినెంటల్ 'చెస్ ఫర్ ఫ్రీడమ్' ఆన్‌లైన్ చెస్ ఛాంపియన్షిప్‌లో పూణేలోని యెరవాడ జైలులోని ఖైదీలు గోల్డ్ మెడల్స్ (ఓపెన్ కేటగిరీ), భోపాల్ జువెనైల్ సెంటర్ (యూత్ కేటగిరీ) గెలుచుకున్నారని తెలిపారు. ఈ సామాజిక ప్రయోజనాల కోసం స్పోర్ట్స్ ఏసెస్ ఛైర్‌పర్సన్ అవార్డు 2023, థాట్ లీడర్షిప్ కోసం ప్రతిష్టాత్మక ఆసియా పసిఫిక్ స్టీవ్ అవార్డులను కూడా అందుకుందన్నారు. ఇండియన్ ఆయిల్ ఛైర్మన్ శ్రీకాంత్ మాధవ్ వైద్యకు ప్రపంచ చెస్ సమాఖ్య 'ఫ్రెండ్ ఆఫ్ ఫిడే' అనే ప్రతిష్టాత్మక బిరుదును అందించింది.

## డ్రంక్అండ్‌డ్రైవ్‌లో నలుగురికి జైలుశిక్ష

**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి :** నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి పరిసర ప్రాంతాలలో మద్యంసేవించి వాహనం నడిపిన నలుగురికి జైలుశిక్షతోపాటు వందరూపాయల జరిమానా కల్వకుర్తి న్యాయమూర్తి విధించినట్లు జిల్లా ఎస్పి గైక్వాడ్‌వైభవ్‌రఘునాథ్ తెలిపారు. మద్యం సేవించి వాహనంనడిపిన వారిలో అర్జున్, అంగోత్‌శ్రీను, సబావత్‌మున్న, బత్తులపర్వతాలుకు జైలుశిక్ష విధించినట్లు తెలిపారు. ఇకనుండి డ్రంకన్‌డ్రైవ్‌లో ఎవరుపట్టుబడిన జైలుకు పంపించడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు 2024 సంవత్సరంలో 15మందిని జైలుకు పంపించడం జరిగిందన్నారు. కావున ఎవరూకూడా మద్యంసేవించి వాహనాలు నడపరాదని సూచించారు.



## ప్రతిపథకాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

### ఎమ్మెల్యే డాక్టర్‌రాజేష్‌రెడ్డి

**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి :** ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకాన్ని అర్హులైన లబ్ధిదారులకు అందించే విధంగా చూడటంతోపాటు గ్రామాలలోపార్టీనిపటిష్టం చేయాల్సిన బాధ్యత నాయకులపై ఉందని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్‌రెడ్డి అన్నారు. శనివారం బిజినేపల్లి మండలానికి చెందిన ముక్తార్ జిల్లా కాంగ్రెస్‌పార్టీ ఉపాధ్యక్షులుగా నియమించిన సందర్భంగా ఆయన ఎమ్మెల్యేను సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే ముక్తార్‌కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా పాలనకు సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్‌ప్రభుత్వం కృషి చేస్తుందని గ్రామాల అభివృద్ధితోపాటు విద్య,వైద్యం వ్యవసాయం అన్నిరంగాలకు ప్రాధాన్యతఇస్తూ పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని వాటిని ప్రజలకు వివరించాలని కోరారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి :** బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడన ప్రభావంతో గతమూడురోజులుగా నాగర్‌కర్నూల్ జిల్లాలో వర్షాలు నిర్విరామంగా కురుస్తున్నాయని రానున్న మూడురోజుల్లో భారీవర్షాలుపడే అవకాశం ఉన్నందున రెవెన్యూ, అత్యవసరశాఖల అధికారులు అవసరమైన ముందస్తూ జాగ్రత్త చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్‌బదావత్ సంతోష్ సంబంధితశాఖల అధికారులకు శనివారం స్పష్టమైన ఆదేశాలుజారీచేశారు. ఆర్‌డిఓలు, తహసీల్దార్లు, రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలోఅప్రమత్తంగా ఉండి శిథిలావస్థలో ఉన్న ఇండ్లనుగుర్తించి అందులో ఉన్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు వెళ్లేటట్లుచర్యలు చేపట్టాలన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయంలేకుండా చూడాలని సూచించారు. శిథిలావస్థలో ఉండి కూలిపోయే పరిస్థితిలో ఉన్న ఇండ్లలో ఉండేవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సురక్షిత ప్రదేశాలకు వెళ్లాలని సూచించారు.



## మెరుగైన వైద్యం అందించాలి

**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి :** నియోజకవర్గంలోని సల్కర్‌పేట మాజీ ఎంపిటిసి అంజి మూత్రపిండాలలో రాళ్లురావడంతో పట్టణంలో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్సపొందుతున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్‌రెడ్డి ఆస్పత్రికి చేరుకొని ఆరోగ్యపరిస్థితిని తెలుసుకొని మెరుగైన వైద్యం అందించాలని యాజమాన్యాన్ని ఆదేశించారు. ఆహారం సరిపడినంత నీరు తీసుకోకపోవడంవల్లే మూత్రపిండాలలో రాళ్లు ఏర్పడే ప్రమాదం ఉందన్నారు. చికిత్సతో ఆరోగ్యం మెరుగుపడుతుందని ఎలాంటి ఆందోళన చెందాల్సిన భయంలేదని ధైర్యం కల్పించారు.



## స్టేట్‌ర్యాంకర్లకు ఆర్థికసాయం

**ప్రజాపక్షం/కల్వకుర్తి :** పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు ఆదిలక్ష్మి , భవిజ్ఞ, ఆరాధ్య,నాజ్మిన్, షరీఫ్,దీప్తి, ఆర్ట్స్ సైన్స్ గ్రూపులో స్టేట్‌ర్యాంకులు సాధించిన సందర్భంగా ఎంప్లాయిస్‌వాయిస్ ఎడిటర్‌కేవి వాట్సాఫ్‌ద్వారా సమాచారంతెలుసుకొని కళాశాలకువిచ్చేసి స్టేట్ ర్యాంకర్స్‌కు రూ.30వేల ఆర్థికసాయం అందజేశారు. పేదరికాన్ని లెక్కచేయకుండా చక్కగాచదివి కల్వకుర్తిటౌన్‌కి కళాశాలకుమంచిపేరు తెచ్చేలా కృషిచేశారని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సురేందర్‌రెడ్డి, ఏపి మల్లయ్య, శ్రీధర్, వేణు, రమాకాంత్, మహబూబ్‌అలీ,రాజేష్, పరుషరాం, శ్రీనివాస్, లక్ష్మ య్య,సంతోష్ పాల్గొన్నారు.

## నాగారం మున్సిపాలిటీ అభివృద్ధికి 3 కోట్ల 70 లక్షలు



**ప్రజాపక్షం/నాగారం:** మున్సిపాలిటీని అందరి సహకారంతో అభివృద్ధి చేస్తున్నానని మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు.నాగారం మున్సిపాలిటీ కార్యాయలంలో చైర్మన్ అధ్యక్షతన సాధారణ సమావేశం ఏర్పాటు చేశారు.ఇందులో 20 వార్డుల అభివృద్ధి పనులకు 3 కోట్ల 70 లక్షలతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ,సిసి రోడ్లు,ఇతర పనులకు చేసేందుకు తీర్మానం చేశారు.మున్సిపాలిటీలో 20 వార్డులను రాజకీయాలకు అతీతంగా శక్తి వంచనా లేకుండా అభివృద్ధి చేస్తానని చైర్మన్ అన్నారు.ఈ కార్యక్రమంలో కమిషనర్,వైస్ చైర్మన్,కౌన్సిలర్లు,కోఆప్షన్ సభ్యులు,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కోర్టును సందర్శించిన హ్యూమన్‌రైట్ కమిషన్ చైర్‌పర్సన్



**ప్రజాపక్షం/చర్లపల్లి:** కుషాయిగూడలోని మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కోర్టును నేషనల్ హ్యూమన్‌రైట్స్ కమిషన్ చైర్ పర్సన్ విజయభారతి సందర్శించారు.కోర్టు బార్ అసోసియేషన్ జిల్లా సభ్యులతో కలసి విషయాలను అడిగి తెలుసుకున్నారు.ఆమె మల్కాజ్‌గిరి బార్ అసోసియేషన్‌లో జీవిత సభ్యురాలుగా ఉన్నారు.ఈ సందర్భంగా ఆమెను బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ అమరేందర్‌రెడ్డి,ఉపాధ్యక్షులు మోహన్‌తో కలసి సత్కరించారు.ఈ కార్యక్రమంలో సభ్యులు,న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్‌గా రాధికా గుప్తా



**ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి:** మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్‌గా రాధికా గుప్తా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. 2021 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన ఆమె ప్రస్తుతం హన్మకొండ జిల్లాలో అదనపు కలెక్టర్‌గా (లోకల్ బాడీస్) గత ఏడాది డిసెంబరు నుండి విధులు నిర్వహిస్తున్నారు. కాగా మేడ్చల్ జిల్లాలో లోకల్ బాడీస్ అదనపు కలెక్టర్‌గా విధులు నిర్వహించిన అభిషేక్ ఆగస్త్య ఇటీవలే ఖమ్మం జిల్లా మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా బదిలీ అవటంతో ఈ స్థానం అప్పటి నుండి ఖాళీగా ఉంది.

## బెల్ట్ షాపులు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు : శామీర్‌పేట ఇన్స్‌పెక్టర్ శ్రీనాథ్



**ప్రజాపక్షం/శామీర్‌పేట :** అక్రమంగా బెల్ట్ షాపులను నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని శామీర్‌పేట ఇన్స్‌పెక్టర్ శ్రీనాథ్ హెచ్చరించారు. శనివారం శామీర్‌పేట పోలీస్‌స్టేషన్‌లో బెల్ట్ షాపులపై 2024లో దాడులు చేసి కేసులు నమోదు చేశారు. ఈ సందర్బంగా శామీర్‌పేట పోలీసులు వివిద కేసుల్లో స్వాదీనం చేసుకున్న మద్యాన్ని శనివారం శామీర్‌పేట పోలీస్‌స్టేషన్‌లో ధ్వంసం చేశారు. ఈ సందర్బంగా శామీర్‌పేట ఇన్స్‌పెక్టర్ శ్రీనాథ్ మాట్లాడుతూ శామీర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిదిలో బెల్ట్ షాపుల్లో రైడింగ్‌లు చేయగా 63 కేసులు నమోదయ్యాయని అన్నారు. అలాగే అక్రమంగా తరలిస్తున్న 690 లీటర్ల మద్యాన్ని స్వాదీనం చేసుకున్నామని చెప్పారు. బెల్ట్ షాపుల నుంచి స్వాధీనం చేసుకున్న మద్యంతో పాటు అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని ఎక్సైజ్ అడిషనల్ సూపరింటిండెంట్ మాదవయ్య పర్యవేక్షణలో మద్యం సీసాలను ధ్వంసం చేశామని చెప్పారు. ఎవరైన అక్రమంగా బెల్ట్ షాపులను నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐలు అనిత, హారిక, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజాపాలనా సేవా కేంద్రాల్లో దరఖాస్తులకు సవరణ

### జిల్లా కలెక్టర్ గౌతం



**ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి:**ప్రభుత్వం అమలు చేస్తున్న గృహజ్యోతి,మహాలక్ష్మి పథకాలను అర్హులైన ప్రతి కుటుంబానికి మంజూరు చేయటంలో సంబంధిత అధికారులు ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా దరఖాస్తులను పరిశీలించి జాప్యం లేకుండా నిర్ణయం తీసుకోవాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతం ఆదేశించారు. శనివారం జిల్లాలోని మేడ్చల్ ఎంపిడిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి అక్కడి పనులను పరిశీలించారు. ప్రజలు ఇచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలించి ఆన్‌లైన్‌లో వివరాలన్నిటిని నమోదు చేయాలన్నారు. తమ దరఖాస్తుల్లో ప్రజలు ఎలాంటి పొరపాటుగా నమోదు చేసుకొన్నా ప్రస్తుతం కొనసాగుతున్న ప్రజాపాలనా సేవా కేంద్రాల్లో సరిచేసుకొనే అవకాశం ఉందన్నారు. జడ్‌పి సిఇఓ దిలీప్‌కుమార్, మేడ్చల్ ఎమ్మార్వో శైలజ, జిల్లా విద్యాశాఖాధికారి విజయకుమారి, ఎంపిడిఓ వసంత లక్ష్మి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**ప్రభుత్వ ఐటిఐని పరిశీలించిన మేడ్చల్ కలెక్టర్**

మేడ్చల్ జిల్లాలోని ప్రభుత్వ ఐటిఐని జిల్లా కలెక్టర్ గౌతం శనివారం సందర్శించి అక్కడి శిక్షణా కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రావీణ్య స్కిల్ డెవలప్‌మెంట్ నిర్వహించిన స్కిల్ కాంపిటీషన్‌లో ఐటిఐ నుండి రాష్ట్ర ప్రథమ బహుమతి సాధించిన విద్యార్థులను ఆయన అభినందించారు. ఐటిఐ పూర్వపు ప్రిన్సిపాల్ డి.శైలజ ఐటిఐలో చేపట్టిన పలు స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. వివిధ ట్రేడ్లలో శిక్షణార్థులకు ప్రభుత్వ, ప్రయివేటు సంస్థల్లో ఉపాధి అవకాశాలు లభిస్తున్న విషయాలను వివరించారు. మేడ్చల్ జిల్లాలో అప్రెంటిషిప్ కన్వీనర్‌గా మేడ్చల్ జిల్లా ఐటిఐ వ్యవహరిస్తోందని,, ప్రతి ఏడాది 1800 మంది శిక్షణార్థులు వివిధ ప్రాంతాల నుండి వచ్చి అప్రెంటిషిప్ పూర్తి చేసుకొంటున్నారని తెలిపారు. నూతనంగా ఇక్కడ ప్రారంభించిన సేవింగ్ టెక్నాలజీ,ఫుడ్ టెక్నాలజీ శిక్షణ పట్ల కలెక్టర్ శిక్షణార్థులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఔత్సాహిక మహిళలకు ఈ ఇంకుబేటర్ సమర్థత ఇస్తుందన్నారు. ఐటిఐ ప్రిన్సిపాల్ హనుమానాయక్, మేడ్చల్ ఎమ్మార్వో శైలజ, జిల్లా ఎంప్లాయిమెంటు అధికారి నిర్మల తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



**విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులే పునాదులు**

విద్యార్థులకు ప్రమాణాలతో కూడిన విద్యను ఉపాధ్యాయులు అందించాలని, అదే విధంగా తల్లిదండ్రులు సైతం పిల్లలను పాఠశాల నుండి ఇంటికి చేరిన తర్వాత బాధ్యతతో చదివించాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతం తెలిపారు. మేడ్చల్‌లోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలను ఆయన శనివారం ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థినల సమక్షంలో తల్లిదండ్రులతో ఏర్పాటు చేసిన సమావేశంలో వారితో మాట్లాడారు.

పాఠశాలలో విద్యార్థినులను సదుపాయాలను కల్పిస్తున్నారన్న విషయాలను తల్లిదండ్రులు, విద్యార్థులు, జిల్లా ఆయన స్వయంగా అడిగి తెల్సుకొన్నారు. మధ్యాహ్న భోజనం సక్రమంగా రుచికరంగా, పరిశుభ్రంగా ఉంటోందా లేదా అని విద్యార్థినులను నేరుగా అడిగారు. అదే విధంగా ప్రభుత్వం అందించిన పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు అందాయా లేదా అని సమావేశంలో పాల్గొన్న తల్లిదండ్రులను అడిగారు. పిల్లల పట్ల విద్యార్థి దశ నుండే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తగిన శ్రద్ధ తీసుకోవటం ద్వారా ఉజ్వల భవిష్యత్తు ఏర్పడుతుందన్నారు. అదే విధంగా పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కింద చేపడుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి వేగంగా నాణ్యతతో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జడ్‌పి సిఇఓ దిలీప్‌కుమార్, మేడ్చల్ ఎమ్మార్వో శైలజ, జిల్లా విద్యాశాఖాధికారి విజయకుమారి, ఎంపిడిఓ వసంత లక్ష్మి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




## ఔట్సోర్సింగ్ సిబ్బందికి వేతనాలు అందించండి

**ప్రజాపక్షం/బంట్వారం :** గత 4 నెలలుగా తమకు వేతనాలు రాలేదంటూ బంట్వారం మండల కేంద్రంలో ఆదర్శ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నా ఔట్సోర్సింగ్ సిబ్బంది పాఠశాలలో తమ విధుల్లో బాగంగా విజిల్ డౌన్,పెన్ డౌన్, బెల్ డౌన్, తదితర పనులు నిలిపివేయడం జరుగుతుందన్నారు. నాలుగు నెలలుగా వేతనాలు రాక ఆర్థిక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, వేతనాలు చేతికందక కుటుంబ పోషను ఇబ్బందులు పడుతున్నామని తమ సమస్యను సంబధిత అధికారుల దృష్టికి తీసుకుపోయి వేతనాలు వచ్చేలా చుదాలన్నారు. సోమవారం నుండి తమ విధులు నిలిపివేయడం జరుతుందని అందుకు సహకరించాలంటూ ఔట్సోర్సింగ్ సిబ్బంది వ్యాయమ ఉపాధ్యాయురాలు స్వరుప, కంప్యూటర్ అపరేటర్ వేంకటేష్, ఆఫీస్ సబార్డినేట్, నైట్ వాచ్‌మేన్ శ్రీనివాస్, బిచప్ప, లు శనివారం పాఠశాల ప్రిన్సిపాల్ సరళకు వినతి పత్రం అందజేశారు.

## అకాల వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### జవహర్‌నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్‌యాదవ్



**ప్రజాపక్షం/ జవహర్‌నగర్:** అకాల వర్షాలకు జవహర్‌నగర్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు నిల్వకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరామని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్‌యాదవ్ అన్నారు. ఏకధాటిగా కురుస్తున్న వర్షాలకు కార్పొరేషన్ ప్రజలు అత్యవసరమైతేనే బయటకు వెళ్ళాలని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌యాదవ్ మాట్లాడుతూ వర్షాలతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మున్సిపల్ అధికారులు మాన్‌సూన్ బృందాలను అప్రమత్తం చేశారని, టోల్‌ఫ్రీ నెంబర్లను కేటాయించారని అన్నారు. ప్రజలు వర్షంలో బయటకు వెళ్ళరాదనీ, సీజనల్ వ్యాధులు సంభవించే ప్రమాదం ఉందని తెలపారు.

## జోరువానలో రోడ్లపై మహిళల వరి నాట్లు

### మున్సిపాలిటీ కమిషనర్ కల్వకుంట్ల సత్యనారాయణపై గ్రామస్తుల ఆరోపణ



**ప్రజాపక్షం/దుండిగల్ :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని బౌరంపేట ప్రధాన రోడ్లు అధ్వానంగా మారాయనీ ప్రజలు మండిపడ్డారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి గుంతల మయంగా ఉన్న రోడ్డు వలన ఇబ్బంది పడుతున్నరు గుంతల్లో మహిళలు వరి నాట్లు వేసి మున్సిపల్ కమిషనర్, పనితీరు, పాలకుల పనితీరుపై నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఇందుకేనా మేము మీకు ఓట్లు వేసి గెలిపించుకుందనీ నెల నెల టాక్సు కట్టి మీకు వేతనాలు అందిస్తున్నామనీ గ్రామస్తులు మున్సిపల్ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్లు బాగా లేకపోవడం వల్ల వృద్ధులు మహిళలు పిల్లలు బయటకు రాలేక ఇబ్బందులు పడుతున్నామన్నారనీ వర్షాకాలంలో రోడ్లపై ప్రయాణం చేయలేని దుస్థితి ఏర్పడిందని రోడ్లపై గుంతలు ఏర్పడుతున్నాయని అవస్థలు ఎదుర్కొంటున్నామని బౌరంపేట గ్రామస్తులు అంటున్నారు. వర్షపు నీళ్లలో బైఠాయించి నిరసన తెలుపుతున్న పిసరి కృష్ణారెడ్డి ప్రజా ప్రతినిధులు అధికారులు తమ గ్రామాన్ని పట్టించుకోవడంలేదని బిజెపి నాయకులు పిసరి కృష్ణారెడ్డి వర్షపు నీళ్లలో బేటాయించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం మాట్లాడుతూ, ఒక ప్రజా ప్రతినిధిగా ప్రతి నిత్యం ప్రజలలో ఉంటే తెలుస్తుందని బౌరంపేటలో ఎన్నో రోజుల నుండి మంచి నీళ్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని గత సంవత్సరాలనుండి రోడ్లు తోవ్వి సరైన పద్దతిలో పని పూర్తి చేయక కురుస్తున్న వర్షానికి మూడు రోజులుగ నీళ్ల నిలిచి ఎన్నో వాహనాలు గుంతలలో పడుతున్నాయని, అధికార పార్టీ నాయకులు స్థానిక ఎమ్మెల్సీ ఐతే గత పదేళ్లలో తెలంగాణ ప్రభుత్వ అధికార పార్టీ లో ఉండి బౌరంపేట్ గ్రామ ప్రజలను చోటమోటా నాయకులను ప్రతినిత్యం ఇంటి చుట్టూ తిప్పించుకొని సొంత ఊరి వాడై కూడా ఊరిని కావాలని అస్తవ్యస్థ అవస్థల పాలు చేశారన్నారు.

కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యేగా మూడుసార్లు గెలిచినా గ్రామాలలో పర్యటించి ప్రజా సమస్యలపై ఇంతవరకు సమీక్ష నిర్వహించ లేదని అన్నారు. సమస్యలపై ఫోన్ చేసిన దుండిగల్ మున్సిపల్ కమిషనర్ కల్వకుంట్ల సత్యనారాయణ రావు స్పందించారని అన్నారు.

పట్టింపులేని ఎమ్మెల్యే ఎమ్మెల్సీలు వెంటనే రాజీనామా చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా కన్వీనర్ డా॥ ఎస్.మల్లారెడ్డి మాజీ సర్పంచ్ కొమ్ము మంగమ్మ, మున్సిపల్ ప్రధానకార్యదర్శి ఆర్ నర్సింహాచారి, నాయకులు గోనె మల్లారెడ్డి, డి.ప్రభాకర్ రెడ్డి, ఎన్.రామచంద్రారెడ్డి, సరిగారి సత్తిరెడ్డి, సీతారాంరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, యువనాయకులు కొమ్ము ప్రశాంత్, వీరేష్ కుమార్, దుగురి మహేష్, ప్రవీణ్ రెడ్డి గ్రామ ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## ధరణి సమస్యలు పరిష్కరించాలి

### అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

**ప్రజాపక్షం/పరిగి :** పరిగి పట్టణ కేంద్రంలోని వెంకటసాయి ,శివశక్తి రైస్ మిల్స్‌ను అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైస్ మిల్లర్ల లక్ష్యాలకు అనుగుణంగా సీఎంఆర్ ను వేగవంతం చేయాలన్నారు. ఎఫసిఐకి ఇచ్చిన గడువు లోగా సిఎంఆర్‌కు చేర వేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా మిల్లర్లకు సూచించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో ధరనిలో చేపడుతున్న పనులపై రెవెన్యూ అధికారులతో అదనపు కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రజలు తమ భూములకు సంబంధించి వేసుకున్న దరఖాస్తులను క్షణంగా పరిశీలించి సత్వరన పరిష్కారానికి అధికారులు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. భూముల విస్తీర్ణంలో ఏమైనా తప్పులు దొర్లినట్లయితే రైతుల ద్వారా తీసుకున్న దరఖాస్తులను పరిశీలించి సరి చేయాలని అయన తెలిపారు. ఈ కార్యక్రమం తహసిల్దార్ అనందరావు ,సుగుణ తదితరులు పాల్గోన్నారు.

## దొంగనోట్ల ముఠా అరెస్ట్

### 70.95లక్షల నకిలీ 500 నోట్లు స్వాధీనం

### జిల్లా ఎస్‌పి నారాయణరెడ్డి



**ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్‌పి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా, ఎస్‌పి నారాయణరెడ్డి మాట్లాడుతూ పోలీసులకు వచ్చిన సమాచారం మేరకు తాండూర్ పట్టణంఅయ్యప్ప కాలనీకి చెందిన చంద్రప్ప వద్ద తనిఖీలు చేయగా అయన వద్ద 45వేల నకిలీ 500 నోట్లఅభ్యమయ్యాయని ,అయనను పట్టుకొని విచరించగా మరోముగ్గురు జగదీష్ , వెంకటరమణ , శివకుమార్ ఉన్నరని తెలపడంతో జగదీష్ మేడ్చల్ మల్కాజ్‌గిరి ,దుండిగల్ పోలీస్ స్టెషన్ పరిదిలోని మల్లంపేట్ లోని ఎస్‌ఆర్‌ఎస్ వృషభాద్రి అపార్ట్మంట్‌లో ఉండా అదుపులోకి తీసుకోని వారి వద్దనుండి 70.95 లక్షల నకిలీ 500నోట్ల ,5మొబైల్ ఫోన్లు , కంప్యూటర్స్‌స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌పి తెలిపారు. గతంలో జగదీష్‌పైన బ్యాంక్‌అఫ్ బరోజా జహిరాబాద్ బ్యాంచ్ మేనేజర్‌గా పనిచేసి నిధుల దుర్వినియోగం చేసినందున కంది జైలో ఉన్నడు. ఆంద్రప్రదేశ్ విజయనగరం జిల్లా ,సురంకపేట, వెంకటరమణ పైన ఆంద్రప్రదేశ్‌తో పాటు అనే కేసులో నిదింతుడిగా ఉన్నరు.శివకుమార్ కిర్లంపూడి ,తూర్పుగోదవారి జిల్లా ఆంద్రప్రదేశ్ విరిపై వివిధ పోలీస్ స్టేషల్లలో కేసులు నమేదు అయినందున ,నిందితులు డబ్బులు ఎక్కడ ఎక్కడ బయట మార్కెట్‌లోకి పంపిచారనే విచారణలో తెలుసుకుంటామని తెలిపారు. ఈ దొంగ నోట్ల ముఠాను పట్టుకోవడంలో కీలకంగా వ్యవహరించిన తాండూర్ డీఎస్‌పి బాలకృష్ణిరెడ్డి, సీఐ సంతోష్‌కుమార్ , ఎస్‌ఐలు రాములు, పోలీస్ సిబ్బందిని అభినందించి రివార్డులు అందజేశా రు.

## మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించండి

### జిల్లా విద్యాధికారి రేణుకాదేవీ



**కోట్‌పల్లి/ ప్రజాపక్షం :** ప్రభుత్వ పాఠశాలల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయులను నియమించి నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని ప్రతి తల్లిదండ్రి మీమీ పిల్లలను ప్రభుత్వ పాఠశాల్లోనే పిల్లలను చేర్పించాలని వికారాబాద్ జిల్లా విద్యాధికారి రేణుకాదేవీ విద్యార్థులకు తల్లిదండ్రులకు సూచించారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిష్యత్తు ఉన్నత పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆమే ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతు... రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధి అధిక ప్రాధాన్యనిస్తుందని అందులో భాగంగా అమ్మ ఆదర్శ పాఠశాలల అభివృద్ధితో శిథిలావస్థకు చేరిన పాఠశాలలను రీపేర్ చేయించడం జరుగుతుందని అన్నారు. ప్రతి పాఠశాల గదుల్లో విద్యుత్ దీపాలతో పాటు గదుల్లో ప్యాన్లను ఏర్పాటు చేసి మంచినీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తుందన్నారు. ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాల్లో మంచి విద్యను అందించడం జరగుతుందని అందుకు మీ పిల్లలను ప్రభుత్వ బడుల్లోనే చేర్పించాలని విద్యార్థులకు తల్లిదండ్రులను కోరారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసి కిచెన్ షెడ్‌ను పరిశీలించారు. అనంతనం అమ్మ ఆదర్శ పాఠశాలల్లో జరిగే పనులను ఆమే పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి చంద్రప్ప, ఇంచార్జీ ప్రాధానోపాధ్యాయులు బిచ్చిరెడ్డి, రాంరెడ్డి, మోహన్, వెంకట నర్సిహ్మంరెడ్డి, తిరుమలయ్య, మల్లేశం, లక్ష్మన్, యాస్మీన్ బేగం, అంజయ్య, యాదవ్‌రెడ్డి, పాతిమా బేగం, శివప్రసాద్, వెంకటేశం, నవీన్ రాజ్, శ్రీనివాస్, గోపాల్, అనీల్ , విద్యార్థులకు తల్లిదండ్రులు పాల్గోన్నారు.



## నేరస్తులు తప్పించుకోకుండా సాక్ష్యాధారాలు సమర్పించాలి

### కోర్టు మానిటరింగ్ అధికారుల వీడియో కాన్ఫరెన్స్‌లో కమిషనర్ సుధీర్‌బాబు

**ప్రజాపక్షం/మల్కాజిగిరి:** కమిషనరేట్ పరిధిలో నేరస్తులు ఎట్టి పరిస్థితుల్లోనూ తప్పించుకోవటానికి అవకాశం లేకుండా విచారణాధికారులు, కోర్టు మానిటరింగ్ అధికారులు, సిబ్బంది సమర్థవంతంగా తమ విధులు నిర్వహించాలని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు సూచించారు. కమిషనరేట్ పరిధిలోని కోర్టు మానిటరింగ్ అధికారులు, సంబంధిత సిబ్బందితో శనివారం వీడియో కాన్ఫరెన్సు ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమన్లు,వారెంట్లు జారీ చేయటంలో సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించరాదన్నారు. కేసులు త్వరితగతంగా దర్యాప్తు పూర్తి చేయాలని, నేరస్తులకు గరిష్ట శిక్ష పడేలా సరైన సాక్ష్యాధారాలను సేకరించి న్యాయస్థానాలకు సకాలంలో సమర్పించాలన్నారు. మహిళలు, చిన్నారుల పట్ల జరిగే నేరాలకు పాల్పడే వారిపై కఠినమైన సెక్షన్ల ప్రకారం కేసులు నమోదు చేయాలన్నారు.

**మహిళలు, చిన్నారుల భద్రత కోసం ప్రత్యేక చర్యలు**

కమిషనరేట్ పరిధిలో మహిళలు, చిన్నారులపై జరిగే నేరాల విషయంలో పోలీసు సిబ్బంది ప్రత్యేక శ్రద్ధతో అహర్నిశలు కృషి చేస్తున్నామన్నారు. ఎలాంటి నేరం జరిగినా 24 గంటల్లో నిందితులను పట్టుకొంటున్నామని, నేరాలను అదుపు చేసే దిశగా విధులు నిర్వహిస్తున్నామని, నిందితులకు కఠిన శిక్షలు పడేలా చూస్తున్నామని ఆయన తెలిపారు.

## జీరో బిల్లు, గ్యాస్ సబ్సిడీ వస్తోందా?

### జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**ప్రజాపకం/కొడంగల్ :** అమ్మ మీకు గృహజ్యోతి కింద జిరో బిల్లు వస్తుందా... గ్యాస్ సబ్సిడి వస్తుందా అంటు వికారాబాద్ జిల్లా కలెక్టర్ ఇంటింటికి వెళ్లి మహిళలను అడిగి తెలుసుకున్నారు. శనివారం కొడంగల్ పట్టణంలోని వడ్డర్ గల్లిలో ఆకస్మికంగా పర్యటించారు. ఈ సందర్భంగా గల్లిలో ఇంటింటికి వెళ్లి అమ్మ మీ ఇంటికి గృహ జ్యోతి కింద జిరోబిల్లు వస్తుందా... గ్యాస్ సబ్సిడి వస్తుందా అంటు ఆరా తీశారు. దీంతో కంగు అధికారులు కంగుతిన్నారు. కాలనీలో మహిళలందరు పథకాలు అన్నివస్తున్నాయని ఎలాంటి ఇబ్బందులు లేవని కలెక్టర్‌కు విన్నవించారు. అనంతరం పట్టణంలో అభివృద్ధిపనులపై ఆరా తీసి నిర్మాణ పనులను పరిశీలించారు. నూతనంగా నిర్మిస్తున్న మున్సిపల్ కార్యాలయం ఎందుకు పనులు ఆలస్యం అవుతున్నాయని అధికారులపై, సదరు కాంట్రాక్టర్‌పై మండిపడ్డారు. వెంటనే పనులు పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని అదేవిధంగా పలు శాఖల కార్యాలయాలను కూడా సందర్శించి పనుల పురోగతిపై అధికారులతో సమీక్షించారు. పట్టణంలోని సిసి రోడ్లు, మురుగుకాల్వల దుస్థితిపై అధికారులతో సమీక్షించారు. వర్షకాలం సీజన్‌లో ప్రజలు ఎవ్వరు కూడా ఎలాంటిఇబ్బందులు పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాని ప్రభుత్వాస్పత్రిలో 24 గంటల పాటు వైద్యులు అందుబాటులో ఉండాలని అదేశాలు జారీచేశారు. ఆసుపత్రికి వచ్చే రోగులపై సిబ్బంది నిర్లక్ష్యం చేస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అదేవిధంగా కడ కార్యాలయంలో అధికారులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి ప్రస్తుతం చేపడుతున్న పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అంతకు ముందు నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ చైర్మెన్, మాజీ ఎంఎల్‌ఏ గురునాథ్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలాలు షాలువలతో ఘనంగా సత్కరించి అభినందలు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సోంత నియోజకవర్గం కావడంతో అభివృద్ధికి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించాలని కోరారు. వీరితో పాటు కొడంగల్ మున్సిపల్ చైర్మన్ అర్.జగదీశ్వర్‌రెడ్డి,కడ ఇన్ చార్జి వెంకట్‌రెడ్డి,మున్సిపల్ కమిషినర్ బాలరాం నాయక్, తహశీల్దార్ విజయ్‌కుమార్‌లతో పాటు ఆయా శాఖల అధికారులు తదితరులున్నారు.

**కలెక్టర్ కార్యాలయంలో ప్రజాపాలన సేవా కేంద్రం ఏర్పాటు**

**ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజల సౌకర్యార్థం ప్రజాపాలన సేవా కేంద్రాన్ని ప్రారంభించారు. ఇప్పటికే మున్సిపల్ పట్టణాలతో పాటు అన్ని మండల కేంద్రాలలోని ఎంపిడీఓ కార్యాలయాలలో ప్రజాపాల సేవా కేంద్రాలు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. ఆర్జీలు సమర్పించేందుకు అనునిత్యం ఐ.డి .ఓసీ వచ్చేవరకు సైతం ప్రజాపాలన సేవా కేంద్ర అందుబాటులో ఉండాలని భవించి ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఆరు గ్యారంటీలలోని వంట వ్యాస్ సీలిండర్ రాయితీ ,200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ తదితర పథకాలను అర్హులూన ప్రతి కుటుంబానికి అందించే దిశాగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పలు కారణాల వల్ల ఉచిత విద్యుత్ ,సబ్సిడి గ్యాస్ సిలిండర్ పొందలేకపోతున్న అర్హులైన దరఖాస్తుదారులు ,ప్రజాపాలన సేవా కేంద్రలను సందర్శించి ఎవైనా లోటుపాట్లు ఉంటే సరిచేయించుకోవాచ్చని అని తెలిపారు. ఉదయం 10.30 నుండి 5గంటల వరకు అందుబాటులో ఉంటుందని తెలిపారు.

## ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలో పలు రకాల మొక్కల పంపిణీ

**ప్రజాపక్షం/ఘట్కేసర్ :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలో తేది:20.07.2024 శనివారం రోజున 07వ వార్డు గాంధీనగర్ మరియు గుంటిగూడెం వద్ద పలు రకాల మొక్కలను ముఖ్య అతిథిగా విచ్చేసిన ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, స్థానిక వార్డు కౌన్సిలర్ సల్లూరి నాగజ్యోతి నరసింగరావు ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఛైర్పర్సన్ మాట్లాడుతూ, ఇంటి ఇంటికి పంపిణీ చేసిన మొక్కలను నాటి వాటిని సంరక్షించుకోవాలి అని కోరడం జరిగింది. అదే విధంగా మొక్కల పెంపకం వల్ల మంచి ఆక్సిజన్ లభ్యం అవడం వలన మన ముందు భవిష్యత్ తరాల కి మంచి జరుగుతుంది. కావున ప్రతి ఒక్కరూ ఇట్టి మొక్కలు నాటే కార్యక్రమం లో భాగస్వాములు కాగలరని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ మారుతి, శంభు, 07వ వార్డు ప్రజలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## గుంతలమయంగా నాగారం-చర్లపల్లి రోడ్డు

**ప్రజాపక్షం/నాగారం:** నాగారం మున్సిపాలిటీ పరిధిలోని నాగారంచర్లపల్లి ప్రధాన రహదారి గుంతల మయమై వాహనదారులు నరకయాతన పడుతున్నారు.నిత్యం ఈ రహదారిలో వందల కొలది భారీ వాహనాలు,ద్విచక్ర వాహనాలు రాకపోకలతో రద్దీగా ఉంటుంది.చర్లపల్లినాగారం ప్రధాన రహదారికిరువైపుల వందలకొలది అక్రమంగా వెలసిన కంపెనీలతో రోడ్డు ఎప్పుడు రద్దీగా ఉంటుందని,ఇందులో పది రెడిమిక్స్ కంపెనీలు ఉండడంతో భారీ వాహనాలు అతి వేగంగా వెళ్తుంటాయని దీంతో గుంతలుగా ఉన్న రోడ్డులో ప్రమాదాలు జరుగుతున్నామని,వర్షం పడితే గుంతలలో నీరు నిల్చి రోడ్డు ఎక్కడ ఉందో తెలియని పరిస్థితి ఏర్పడిందని,మట్టిగా ఏర్పడిన రోడ్డులో భారీ వాహనాలు వెళ్లెటప్పుడు రోడ్డు మొత్తం ఫౌండర్‌తో వాహనదారుల కళ్లు ముసుకుపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గత కొన్నేళ్లుగా రోడ్డు గుంతలుగా మారడంతో వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు.ప్రస్తుత ఎంఎల్ఏ,మాజీ మంత్రి మల్లారెడ్డి గత ప్రభుత్వంలో నాగారం నుండి యంనంపేట్ వరకు,చర్లపల్లి నుండి రాంపల్లి మీదుగా కరీంగూడ ఓఆర్‌ఆర్ వరకు నాలుగు రోడ్లుగా 209 కోట్లతో విస్తరించేందుకు కేటాయించి మార్కింగ్ చేసిన ముందుకు సాగలేదని స్థానికులు తెలిపారు.సంబంధిత అధికారులు,ప్రజా ప్రతినిధులు ఇప్పటికైన రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని కోరుతన్నారు.

**గత ఎన్నికల్లో రోడ్డు విస్తరణకు కాంగ్రెస్ హామీ**

ఏడు నెలల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ నాయకులు రాంపల్లిచర్లపల్లి రోడ్డును వేసేందుకు ఓటర్లకు హామీ ఇచ్చారని కాని ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని వాహనదారులు,ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఎక్కడి గొంగడి అక్కడే అన్నట్లుగా కాకుండా ఇకనైన హామీ ఇచ్చిన ప్రజాప్రతినిధులు,నాయకులు దృష్టి సారించి రోడ్డు సమస్యను పరిష్కరించాలని కోరారు.

**రోడ్డు పనులు చేపట్టాలి: రుద్రగోని రాంచందర్‌గౌడ్,జిల్లా నాయకులు**

రాంపల్లిచర్లపల్లి రోడ్డు గుంతలమయం కావడం,సింగిల్ రోడ్డు కావడంతో తరచూ ప్రయాణీకులు ప్రమాదాలకు గురువుతూ ఇబ్బందులు పడుతున్నారు.గత కొన్ని యేళ్లుగా వాహనదారులు నరకయాతన పడుతున్నారని ఎన్ని సార్లు అధికారులకు,ప్రజా ప్రతినిధులకు విన్నవించుకున్న ప్రయోజనం లేకుండా పోయిందని ఇకనైనా చొరవ తీసుకుని రోడ్డు పనులు చేపట్టాలన్నారు.

**ప్రమాదాలకు గురవుతున్నాం: కొండ జంగారెడ్డి నాగారం టిడిపి అధ్యక్షులు**

ఈ రోడ్డులో భారీ వాహనాలు తిరగడంతో రోడ్డు గుంతలయమంగా ఏర్పడి రాత్రి వేళ్లలో వాహనదారులు ప్రమాదాలకు గురువుతున్నారని,రోడ్డు గుంతలమయంతో వర్షం కురిసిప్పుడు రోడ్డు ఎక్కడుందో తెలియని పరిస్థితి ఏర్పడిందని ఇకనైన మాటలు కాకుండా పనులతో రోడ్డు పనులు చేపట్టి రోడ్డు సమస్యను పరిష్కరించాలని కోరారు.

## క్రీడ

# లియాండర్ పేస్ గెలిచిన పతకమే..

### ఈసారి కూడా ఆశలు అంతంతే!



ఒలింపిక్స్‌లో టెన్నిస్ విభాగంలో భారత్ ఇప్పటి వరకు ఒకే ఒక్క మెడల్ గెలిచింది. అది కూడా 1996లో లియాండర్ పేస్ గెలిచిన కాంస్యమే టెన్నిస్‌లో భారత్‌కు దక్కిన పతకం. ఆ తర్వాత మరో మెడల్ కోసం భారత టెన్నిస్ ప్లేయర్లు పోరాడుతూనే ఉన్నారు. కానీ ప్రతిసారి నిరాశే ఎదురవ్వడంతో టెన్నిస్‌లో భారత ఆటగాళ్లపై అంచనాలే లేకుండా పోయాయి. మరో 6 రోజుల్లో ప్రారంభమయ్యే పారిస్ ఒలింపిక్స్‌లో భారత్ నుంచి సుమిత్ నగాల్, రోహన్ బోపన్న,శ్రీరామ్ బాలాజి బరిలోకి దిగుతున్నా.. పోడియంపై నిలబడాలంటే శక్తికి మించి రాణించాల్సిందే.

**బోపన్నకు చివరి ఒలింపిక్స్:** రోహన్ బోపన్నకు ఇదే చివరి ఒలింపిక్స్.. 2012, 2016 ఒలింపిక్స్‌లో ఆడిన బోపన్న.. 2016లో సానియా మీర్జాతో కలిసి మిక్స్‌డ డబుల్స్ ఈవెంట్‌లో తృటిలో బ్రాంజ్‌మెడల్ చేజార్చుకున్నాడు. కాంస్య పోరులో ఈ జోడీ ఓటమిపాలైంది. ప్రస్తుతం బోపన్న వయసు 44 ఏళ్లు. ఈ వయసులో అతనిపై అంచనాలు తక్కువే. కానీ ఆస్ట్రేలియాకు చెందిన మాథ్యూ ఎబ్డెన్‌తో కలిసి డబుల్స్‌లో బోపన్న అదరగొడుతున్నాడు. ఈ ఏడాది ఆస్ట్రేలియా ఓపెన్ డబుల్స్ టైటిల్ గెలిచి చరిత్ర సృష్టించాడు. డబుల్స్‌లో నంబర్ వన్ ర్యాంక్ అందుకున్నాడు. ఫ్రెంచ్ ఓపెన్‌లో సెమీస్ వరకూ వెళ్లాడు. ఈ క్రమంలోనే బోపన్న కనీసం కాంస్య పతకమైనా గెలుస్తాడనే అంచనాలు నెలకొన్నాయి.

**సుమిత్ నగాల్:** పురుషుల సింగిల్స్‌లో భారత టెన్నిస్ స్టార్ సుమిత్ నగాల్ గతేడాదిగా నిలకడగా రాణిస్తున్నాడు. కానీ ఒలింపిక్స్ పతకం సాధించే సత్తా ఉందా. అంటే లేదనే చెప్పాలి. అల్కరాజ్, జకోవిచ్, సినర్ వంటి వరల్డ్ క్లాస్ టెన్నిస్ స్టార్లను తట్టుకొని పతకం సాధించడం సుమిత్ నగాల్‌కు స్థాయికి మించిన పనే. ఒలింపిక్స్‌లో విజయాలు సాధిస్తే అతను గొప్ప విజయం సాధించినట్లే. ఈ ఏడాది ఆస్ట్రేలియా ఓపెన్ ప్రధాన డ్రాకు అర్హత సాధించడమే కాకుండా.. తొలి రౌండ్‌లో తనకంటే మెరుగైన ఆటగాడిని ఓడించాడు. టోక్యో ఒలింపిక్స్‌లో రెండో రౌండ్‌లో వెనుదిరిగిన అతను.. ఈ సారి అంతకు మించిన ప్రదర్శన చేయడంపై ఫోకస్ పెట్టాడు. అయితే సుమిత్ నగాల్‌కు క్లే కోర్టుపై మెరుగైన రికార్డ్ ఉంది. ఎర్రమట్టి కోర్టులోనే జరిగే ఒలింపిక్స్ టెన్నిస్‌లో అతను ఎంతవరకూ వెళ్తాడన్నది ఆసక్తికరం. మరోవైపు ఎటిపి టూర్ టోర్నీల్లో ఇతర భాగస్వాములతో కలిసి బాలాజి కూడా రాణిస్తున్నాడు. మియామి మాస్టర్స్ టైటిల్ గెలిచాడు. అయితే ఒలింపిక్స్ కోసం జతకట్టిన బోపన్న,బాలాజి గతంలో ఎప్పుడూ కలిసి ఆడలేదు.

## వారిద్దరి వల్లే ఘన విజయం: హర్మన్ ప్రీత్

గత రెండు నెలలుగా పాకిస్థాన్‌పై భారత్ పూర్తి ఆధిపత్యం చెలాయిస్తోంది. టీ20 వరల్డ్ కప్‌లో రోహిత్ సేన, దిగ్గజాల పోరులో భారత్ రిటైర్డ్ ప్లేయర్లు పాకిస్థాన్‌ను మట్టికరిపించారు. తాజాగా అదే జోరును భారత అమ్మాయిలు ప్రదర్శించారు. మహిళల ఆసియా కప్‌లో పాకిస్థాన్ జట్టును హర్మన్‌ప్రీత్ బృందం చిత్తుచిత్తుగా ఓడించింది. దంబుల్లా వేదికగా శుక్రవారం జరిగిన ఈ మ్యాచ్‌లో ఆల్‌రౌండర్ షోతో సత్తాచాటి ఏడు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ 19.2 ఓవర్లలో 108 పరుగులకు ఆలౌటైంది. సిద్రా అమీన్ (25; 35 బంతుల్లో, 3 ఫోర్లు) టాప్ స్కోరర్. ఆఖర్లో ఫాతిమా సాహ్ (22 నాటౌట్; 16 బంతుల్లో 1 ఫోర్, 2 సిక్సర్లు) దూకుడుగా పరుగులు చేసింది. దీప్తి శర్మ (3/20) మూడు వికెట్లతో చెలరేగింది. రేణుక ఠాకూర్ (2/14), పూజ వస్త్రాకర్ (2/31), శ్రేయాంక పాటిల్ (2/14) తలో రెండు వికెట్లు తీశారు. అనంతరం ఛేదనలో భారత్ మూడు వికెట్లు కోల్పోయి 14.1 ఓవర్లలో లక్ష్యాన్ని సాధించింది. ఓపెనర్లు స్మృతి మంధాన (45; 31 బంతుల్లో, 9 ఫోర్లు), షెఫాలీ వర్మ (40; 29 బంతుల్లో, 6 ఫోర్లు, 1 సిక్సర్) విజృంభించారు. ఛేదన ఆరంభం నుంచే ఓపెనర్లు దూకుడుగా ఆడటంతో భారత్ పవర్‌ప్లేలోనే 57 పరుగులు సాధించింది. కాగా, మ్యాచ్ అనంతరం టీమిండియా కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ విజయానికి గల కారణాలు వివరించింది. బౌలర్ల, బ్యాటర్ల ఉత్తమ ప్రదర్శనతో గెలిచామని చెప్పింది. అయితే క్రెడిట్ మాత్రం స్మృతి మంధాన, షెఫాలీ వర్మకు ఇవ్వాలని పేర్కొంది. వారిద్దరు విధ్వంసకర బ్యాటింగ్‌తో జట్టును సునాయాసంగా గెలిపించారని తెలిపింది. 'మా బౌలర్లు, ఓపెనర్లు జట్టుకు విజయాన్ని అందించారు. మెగాటోర్నీల్లో మొదటి గేమ్ ఎప్పుడూ ఒత్తిడి ఉంటుంది. కానీ మేం దాన్ని జయించాం. మా జట్టు అంతగా గొప్పగా ఆడింది. బౌలింగ్ గురించి చెప్పాలంటే.. ఆది నుంచే వికెట్లు సాధిస్తూ ప్రత్యర్థిపై పైచేయి సాధించాం. ఇక బ్యాటింగ్‌లో అయితే గొప్ప ఆరంభం దక్కింది. స్మృతి, షెఫాలీకి క్రెడిట్ ఇవ్వాలి. వారిద్దరు నిర్భయంగా ఆడుతున్నారు. ఇవాళ మా ప్రదర్శన ఎంతో బాగుంది'' అని హర్మన్‌ప్రీత్ పేర్కొంది. కాగా, భారత్ ఆదివారం యూఏఈతో తమ తదుపరి మ్యాచ్ ఆడనుంది.

## సత్తా చాటిన జెఎన్‌వి పారా అథ్లెట్స్

### - 13వ జాతీయ పారా అథ్లెటిక్ ఛాంపియన్ షిప్‌లో 16 పతకాలు కైవసం



**ప్రజాపక్షం / హైదరాబాద్:** నవోదయ విద్యాలయ సమితి పారా అథ్లెట్స్ సత్తా చాటారు. బెంగళూరులోని శ్రీకంఠీరవ స్టేడియంలో జరిగిన 13వ జాతీయ జూనియర్, సబ్ జూనియర్ పారా అథ్లెటిక్ ఛాంపియన్ షిప్‌లో 16 పతకాలను సాధించారు. భారతదేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులు జవహర్ నవోదయ విద్యాలయ (జెఎన్‌వి) సహకారంతో ఆదిత్య మెహతా ఫౌండేషన్ ఇన్ఫినిటీ పారాస్పోర్ట్స్ అకాడమీలో శిక్షణ పొందారు. ఈ సందర్భంగా ఆదిత్య మెహతా ఫౌండేషన్ కోచ్, వ్యవస్థాపకుడు ఆదిత్య మెహతా మాట్లాడుతూ ఈ విజయం అపూర్వమైనదన్నారు. యువ పారాఅథ్లెట్ల అంకితభావానికి నిదర్శనమన్నారు. ఆదిత్య మెహతా ఫౌండేషన్ పారాథ్లెట్లను గుర్తించి జాతీయ, అంతర్జాతీయ వేదికలపై రాణించేందుకు అవసరమైన వనరులు, శిక్షణను అందించడానికి కట్టుబడి ఉందన్నారు. ఇప్పటివరకు సాధించిన పురోగతిపై గర్వంగా ఉందని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధిస్తామని తెలిపారు.

## రీల్



## కూతురు సితారకు మహేష్ స్పెషల్ విషెస్

మన టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా ఇప్పుడు దర్శక దిగ్గజం ఎస్ ఎస్ రాజమౌళి కాంబినేషన్‌లో భారీ చిత్రం చేయనున్న సంగతి తెలిసిందే. మరి మహేష్ బాబు కెరీర్‌లో 29వ సినిమాగా దీనిని పాన్ వరల్ లెవెల్లో ప్లాన్ చేస్తుండగా ఈ భారీ చిత్రం మొదలు పెట్టే ముందు గ్యాప్‌లోనే ఈ చిత్రం కోసం తనని తాను ప్రిపేర్ చేసుకుంటునే ఉన్న సమయాన్ని ఫ్యామిలీతో కూడా మహేష్ గడుపుతున్నారు. అయితే లేటెస్ట్‌గా నేడు తన గారాల పట్టి ఘట్టమనేని సితార పుట్టినరోజు రావడంతో మహేష్ సోషల్ మీడియాలో తన స్పెషల్ విషెస్‌ని అందించాడు. సితార సెల్ఫీ పిక్‌ని పోస్ట్ చేసి హ్యాపీ 12 నా చిట్టి తల్లి, ఒక స్టార్‌లా ఎప్పటికీ షైన్ అవుతూ ఉండు ఈ స్పెషల్ డే నీకు మరింత స్పెషల్ గా మారాలి. ఎప్పటికీ నిన్ను ప్రేమిస్తూనే ఉంటాను అంటూ బ్యూటిఫుల్ విషెస్‌ని మహేష్ బాబు తెలిపాడు. దీనితో ఈ స్పెషల్ పోస్ట్ ఇప్పుడు ఫ్యాన్స్‌లో వైరల్‌గా మారింది. అలాగే అభిమానులు కూడా సితారకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

## తమ్ముడు ఏం చేస్తున్నాడో అని వెయిటింగ్?



యంగ్ హీరో నితిన్ ప్రస్తుతం తన నెక్స్ట్ ప్రాజెక్టులను వరుసగా తెరకెక్కిస్తూ బిజీగా ఉన్నాడు. నితిన్ నెక్స్ట్ సినిమాల కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో ఆయన నటిస్తున్న రాబిన్హుడ్ సినిమాపై ఇప్పటికే ప్రేక్షకుల్లో భారీ అంచనాలు క్రియేట్ అయిన సంగతి తెలిసిందే. ఇక నితిన్ నటిస్తున్న మరో సినిమా 'తమ్ముడు'పై కూడా అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. దీంతో ఆయన నటిస్తున్న నెక్స్ట్ సినిమా తమ్ముడు షూటింగ్‌పై అభిమానులు ఆసక్తిని చూపుతున్నారు. అయితే, ఈ సినిమా ఇప్పటికే 70 శాతం షూటింగ్ ముగించుకున్నట్లుగా తెలుస్తోంది. ప్రస్తుతం రామోజీ ఫిలిం సిటీలో ఓ భారీ సెట్ లో యాక్షన్ సీక్వెన్స్ తెరకెక్కిస్తున్నారట. ఈ సినిమాలో నితిన్ లుక్స్ అభిమానులకు ఓ ట్రీట్‌లా ఉండబోతున్నట్లు మేకర్స్ చెబుతున్నారు. ఈ సినిమాలో వీఎఫ్ఎక్స్ అధికంగా ఉండనున్నాయి. దీని కోసమే సినిమా ఆలస్యం అవుతుందని చిత్ర యూనిట్ చెబుతోంది. ఇక ఈ సినిమాలో సప్తమి గౌడ, లయ, టెంపర్ వంశీ తదితరులు ఇతర ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు.

## ఇంట్రెస్టింగ్ కాన్సెప్ట్‌తో సమంత లేటెస్ట్ వెబ్ సిరీస్



టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత ఇప్పుడు మళ్ళీ తన హెల్త్ నుంచి కోలుకొని రీఎంట్రీ ఇచ్చేందుకు సిద్ధం అవుతున్న సంగతి అందరికీ తెలిసిందే. అయితే ఈ సమంత ఇప్పుడు పలు చిత్రాలతో పాటుగా పలు వెబ్ సిరీస్ లు కూడా సమంత చేస్తుండగా ఈ సిరీస్ లలో బాలీవుడ్ భారీ బడ్జెట్ సిరీస్ ని ఆమె ఓకే చేసినట్టుగా ఇది వరకే టాక్ వచ్చింది. తన ఫ్యామిలీ మ్యాన్ సిరీస్ దర్శకులు రాజ్ అండ్ డీకే కాంబినేషన్ లోనే ఈ సిరీస్ తెరకెక్కిస్తుండగా ఇపుడు అసలు ఈ సిరీస్ ఏ తరహా కాన్సెప్ట్ లో కనిపిస్తుందో ఇప్పుడు వినిపిస్తుంది. ఈ సిరీస్ అయితే భవిష్యత్తు కాలంలో కనిపించే సిరీస్ గా భారీ బడ్జెట్ లో తెరకెక్కబోతుంది అని వినిపిస్తుంది. ఆల్రెడీ ప్రీ ప్రొడక్షన్ పనులు స్టార్ట్ చేసుకున్న ఈ సిరీస్ త్వరలోనే సెట్స్ మీదకు వెళ్లనుంది. అలాగే ఈ సిరీస్ లో ఆదిత్య రాయ్ కపూర్, మేల్ లీడ్ లో కనిపించనుండగా తుంబాడ్ దర్శకుడు రాహి అనిల్ తెరకెక్కించనున్నారు. దీనితో ఈ సిరీస్ పై మరిన్ని అంచనాలు నెలకొన్నాయి.

## పరీక్ష కేంద్రాల వారీగా నీట్

### యుజి ఫలితాలు వెల్లడి



**న్యూఢిల్లీ :** నీట్‌యుజి 2024 పరీక్షలో పేపర్ లీకేజీ, అవకతవకల వ్యవహారంపై దుమారం కొనసాగుతూనే ఉంది. ఈ క్రమంలోనే సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు నగరాలు, పరీక్ష కేంద్రాల వారీగా నీట్ యుజి ఫలితాలు జాతీయ పరీక్షల సంస్థ (ఎన్‌డిఎ) శనివారం వెల్లడించింది. ఫలితాలను వెల్లడించేటప్పుడు విద్యార్థుల గుర్తింపు బహిర్గతం కాకుండా జాగ్రత్త పడింది. నీట్‌యుజి పరీక్షలో అవకతవకలు జరిగాయంటూ దాఖలైన 40కి పైగా పిటిషన్లపై ఇటీవల భారత ప్రధాన న్యాయమూర్తి(సిజెఐ) జస్టిస్ డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ జరిపింది. ఈ క్రమంలోనే నగరాలు, పరీక్షా కేంద్రాల వారీగా ఫలితాలను శనివారం మధ్యాహ్నం 12 గంటల్లోగా విడుదల చేయాలని ఎన్‌టిఎను ఆదేశించింది. మిగతా కేంద్రాలతో పోలిస్తే అనుమానిత పరీక్ష కేంద్రాల్లో రాసిన వారికి ఎక్కువ మార్కులు వచ్చాయా.. లేదా అని తెలుసుకోవడానికే ఈ జాబితాను కోరుతున్నామని తెలిపింది. ఫలితాలను ఎన్‌టిఎ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని, అయితే విద్యార్థుల గుర్తింపు బయటపడకుండా చూడాలని సూచించింది. ఈ క్రమంలోనే ఎన్‌టిఎ శనివారం ఫలితాలను విడుదల చేసింది. ఈ వ్యవహారంపై జులై 22న ధర్మాసనం తదుపరి విచారణ చేపట్టనుంది. ఈ ఏడాది మే 5న నీట్ యూజీ పరీక్ష జరిగింది. 571 నగరాల్లోని 4,750 సెంటర్లలో నిర్వహించిన ఈ పరీక్షకు 24 లక్షల మందికి పైగా హాజరయ్యారు. ఇందులో 14 కేంద్రాలు విదేశాల్లో ఉన్నాయి.

## కులగణన కరెక్టే కానీ.. బహిర్గతం చేయొద్దు

### కేంద్రమంత్రి చిరాగ్ పాస్వాన్ ఆసక్తికర వ్యాఖ్యలు!



**న్యూఢిల్లీ :** దేశవ్యాప్తంగా సమగ్ర కుల గణన నిర్వహించాలని కొంతకాలంగా ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే కులగణనపై స్పందించిన కేంద్రమంత్రి, లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్) అధ్యక్షుడు చిరాగ్ పాస్వాన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. దేశంలో కులగణన చేపట్టేందుకు మద్దతు తెలిపారు. కానీ, అది సమాజ విభజనకు దారి తీస్తుందన్నారు. అందుకే వాటి సమాచారాన్ని బహిర్గతం చేయకూడదని హెచ్చరించారు. 'కమ్యూనిటీ ఆధారిత అభివృద్ధి పథకాలకు నిధుల కేటాయింపు కోసం నిర్దిష్ట డేటా తరచూ అవసరమవుతోంది. న్యాయపరమైన సమస్యలను పరిష్కరించడంలోనూ ఈ డేటా ఉపయోగపడుతుంది. కులగణన నిర్వహించడం అవసరమే. కానీ, ఇందులో కొన్ని సమస్యలు కూడా ఉన్నాయి. కులగణన ద్వారా సమాజంలో విభజన ఏర్పడే అవకాశం లేకపోలేదు. కాబట్టి ఈ గణాంకాలను బయటకు తీసుకురావడం అంత మంచిది కాదు. ఎన్డీయే ప్రభుత్వంలో దీనిపై ఇప్పటివరకు ఎలాంటి చర్చ జరగలేదు'' అని విలేకరుల సమావేశంలో చిరాగ్ ఈ వ్యాఖ్యలు చేశారు. 'భిన్నత్వంలో ఏకత్వాన్ని భారత్‌లో చూడవచ్చు. కానీ, ఛత్తీస్‌గఢ్‌లో కనుక చూస్తే కొందరు ఆదివాసీలు వీటికి దూరంగా ఉంటున్నారు. అలాంటి వారందరినీ ఒకే గొడుగు కిందకి తీసుకురాగలమా? కులగణనకు ముందు ఒక ముసాయిదా తీసుకురావాల్సి ఉంటుంది. దాన్ని పరిశీలించి కీలక నిర్ణయాలు తీసుకోవాలి. అది వచ్చేంత వరకు నేనేమీ మాట్లాడలేను' అని పేర్కొన్నారు. దేశంలో కులగణన చేపట్టాలని ప్రతిపక్షాలు కేంద్రాన్ని డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే. దీనిపై ఇంతవరకు మోదీ సర్కార్ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఈ క్రమంలోనే కేంద్రమంత్రి చిరాగ్ పాసవాన్ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి.

# యుపిఎస్‌సిలో కుంభకోణం తీవ్ర ఆందోళనకరం



**న్యూఢిల్లీ :** దేశ వ్యాప్తంగా యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యుపిఎస్‌సి)ను పీడించిన 'బహుళ కుంభకోణాలు' తీవ్ర ఆందోళనకరమని కాంగ్రెస్ ఆవేదన వ్యక్తం చేసింది. యుపిఎస్‌సి ఛైర్మన్‌గా ఉన్న మనోజ్ సోనీ రాజీనామా చేశారు. అయితే ప్రస్తుతం కమిషన్ వివాదంలో చిక్కుకోవడంతోనే ఆయనను ఛైర్మన్ పదవి నుంచి బహిష్కరించినట్లుగా కనిపిస్తుందని కాంగ్రెస్ పేర్కొంది. భారత రాజ్యాంగ సంస్థలను సంస్థాగతంగా స్వాధీనం చేసుకునేందుకు బిజెపి–ఆర్‌ఎస్‌ఎస్‌లు క్రమపద్ధతిలో చొచ్చుకొస్తున్నాయని, తద్వారా ప్రతిష్ఠ, సమగ్రత, స్వయంప్రతిపత్తి దెబ్బతింటుందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఆరోపించారు. యుపిఎస్‌సిని పీడించిన బహుళ కుంభకోణాలు జాతీయంగా ఆందోళన కలిగిస్తున్నాయని, ప్రధాని మోడీ, అతని సిబ్బంది ప్రజా ఫిర్యాదులు, పెన్షన్ల సమస్యను పరిష్కరించాలన్నారు. అనేక అర్హత లేని వ్యక్తుల కుల, వైద్య ధృవీకరణ పత్రాలను నకిలీ చేసిన కేసులు 'ఫూల్‌ప్రూఫ్'గా వ్యవస్థగా కనిపించాయని ఖర్గే 'ఎక్స్'లో పోస్టు చేశారు. సివిల్ సర్వీసెస్ పరీక్షలకు సన్నద్ధమవుతున్న క్రమంలో అర్ధరాత్రి, అపరాత్రి అనే తేడా లేకుండా కష్టపడి పనిచేసే ఎస్‌సి, ఎస్‌టి, ఒబిసి, ఇడబ్ల్యుఎస్ అభ్యర్థుల తోపాటు లక్షలాది మంది అభ్యర్థుల నిజమైన ఆకాంక్షలకు ఇది ప్రత్యక్ష అవమానమని ఆయన మండిపడ్డారు. యుపిఎస్‌సి ఛైర్‌పర్సన్ తన పదవీకాలం ముగియడానికి ఐదేళ్ల ముందు ఎలా అకాల రాజీనామా చేశారనేది కలవరపెడుతోందని, అతని రాజీనామాను ఒక నెలపాటు ఎందుకు రహస్యంగా ఉంచారని నిలదీశారు. అనేక కుంభకోణాలకు, రాజీనామాకు మధ్య ఏదైనా సంబంధం ఉందా ప్రశ్నించారు. ఈ నీలికళ్ల రత్నాన్ని మోడీజీ గుజరాత్ నుంచి తీసుకొచ్చి యుపిఎస్‌సి ఛైర్‌పర్సన్‌గా పదోన్నతి కల్పించారని ఎద్దేవా చేశారు. సివిల్ సర్వెంట్లను 'స్టీల్ ఫ్రేమ్ ఆఫ్ ఇండియా' సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ అభివర్ణించారని, అయితే పాలనలోని ప్రతి అంశాన్ని నియంత్రించడానికి మోడీ ప్రభుత్వం చేస్తున్న తీరని ప్రయత్నం ఆయనకే చేటు చేకూరుస్తుందని ఖర్గే అన్నారు. యుపిఎస్‌సి అడ్మిషన్లలో ఇలాంటి అవకతవకల కేసులు భవిష్యత్తులో జరగకుండా అత్యున్నత స్థాయిలో దీనిపై సమగ్రంగా దర్యాప్తు చేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. యుపిఎస్‌సి దేశంలోనే అత్యంత ప్రసిద్ధి చెందిన పరీక్ష అని, దాని నుండి బయటకు వచ్చే వ్యక్తులే పాలనా వ్యవస్థకు అత్యంత ముఖ్యమైన మూలస్తంభాలని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా అన్నారు. 'దేశంలోని కోట్లాది ప్రజల విశ్వాసం, రోజువారీ పాలన పనితీరు ఈ సంస్థ వృత్తిపరమైన వ్యవస్థతో ముడిపడి ఉందని ఆమె చెప్పారు. యుపిఎస్‌సి ప్రక్రియల్లో అవకతవకలు జరిగాయన్న వార్తలు చాలా ఆశ్చర్యం కలిగిస్తున్నాయని ఆమె అన్నారు. రాజకీయ నియామకాల ద్వారా యుపిఎస్‌సి ఉన్నత పదవులకు వచ్చిన వ్యక్తులు దీనికి బాధ్యులు కారా? అవును అయితే, వారిపై ఎప్పుడు చర్యలు తీసుకుంటారని మోదీ సర్కార్‌ను నిలదీశారు. ప్రతి ఒక్క మార్కుకు అత్యున్నత స్థాయి పోటీ ఉన్న వ్యవస్థలో కేవలం పైపై విచారణ జరిపి చేతులు దులుపుకోవడం సరైనదేనా అని ప్రియాంక గాంధీ ప్రశ్నించారు. ధృవపత్రాలను తనిఖీ చేయడానికి పటిష్ఠమైన సంస్థాగత యంత్రాంగాన్ని అభివృద్ధి చేయలేదా? అన్నారు. యుపిఎస్‌సి వ్యవస్థను మరింత పారదర్శకంగా, ప్రామాణికంగా మార్చేందుకు మార్పులు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, దీనిని పరిగణనలోకి తీసుకోవాలా అని ప్రియాంక గాంధీ అన్నారు. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కమ్యూనికేషన్స్ ఇన్‌ఛార్జ్ జైరాం రమేష్ కూడా 2014 నుండి నరేంద్ర మోడీ ప్రధాని అయిన సంవత్సరం నుండి అన్ని రాజ్యాంగ సంస్థల పవిత్రత, స్వయంప్రతిపత్తి బాగా దెబ్బతిన్నాయని అన్నారు.

## బీహార్‌లో 'ఇండియా' కూటమి నిరసన ప్రదర్శన

**పాట్నా :** బీహార్‌లో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయని ఇండియా కూటమి పేర్కొంది. కూటమిలోని పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు శనివారం రాష్ట్రా వ్యాప్తంగా నిరసన ప్రదర్శన చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ పాట్నాలోని ఇన్‌కంట్యాక్స్ క్రాసింగ్ నుంచి డాక్ బంగ్లా క్రాసింగ్ వరకు ఆర్‌జెడి, కాంగ్రెస్ సిపిఐ – ఎల్ (లిబరేషన్), సిపిఐ(ఎం), సిపిఐ, ఇతర ప్రతిపక్ష పార్టీల నాయకులు, కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించడంపై ఆవేదన వ్యక్తం చేస్తూ, ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన అవసరం ఉంది పేర్కొంటూ రాష్ట్ర రాజధానిలో పోస్టర్లు, బ్యానర్లు వేశారు. బీహార్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (బిసిసిసి) అధ్యక్షుడు అఖిలేష్ ప్రసాద్ సింగ్ మీడియాతో మాట్లాడుతూ అధ్వాన్నంగా మారిన శాంతిభద్రతలను చక్కబెట్టడంలో నితీశ్ కుమార్ నేతృత్వంలోని ప్రభుత్వ పూర్తిగా విఫల మైందన్నారు. దో పిడీలు, దొంగతనాలు, అత్యాచారాలు, హత్యలు, కిడ్నాప్ వంటి రోజువారీ ఘటనలతో రాష్ట్రం పీడించబడుతుందని మండిపడ్డారు. ఈ సమస్యలపై సిఎం ఎందుకు మౌనంగా ఉంటున్నారని ప్రశ్నించారు. బీహార్ ప్రజలు దీనిని సహించరని, 2025 జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్‌డిఎ కూటమికి తగిన గుణపాఠం నేర్పుతారన్నారు. రాష్ట్రంలో ఇటీవల క్రైమ్ రేటు పెరిగిందని, రాష్ట్ర ప్రజల పట్ల ప్రభుత్వ ఉదాసీనత వ్యవహరిస్తుందని సింగ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అంశాలపై రానున్న వర్షాకాల అ సెంబ్లీ సమావేశాల్లో లేవనెత్తుతామన్నారు. సిపిఐ(ఎం) లిబరేషన్ నేత మెహబూబ్ ఆలమ్ కూడా ఆందోళన వ్యక్తం చేశారు. బీహార్ భవిష్యత్తు దయాదాక్షిణ్యాలపై ఆధారపడి ఉందన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి అధ్వాన్నంగా మారిందని, హోంశాఖ సిఎం వద్దే ఉన్నప్పటికీ ఆయన కూడా పరిస్థితులను నియంత్రించలేకపోతున్నారన్నారు. వెంటనే ఆయన తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఇటీవల కాలంలో వరసు హత్యలు జరిగాయని, అయినా రాష్ట్ర ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. భయంకరమైన శాంతిభద్రతల పరిస్థితిపై ముఖ్యమంత్రి, రాష్ట్ర ప్రభుత్వ సమాధానం చెప్పాలన్నారు.

## పత్రికా స్వేచ్ఛపై పార్లమెంట్‌లో లేవనెత్తండి

### రాహుల్‌గాంధీకి ఎడిటర్స్ గిల్డ్ లేఖ

**న్యూఢిల్లీ :** పత్రికా స్వేచ్ఛ, సమాచార హక్కులకు సంబంధించిన అంశాలను పార్లమెంటులో లేవనెత్తేందుకు ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ మద్దతును ఎడిటర్స్ గిల్డ్ కోరింది. మీడియాపై నియంత్రణ, అదుపు కోసం ప్రభుత్వం అనేక చట్టపరమైన చర్యలు తీసుకున్నదని తెలిపింది. ఈ మేరకు ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీకి ఎడిటర్స్ గిల్డ్ శనివారం నాడు లేఖ రాసింది. ప్రింట్, బ్రాడ్‌కాస్ట్, డిజిటల్ మీడియాలపై నియంత్రణకు గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వం తీసుకుంటున్న చట్టపరమైన చర్యల పట్ల గిల్డ్ ఆందోళన వ్యక్తం చేసింది. దీనిపై విస్తృత చర్చ, సమాలోచనలు జరగాలని కోరింది. డిజిటల్ పర్సనల్ డాటా ప్రొటెక్షన్ యాక్ట్, బ్రాడ్ క్యాస్టింగ్ సర్వీసెస్ రెగ్యులేషన్ బిల్, ప్రెస్ అండ్ రిజిస్ట్రేషన్ ఆఫ్ పీరియాడికల్స్ ఆక్ట్, ఐటి రూల్స్ 2001, 2023లో వాటికి సవరణలు వంటి చర్యలను ప్రస్తావించింది.న ' ప్రజాస్వామ్య ఆరోగ్యానికి స్వేచ్ఛ, స్వతంత్ర ప్రెస్ కీలకం. ప్రాథమిక సూత్రాలను పరిరక్షించేందుకు ఈ శాసనపరమైన చర్యలను పునఃపరిశీలించాల్సిన ఆవశ్యకత ఉంది' అని గిల్డ్ పేర్కొంది. ఈ చట్టాలను రూపొందించి, ఆమోదించే ముందు భాగస్వామ్య పక్షాలతో సరిపడ సంప్రదింపులు, పార్లమెంటు సమీక్ష లేకుండా శాసనపరమైన చర్యలు తీసుకోవడం పట్ల ఆందోళన వ్యక్తం చేసింది. 'అందులోని అంశాలు అస్పష్టంగా, అతిగా ఉన్నాయి. అవి పాత్రికేయ కార్యకలాపాలకు ఆటంకం కల్పించేందుకు దుర్వినియోగం చేసే అవకాశం ఉంది. చట్టంలోని అంశాలు జర్నలిజం, పత్రికా స్వేచ్ఛపై ప్రభావం చూపే విధంగా, ప్రభుత్వ నియంత్రణ, శిక్షాపూరిత చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వ యంత్రాంగం, సంస్థలకు విస్తృత అధికారాలను కల్పించింది'' అని గిల్డ్ పేర్కొంది.

## కూటమిలో పైచేయి కోసం ఎవరూ ప్రయత్నించడం లేదు



**పుణె:** మహా వికాస్ అఘాడీ (ఎంవిఎ – ఇండియా కూటమి)లో ఏ ఒక్కరూ పై చేయి సాధించేందుకు ప్రయత్నించడం లేదని, కూటమి ఐక్యంగా పని చేస్తుందని ఎన్‌సిపి(ఎస్‌పి) అధ్యక్షుడు శరద్ పవార్ స్పష్టం చేశారు. వచ్చే శాసనసభ ఎన్నికల్లో ప్రజల సమస్యలు పరిష్కరించని మహాయుతి ప్రభుత్వానికి ప్రత్యామ్నాయం చూపిస్తామని చెప్పారు. తమ కూటమిలో ఏదైనా అంశాలు తలెత్తినప్పుడు తాము సామరస్యంగా పరిష్కరించు కుంటున్నామని తెలిపారు. ఎక్కువ ఆకాంక్షలు, డిమాండ్‌ల కారణంగా ఎలాంటి సమస్య లేదని అన్నారు. ఇటీవల లోక్‌సభ ఎన్నికల్లో అద్భుత విజయం సాధించిన శివసేన(యుబిటి), ఎన్‌సిపి(ఎస్‌పి), కాంగ్రెస్‌తో కూడిన ఎంవిఎ కూటమి 48లో 30 స్థానాలను గెలుచుకుంది. పుణెలో శిరూర్ ఎంపి అమ్లో కోలే నివాసంలో శనివారం నాడు శరద్‌పవార్ మీడియా సమావేశంలో మాట్లాడారు. మీడియా స మావేశంలో జున్నార్ ఎన్‌సిపి ఎంఎల్‌ఏ అతుల్ బెంకే కూడా ఉన్నారు. శరద్‌పవార్‌ను వరుసగా కలుస్తున్న అజిత్ పవార్‌కు చెందిన ఎన్‌సిపి నేతలలో బెంకే ఒకరు. ఇటీవల చగన్ భుజ్‌బల్ కూడా ఆయనను కలిసిన వారిలో ఉన్నారు. ఇటీవల పింప్రీ – చించ్వాడా ఎన్‌సిపి నగర అధ్యక్షుడు , ఇద్దరు మాజీ కార్పొరేటర్‌లు సహా 28 మంది ఎన్‌సిపి(ఎస్‌పి)లో చేరారు. ఈ నేపథ్యంలో శరద్‌పవార్‌ను పుణెలో మరికొందరు ఎన్‌సిపి నాయకులు కలిసారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికల్లో తమ అభ్యర్థుల కోసం పని చేసిన వారంతా తమ వారేనని, వారి ప్రయోజనాలు కాపాడుకోవడం తమ బాధ్యత అని ఆయన అన్నారు. మహాయుతి ప్రభుత్వం సమస్యలను పరిష్కరించలేకపోయిందని విమర్శించారు. ఎంవిఎ సీట్ల సర్దుబాటు గురించి ప్రస్తావించగా, ప్రతి భాగస్వామి ఎక్కువ స్థానాలు కావాలని కోరుతుందని, కానీ, మనం పోటీ చేసే స్థానాలలో గెలుపు అనేదే ముఖ్యమైన అంశమని చెప్పారు. ఎన్‌సిపి(ఎస్‌పి) పది లోక్‌సభ స్థానాలలో పోటీ చేసి 8 స్థానాలలో గెలిచిందని, తమ విజయ శాతం ఎక్కువ అని పవార్ తెలిపారు. అక్టోబర్‌లో జరిగే శాసనసభ ఎన్నికల్లో మహారాష్ట్రలోని 288 స్థానాలలో తమ కూటమి 225 స్థానాలు గెలుచుకుంటుందని ఇటీవల శరద్ పవార్ ధీమా వ్యక్తం చేశారు.